ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
27-11-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 297, పేజీలు : 12 వెల : 8.00

వచ్చే బడ్జెట్‌లో 400 వందే భారత్ రైళ్లు
9లో
మహిళలపై రామ్‌దేవ్‌బాబా వివాదాస్పద వ్యాఖ్యలు


శ్రీహరికోట నుంచి నిప్పులు చెరుగుతూ నింగికి దూసుకెళ్తున్న పిఎస్ఎల్వి సి-54 రాకెట్

## రెండు వేర్వేరు కక్ష్యల్లో 9 ఉపగ్రహాలు

### పిఎస్ఎల్వి సి-54 రాకెట్ ప్రయోగం సక్సెస్
### షార్‌లో రెండు గంటలు పైగా ఉత్కంఠ
### ఇఒఎస్ 06 ఉపగ్రహంతో సముద్రాలపై అధ్యయనం
### ఇక అంతరిక్షం నుంచి చేపల సమూహం గుర్తింపు
### భూటాన్ శాట్‌తో బలపడిన బంధం
### ఇస్రో అంతరిక్ష విజ్ఞానంలో కొత్త అధ్యాయం : ప్రధాని మోడీ

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి / శ్రీహరికోట**

అంతరిక్ష పరిశోధనలు, ప్రయోగాలు ఎన్నెన్నో జరుగుతున్నప్పటికీ శనివారం మధ్యాహ్నం ఇస్రో ఒక సరికొత్త చరిత్ర సృష్టించింది. పిఎస్ఎల్వి సి-54 రాకెట్ అంతరిక్షంలో ప్రవేశించిన తర్వాత ఒక పెద్ద ఉపగ్రహాన్ని క్షేమంగా కక్ష్యలో జారవిడిచి మళ్లీ దిశను మార్చుకొని కిందికి దిగి ఎనిమిది చిన్న ఉపగ్రహాలను వేరే కక్ష్యలోకి చేర్చింది. దీనితో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు ఉబ్బితబ్బిబ్బయ్యారు. ఎటువంటి సంక్లిష్టమైన ప్రయోగం అయినా సక్సెస్ సాధించి తీరుతామన్న నమ్మకాన్ని రెట్టింపు చేసుకున్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ ఈ ప్రయోగ విజయం తర్వాత మన అంతరిక్ష విజ్ఞానంలో కొత్త అధ్యాయం మొదలైందని సగర్వంగా ట్వీట్ చేశారు. శనివారం శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్‌సెంటర్ (షార్) నుంచి నాలుగు దశల నిర్మాణం కలిగిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో 56వ రాకెట్ అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి శాస్త్రవేత్తలు ముందుగా ప్రకటించినట్లుగానే సరగ్గా 11.56 గంటలకు ఈ రాకెట్ తొమ్మిది ఉపగ్రహాలతో నిప్పులు చెరుగుతూ నింగికి ఎగిసింది. అక్కడికి అతి దగ్గరలో వీక్షకుల గ్యాలరీలో పదివేల మందికి పైగా చప్పట్లు కేరింతలతో ఈ రాకెట్ ప్రయోగాన్ని తిలకించారు. షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో భారత శాస్త్రవేత్తలతో పాటు కమర్షియల్ ఉపగ్రహాల రూపకర్తలు, భూటాన్ దేశానికి చెందిన ప్రతినిధులు, ఆ దేశమంత్రి ఉన్నారు. సాధారణంగా పిఎస్ఎల్వి రాకెట్ ప్రయోగాలంటే ≫2

# రాజ్యాంగ స్ఫూర్తితో 'సంక్షేమం'

### ● అందరికి క్రమశిక్షణ నేర్పే మార్గదర్శి రాజ్యాంగం: సిఎం జగన్ ● రాష్ట్రంలో రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో 50% మహిళలకే ● వచ్చే ఏప్రిల్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ


రాజ్యాంగ దినోత్సవంలో ప్రసంగిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్త ప్రతినిధి:** భారత రాజ్యాంగం స్ఫూర్తితోనే రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని సిఎం జగన్ అన్నారు. ప్రజాస్వామ్యం,సామ్యవాద చరిత్రలోనే అత్యంత ఘనమైనది బాబాసాహేబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అన్నారు.అందరికి క్రమ శిక్షణను నేర్పే మార్గదర్శి రాజ్యాంగమన్నారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన ఈ వేడుకల్లో బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, సీఎం జగన్ నివాళులర్పించారు.గవర్నర్ బిశ్వభూషణ్ సీఎం జగన్‌లతో సహా ఈకార్యక్రమానికి హాజరైన వారందరితో తామంతా అహరహం రాజ్యాంగ పరిరక్షణకు త్రికరణశుద్ధితో కృషిచేస్తామని ముక్తకంఠంతో ప్రమాణం చేయించారు.అనంతరం.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ 80 దేశాల రాజ్యాంగాలను అధ్యయనంచేసి మన రాజ్యాంగం రూపొందించారన్నారు. "భారత రాజ్యాంగం ఎంతో గొప్పది, అందరికి క్రమశిక్షణ నేర్పే రూల్‌బుక్ రాజ్యాంగం" అన్నారు. "అందరికి రాజ్యాంగదినోత్సవ శుభాకాంక్షలు, అనేక కులాలు,మతాలతో మిళితమైంది మన దేశమన్నారు. 72ఏళ్లుగా ఈ రాజ్యాంగం సామాజిక వర్గాల చరిత్రను తిరగరాసిందని సిఎం జగన్ అన్నారు.19వేలకుపైగా వేర్వేరు భాషలు, కులాలు, ప్రాంతాలు కలిగిన దేశానికి రాజ్యాంగం నియామావళి పుస్తకంగా మారిందన్నారు.సామాజిక ప్రతీకగా మన రాజ్యాంగం నిలుస్తోందన్నారు.

దేశం మారడటానికి ప్రపంచంతో పోటీ పడటానికి రాజ్యాంగం రచించిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగమే మనసంపుం సంస్కర్త అన్నారు. రాజ్యాంగం అణగారిన వర్గాలకు అండగా నిలిచిందన్నారు.రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ అంజలి ఘటిస్తున్నామన్నారు.

2023 ఏప్రిల్‌లో విజయవాడలో 125 అడుగుల బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నామన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు.ఈ క్రమంలో 30లక్షల మందికి పేదలకు నివేశన స్థలాలు,ఇళ్ళు ఇస్తున్నామన్నారు.రాజధాని ప్రాంతంలో పేదలకు ఇళ్ల ఇస్తామంటే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని కొన్ని రాజకీయ వర్గాలు వాదిస్తున్నాయన్నారు. ఇటువంటి రాజ్యాంగ వ్యతిరేక శక్తులు పేద విద్యార్థులకు ఆదునిక విద్య వద్దనే రీతిలో వ్యవహరిస్తున్నాయన్నారు.పేద వర్గాలకు చెందిన విద్యార్థులకుఆంగ్లమాద్యమం అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. అయితే ≫2

## భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ప్రామాణికం
### -గవర్నర్ హరిచందన్


అంబేద్కర్‌కు నివాళిని అర్పిస్తున్న గవర్నర్ హరిచందన్

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత ప్రామాణిక విలువలు కలిగిన అత్యుత్తమ రాజ్యాంగం భారతదేశానికి ఉందని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. ప్రపంచంలో చెక్కు చెదరని ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారతదేశం ఇతర దేశాలతో చక్కటి దౌత్య సంబంధాలను కలిగి ఉన్నాయన్నారు. రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితోనే ప్రధాని నరేంద్ర మోడీ అత్యంత సాహసోపేతంగా ప్రపంచ యుద్ధాన్ని నియంత్రించారన్నారు. రష్యా,ఉక్రెయిన్ దేశాల నడుమ జరుగుతున్న యుద్ధాన్ని ఇతర దేశాలు భాగస్వామ్యం కాకుండా నియంత్రించగలిగారన్నారు. రష్యా మనకు సుదీర్ఘకాలం నుంచి మిత్రదేశంగా ఉందని,చైనా ప్రతికూల ఆలోచనలతో ఉందన్నారు.అయినప్పటికి ప్రధాని మోడీ తటస్థగా వ్యవహరించారన్నారు. సంక్షోభ ≫2


శనివారం సుప్రీంకోర్టులో జరిగిన రాజ్యాంగ దినోత్సవంలో ప్రధాని మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న సిజెఐ చంద్రచూడ్

## ప్రాథమిక విధులు మరవొద్దు
### రాజ్యాంగ దినోత్సవ సభలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 26:** దేశం మరింత ఉన్నతశిఖరాలకు ఎదగాలంటే పౌరులు తమ ప్రాథమిక విధులను నిర్వర్తించడం ప్రథమ కర్తవ్యంగా భావించాలని పేర్కొన్నారు. భారత్ శతాబ్ది స్వాతంత్ర్య వేడుకలవైపు పయనిస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కుల కర్తవ్య విదినిర్వహణను విస్మరించకూడదన్నారు. రాజ్యాంగదినోత్సవం సందర్భంగా సుప్రీంకోర్టులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ నేడు మొత్తంప్రపంచమే భారత్ వైపుచూస్తోందని, దేశంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమంతోపాటు సత్వర అభివృద్ధి, ఆర్థిక వృద్ధికి ప్రపంచ దేశాలు ఆకర్షితులవుతున్నాయన్నారు. మహాత్మాగాంధీ సూచించిన సూత్రాలను గుర్తుచేస్తూ రాజ్యాంగంప్రసాదించిన ప్రాథమిక హక్కులతో తమ బాధ్యతలను చిత్తశుద్ధితో ప్రతి పౌరుడు నిర్వర్తించాలని మరింత అంకితభావంతో వ్యవహరించాలని సూచించారు. అది ఒక వ్యక్తి అయినా లేక సంస్థ అయినా సరే మన విదులు మనకు తొలి ప్రాధాన్యంగా ఉండాలన్నారు. ప్రస్తుతం ≫2

## కొత్త సిఎస్‌గా అరమణే!

**విజయవాడ, నవంబరు26,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నూతన ప్రధాన కార్యదర్శిగా గిరిధర్ అరమణే పేరు తెరమీదకు వచ్చింది.1988 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం రక్షణశాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారుజ ఈ మేరకు గిరిధర్‌ను రిలీవ్ చేయాలని కేంద్రానికి లేఖ రాసినట్లు సమాచారం.ఇప్పటికే శనివారం సీఎంతో జగన్ గిరిధర్ అరమణ బేటీ అయ్యారు.రక్షణ శాఖ కార్యదర్శిగా ప్రస్తుతం పనిచేస్తున్న దిశలో ఆయన సమావేశానికి సంబంధించి వచ్చిన కథనాలకు ≫2

## 6511 పోలీసు ఉద్యోగాల భర్తీ
### హోంగార్డులకు కేటగిరీల వారీగా 5 నుంచి 25% రిజర్వేషన్లు

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలీస్‌శాఖలో భారీగా ఉద్యోగాలను భర్తీ చేయనున్నది.ఇందుకు సిఎం జగన్ అనుమతిని ఇచ్చారు.ఇదే సందర్భంలో ముఖ్యమంత్రి జగన్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు.రాష్ట్రచరిత్రలో తొలిసారిగా పోలీసు నియామకాల్లో హోంగార్డులకు రిజర్వేషన్లు కల్పించారు. సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్),ఎపీఎస్పీ, ఎస్ఏఆర్‌సీపీఎల్,కానిస్టేబుళ్ల పోస్టుల ఎంపికలో వారికి రిజర్వేషన్ కల్పించారు. అంతేకాకుండా పోలీసుశాఖల కమ్యూనికేషన్లు, ఫిట్టర్- ఎలక్ట్రీషియన్, మెకానిక్స్, డ్రైవర్ పోస్టుల నియామకాల్లోను రిజిర్వేషన్లు కల్పించారు.ఈ రిజర్వేషన్లు పురుష,మహిళా హోంగార్డులకు వర్తిస్తాయి. ఆయా కేటగిరిలను అనుసరించి 5 నుంచి 25శాతం వరకు రిజర్వేషన్లు హోంగార్డులకు వర్తిస్తాయి. రాష్ట్రంలోని 6,511 పోలీస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు ముఖ్యమంత్రి జగన్ హోంశాఖ అధికారుల సమావేశంలో ప్రకటించారు. నియామక ప్రక్రియను త్వరగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఒకటి.రెండు రోజుల్లో దీనికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు హోంశాఖ వర్గాలు తెలిపాయి. పోలీసు పోస్టుల భర్తీ కోసం డిసెంబర్‌లో దరఖాస్తుల స్వీకరించి, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాత పరీక్ష, ఫిజికల్ టెస్టులు నిర్వహించనున్నట్లు ≫2


శనివారం మధ్యప్రదేశ్‌లో పాదయాత్రచేస్తూ ఒలింపిక్స్ మెడలిస్ట్ బాక్సర్ విజేందర్ సింగ్‌తో కలిసి మీసం మెలేస్తున్న రాహుల్ గాంధీ

## మీసం మెలేసిన రాహుల్
2లో

## త్వరలో 10 పోర్టుల రాష్ట్రంగా ఎపి: విజయసాయి

**విశాఖపట్నం, నవంబరు 26, ప్రభాతవార్త:** పారిశ్రామిక ప్రగతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తోందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా శనివారం పలు అంశాలు వెల్లడించారు. దేశంలో అత్యధిక ఎగుమతి, దిగుమతులు నిర్వహించే 10 పోర్టులు ఉన్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించబోతోందని అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీర ప్రాంత అభివృద్ధి, పోర్టుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టిసారించడం ద్వారా ఈ ఘనత సాధ్యపడిందని అన్నారు.

**ఎపి సిఎం ఎంఎస్ యాప్‌తో పట్టణాల్లో రోడ్డుసమస్యలకు చెక్**

పట్టణాభివృద్ధిశాఖకు సంబంధించి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించే లక్ష్యంతో నిర్మాణాత్మక వ్యవస్థ ఏర్పాటుపై జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. పారదర్శకత, సాంకేతికతకు పెద్దపీట వేసే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇందుకోసం ఏపీ సీఎం ఎంఎస్ పేరిట ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తోందని అన్నారు. ఈయాప్ ద్వారా నగరాలు, పట్టణాల్లో రోడ్డు సంబంధిత సమస్యలపై ప్రజలు ఫోటో తీసి అప్లోడ్ చేయగానే నిర్దిష్ట వ్యవధిలోగా మరమ్మతులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటుందని ≫2

## ఏదీ బ్రహ్మోత్సవ 'బహుమానం'!
### నెలన్నర రోజులు దాటినా ఉలుకూపలుకు లేని టిటిడి
### ఉద్యోగులకు చెల్లింపులపై రకరకాల అపోహలు



**ప్రభాతవార్త ప్రతినిధి-తిరుమల:** సాక్షాత్తు బ్రహ్మదేవుడే స్వయంగా కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామికి జరిపించే తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు తరలి వచ్చే అశేషభక్తజనానికి చిన్నపాటి అసౌకర్యం, ఇబ్బంది తలెత్తకుండా సౌకర్యాలు కల్పించడంలో టిటిడి యంత్రాంగం(ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది) అహర్నిశలు సేవలందిస్తారు. ఈ బ్రహ్మోత్సవాల రోజుల్లో ఆలయంలో మూలవిరాట్టుదర్శనంతో బాటు మాఢవీధుల్లో రోజుకు రెండు వాహనసేవలను వీక్షించేలా సకల సౌకర్యాలు కల్పించడంలో ఉద్యోగుల పాత్ర కీలకం. సంవత్సరంలో అన్ని రోజులు, ప్రత్యేక పర్వదినాల్లో సేవలందించడం ఒక ఎత్తయితే బ్రహ్మోత్సవాలు జరిగే ఆ తొమ్మిదిరోజులు భక్తులకు అందించే సేవలు మరో బాధ్యతతో కూడుకుంటాయి. అంతటి విశిష్టత ఉన్న ఆ రోజుల్లో రాత్రి,పగలుకష్టించి సేవలందించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే బహుమానం ప్రకటించడం ఆనవాయితీ. ఐదారుదశాబ్దాలనుంచి బ్రహ్మోత్సవ బహుమానాన్ని ఉద్యోగులకు టిటిడి యాజమాన్యం చెల్లిస్తుంది. ఇలా తిరుమల తిరుపతితోబాటు పరిసరాల్లోని ఆలయాల్లో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికీ ఈ బహుమానం వేతనంతోబాటు చెల్లిస్తారు. ఇదీ ఏటా జరిగే తంతు. అయితే గత రెండు సంవత్సరాలుగా కరోనా కారణంగా బ్రహ్మోత్సవాలు మాఢవీధుల్లో నిర్వహించకపోవడం, స్వామివారి ఆదాయానికి భారీగా గండిపడటంతో బహుమానం చెల్లించలేకపోయింది. ఈ ఏడాది తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య గత తొమ్మిదినెలలుగా అనూహ్యంగా రెట్టింపుకావడం, భక్తులు ముడుపులుగా చెల్లించే కానుకల హుండీ ఆదాయం దాదాపు వెయ్యికోట్ల రూపాయలపైమాటగానే చేకూరింది.

ఈ నేపథ్యంలో గత అక్టోబర్ 5వతేదీ తిరుమలలో వెంకన్న బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా విజయవంతంగా ముగిశాయి. ఆ తరువాత బ్రహ్మోత్సవ బహుమానం టిటిడి యాజమాన్యం ప్రకటించాల్సి ఉంది. అయితే ఈ ఏడాది ఉద్యోగ సంఘాల్లో బ్రహ్మోత్సవ బహుమానంపై అపోహలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు అధికారుల తీరుతో తిరుమలకొండపై బ్రహ్మోత్సవాలు జరిగాయని, కొండపై భక్తులకు సేవలందించిన ఉద్యోగులు, సిబ్బందికి ≫2

## ఆరుగురు ఐఎఎస్ అధికారుల బదిలీ

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తాజా ఆరుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది.శనివారం ఆ మేరకు ఉత్తర్వులను జారీ చేసింది.ఎన్,తేజ్‌భరత్‌ను తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టరుగా బదిలీ చేసింది. చామకూరి శ్రీధర్‌కు సీసీఎల్ఏలో విజిలెన్స్ జాయింట్ సెక్రటరి పోస్టింగ్ ఇచ్చింది.అపరాజితసింగ్‌ను కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు అప్పగించింది. మహేష్‌కుమార్‌ను పంచాయతీరాజ్ శాఖ అదనపు కమీషనర్‌గా బదిలీ చేసింది.

టీ. నిశాంతిను నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమించింది. ఎన్,మౌర్యను సాధారణ పరిపాలన శాఖ రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.



రాకెట్ ప్రయోగ విజయం తర్వాత షార్‌లో శాస్త్రవేత్తల విజయ దరహాసం

# రాజ్యాంగ స్ఫూర్తితో 'సంక్షేమం'

≫కొన్ని రాజకీయపక్షాలు ఈ అంశాన్ని వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఈ నయా అంటరానితనం నుంచి విద్యార్థులకు సీబీఎస్ఈ అమలు చేస్తున్నామన్నారు.సంస్కరణల ద్వారా అసమానతలు, అహంకారం, పెత్తందారితనంపై దండయాత్ర చేస్తున్న ప్రభుత్వం తమదన్నారు.మహిళల ఆర్థిక సామాజిక అభ్యున్నతికి ప్రభుత్వం తోడ్పడుతుందన్నారు. గ్రామ స్వరాజ్యానికి రూపకల్పన చేసిన ప్రభుత్వం మనదన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థతో మార్పులుతీసుకొచ్చామన్నారు. గ్రామ సచివాయాలు,వాలంటీర్లు వ్యవస్థను అమలు చేస్తున్న తొలి రాష్ట్రం అన్నారు. ఎపి,నామినేటేడ్ పదవులు,పనుల్లో బీసీలు,ఎస్సీ లు,ఎస్టీలు మైనార్టీలకు 50 శాతం ఇస్తున్న ప్రభుత్వం మనదేనన్నారు.అక్కా చెల్లిమ్మల పేర్లుతోనే ఇళ్ల పట్టాలు ఇస్తున్నామన్నారు.అభివృద్ధి అనేక సంక్షేమ పథకాలతో తారతమ్యాలను తొలిగించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.మంత్రి మండలిలో 70శాతం బీసీలు,ఎస్సీ లు.ఎస్టీలు.మైనార్టీలేనన్నారు.శాసనసభా స్పీకరుగా బీసీని, మండలి చైర్మన్‌గా ఎస్సీ ని, మండలి డిప్యూటీ చైర్మన్‌గా మైనార్టీ వ్యక్తిని నియమించామన్నారు.రాష్ట్రంలోని ప్రజలంతా వర్గాలకు అతీతంగా అభ్యున్నతిని సాధించాలనే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.అంబేద్కర్ ఆశించిన రీతిలో పేదరిక నిర్మూలనను కీలక లక్ష్యంగా స్వీకరించామన్నారు.ప్రతి కుటుంబానికి ఇళ్ళుఉండాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.అంబేద్కర్ మహనీయుడు ఆశయాలకు అనుగుణంగా మహిళలు, విద్యా సామాజిక రంగాల్లో అభ్యున్నతిని సాధించడానికి వీలుగా పలుచర్యలు చేపట్టామన్నారు. స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామానికి,రాజ్యాంగానికి సమానత్వాని ఆచరణలో అర్థం చెపుతూ రాష్ట్ర అభివృద్ధిపథంతో ముందడుగు వేస్తున్నామని సగర్వంగా చెబుతున్నామని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. రాజ్యాంగం పట్ల అపారగౌరవంతో మూడేళ్ల తమ పరిపాలనలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా అన్ని వర్గాలకు సమన్యాయం చేసేవిధంగా ముందుకు సాగుతున్నామన్నారు.వ్యవసాయరంగానికి 1.27లక్షకోట్లుకుపైగా వ్యయం చేస్తున్నామన్నారు. మూడేళ్లన్నర ఏళ్లలో గ్రామ సచివాలయాల్లోగాని, ఇతర ప్రభుత్వరంగ సంస్థల్లోగాని భారీగా శాశ్వత ఉద్యోగాలను ఇచ్చామన్నారు.ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో భారీగా ఉద్యోగాలను అందించామన్నారు.తమ ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,బీసీ వర్గాలకు పాలన,ఆర్థికస్వాలంబన,సామాజిక రంగాల్లో అండగా నిలుస్తున్నామన్నారు. తమ మంత్రి మండలిలో 72శాతంఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,బీసీ వర్గాలకు ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.హక్కులు అందరికి సమానంగా ఉండాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు.హకులు,వాటి అమలు మధ్య తేడాలను రూపుమాపాలని చర్యలు చేపట్టామన్నారు.రేపు అనేది ప్రతి ఒక్కరికి భవిష్యత్తుపై భరోసా ఇవ్వాలన్నారు.అనేక కారణాలతో ఆర్థికంగా,సామాజికంగా వెనుకబడిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల వారు మంచి భవిష్యత్తు ఉండాలని,వారిలో ఆత్మవిశ్వాసం నింపాలని కోరుకున్నారన్నారు. న్యాయబద్ధంగా రావాల్సిన వాటా రావాలని కోరుకున్నారన్నారు. అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా,సామాజికంగా,విద్యాపరంగా మరింత అభివృద్ధిని కోరుకున్నారు.గత ప్రభుత్వ బకాయిలన్ని చిరునవ్వుతో మెసామన్నారు.స్వాతంత్ర్యం ప్రాణవాయువులాంటిదని మహాత్మాగాంధీ గాంధీజీ తెలిపారన్నారు.అది ముమ్మాటికి నిజమన్నారు.మన స్వేచ్ఛను,రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకోవాలన్నారు.రాజ్యాంగం చట్టప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు.ప్రజాస్వామ్యం ప్రకారం వ్యవస్థలు నడుచుకోవాలన్నారు. పేదల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా అడుగులేస్తున్నామన్నారు.ఎస్సీ, ఎస్టీలు,మైనార్టీలు మరింతగా అభివృద్ధి చెందాలన్నారు.

# 9 ఉపగ్రహాలు

≫భారత శాస్త్రవేత్తలకు సక్సెస్ సాధించడం అలవాటైన పని. అయితే ఈ సారి ఈ రాకెట్ ప్రయోగంలో సరికొత్త మార్గం ఎంచుకున్నారు.

**రెండు వేర్వేరు కక్ష్యలలో..**

పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్ మోసుకెళ్లిన మన భారతీయ భూ పరిశీలన ఉపగ్రహం 1117 కిలోల బరువు ఉన్న ఇఓఎస్-06 మొదట ఒక కక్ష్యలో ప్రవేశించింది. ఈ రాకెట్ ప్రయోగం అప్పటికే సగానికి మించి విజయవంతమైనట్లు లెక్క. సముద్ర అధ్యయనాల కోసం ఇస్రో రూపొందించిన ఓషన్ శాట్ తరహా ఉపగ్రహం కక్ష్యలో చేరడంతో మొదటిసారి హర్షధ్వానాలు మిన్నంటాయి. అప్పుడే ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో పాటు మిషన్ డైరెక్టర్ ఎస్ఆర్ బిజు, శాటిలైట్ డైరెక్టర్ టి.సెల్వీలు మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచే మాట్లాడి ఇస్రో బృందానికి అభినందనలు తెలిపారు. ఈ రాకెట్ మన ఉపగ్రహాన్ని 17 నిమిషాల 21 సెకన్లలో నిర్ణీత భూ నిర్ణీత సూర్యానువర్తన ధ్రువ కక్ష్యలోకి విడిచిపెట్టింది. అప్పటికి భూమికి 742 కిలోమీటర్ల దూరంలో ఈ దృశ్యం చోటుచేసుకుంది. రాకెట్‌లో అమర్చిన శక్తివంతమైన వ్యవస్థలు మన ఉపగ్రహం విడిపోయే దృశ్యాలను స్పష్టంగా చిత్రీకరించింది. అయితే ఆ తర్వాతే అసలు పరీక్ష మొదలైంది. రాకెట్ వేగాన్ని నియంత్రిస్తూ వేరే దశకు మార్చి కిందికి రప్పించడం ఈ ప్రక్రియ. అప్పటికి మూడు దశలు ముగించుకొని కేవలం నాల్గవ ద్రవ ఇంధన దశ హీట్‌షీల్డ్‌లో మిగిలిన ఎనిమిది ఉపగ్రహాలు మాత్రం ఉన్నాయి. శాస్త్రవేత్తలు సైతం ఊపిరి బిగబట్టి ఈ ప్రయోగాన్ని వీక్షించారు. క్రమేణా విజయతీరాల వైపు రాకెట్‌లోని నాల్గవ దశ శాస్త్రవేత్తల లక్ష్యం మేరకు నడిచింది. ఈ దశలో ట్రస్ట్ ఫైరింగ్ మోటార్ల వల్ల ఇది సాధ్యమైంది. ఈ క్రమంలో ఆర్బిట్‌లను మార్పు చేస్తూ స్టార్ట్.. స్టాప్‌లు సరిచేసుకుంటూ రాకెట్‌ను భూకేంద్రాల నుంచే నడిపించారు. మొదట ధ్రువ స్పేస్ వారు రూపొందించిన అతి చిన్న ఉపగ్రహం థైబోల్ట్ భూమికి 516 కిలోమీటర్ల దూరంలోని సూర్యాను వర్తన ధ్రువకక్ష్యలో ప్రవేశించింది. ఆ తర్వాత వెంటవెంటనే మన రాకెట్ నుంచి యూఎస్‌ఏ స్పేస్ ఫ్లైట్ వారు ప్రయోగించిన ఆస్ట్రోక్యాస్ట్ ఉపగ్రహాలు నాలుగు వరుసగా కక్ష్యలో చేరాయి. అనంతరం ఫిక్సెల్ ఇండియా వారు రూపొందించిన ఆనంద్ ఉపగ్రహం శాస్త్రవేత్తల లక్ష్యాన్ని చేరుకొని కక్ష్యకు చేరడంతో ఇస్రోలో ఆనందం తొణికిసలాడింది. ఇక మిగిలిన ఇండో భూటాన్ ఉపగ్రహం ఐఎన్ఎస్ 2బి మీద అందరి కళ్లు కేంద్రీకృతమయ్యాయి. రెండు దేశాల శాస్త్రవేత్తలు ఆసక్తిగా ఎదురు చూశారు. యూఆర్‌రావు స్పేస్ సెంటర్లో భూటాన్ శాస్త్రవేత్తలు, ఇస్రో శాస్త్రవేత్తలు కలిసి సంయుక్తంగా రూపొందించిన ఐఎన్ఎస్ 2బి ఉపగ్రహం భూమికి 528 కిలోమీటర్లదూరంలో క్షేమంగా విడిపోయింది. ఈ దృశ్యాలు కూడా ఇస్రో చిత్రీకరించింది. అప్పటికి రాకెట్ ప్రయోగం జరిగి 125 నిమిషాలు సమయం తీసుకుంది.

**ప్రధానితో పాటు పలువురి అభినందనలు**

పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్ ప్రయోగ విజయంతో ప్రధాని నరేంద్రమోదీతో పాటు పలువురు ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు. ఇటువంటి ప్రయోగాలు మరిన్ని విజయవంతంగా జరపాలని ఆకాంక్షించారు. ఈ రాకెట్ ప్రయోగం తర్వాత కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జయశంకర్ కొత్తఢిల్లీ నుంచి శాస్త్రవేత్తలకు అభినందనలు తెలుపుతూ మాట్లాడారు. భూటాన్ దేశపు విదేశీ కమ్యూనికేషన్ల శాఖ మంత్రి థైమాడోన్యన్ వాంగ్డీ మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి మాట్లాడుతూ తమ కోసం ఒక ఉపగ్రహాన్ని రూపొందించి ప్రయోగించిన భారత ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. రెండేళ్ల నుంచి ఈ ఉపగ్రహ తయారీలో పాలుపంచుకుంటున్నామని తెలిపారు. 2019లో మోదీ భూటాన్ వచ్చినప్పుడు తమకు ఇచ్చిన హామీ మేరకు ఉపగ్రహాన్ని తయారు చేసి ప్రయోగించారని, ఇది తమ దేశంలోని భూపరిశీలనకు ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. అనంతరం ఇస్రోఛైర్మన్ ఎస్.సోమనాథ్ మాట్లాడుతూ ఈ ప్రయోగం ఇస్రోలో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపిందని చెప్పారు. ఇందుకు సహకరించిన భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం తొమ్మిది ఉపగ్రహాలు కూడా ఖచ్చితమైన కక్ష్యలలో చేరి బాగా పనిచేస్తున్నాయని చెప్పారు. సోలార్ ప్యానళ్లు విచ్చుకొని శాటిలైట్ల పనితీరు భూకేంద్రాలకు అందినట్లు చెప్పారు. ధ్రువ స్పేస్ ఫిక్సెల్ ఇండియా వారితో పాటు స్పేస్ ఫ్లైట్ వారు కూడా ఆయా ప్రాంతాల నుంచి ఉపగ్రహాల పనితీరును తెలుసుకొని ఆనందం వ్యక్తపరిచారు.



శనివారం కాశ్మీర్‌లో ఇగవర్నెన్స్ పై జరిగిన సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి జితేంద్రసింగ్

# ఏదీ బ్రహ్మోత్సవ 'బహుమానం'!

≫మాత్రమే బహుమానం చెల్లిస్తే బావుంటుందనే భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తూ తీవ్రంగా చర్చజరుగుతున్నట్లు చెబుతున్నారు. కానీ బ్రహ్మోత్సవాలు తిరుమలకే పరిమితంకాదని, తిరుపతిలోనూ ఉద్యోగులు పలు రకాలుగా ప్రణాళికప్రకారం విధులు నిర్వహిస్తారనేది ఉద్యోగ సంఘాల నాయకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో టిటిడిలో ఇదివరకు ఎలాంటి ఆనవాయితీ అమలుచేశారో అదే ప్రకారం బ్రహ్మోత్సవ బహుమానం చెల్లించాలనే వాదన వినిపిస్తున్నారు.

**బహుమానంపై తర్జనభర్జనలు!**

సాధారణంగా ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే టిటిడి యాజమాన్యం బహుమానంపై ఓ ప్రకటన చేస్తుంది. అయితే ఈ ఏడాది నెలన్నరరోజులుపైగానే కావస్తున్నా ఇప్పటి వరకు బ్రహ్మోత్సవ బహుమానం చెల్లింపుపై ప్రకటన వెలువరించకపోవడం వెనుక అపోహలు వ్యక్తమవుతున్నాయి. టిటిడిలో ప్రస్తుతం 6,500 మంది వరకు శాశ్వత ఉద్యోగులు, సిబ్బంది, 12వేలమంది వరకు కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఉన్నారు. శాశ్వత ఉద్యోగులకు 16వేల రూపాయలు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి 8వేల రూపాయలు బహుమానం చెల్లిస్తారు. అయితే ఇప్పటికే బ్రహ్మోత్సవ బహుమానం మంజూరు విషయంపై టిటిడి ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు కన్వీనర్లు గోల్కొండ వెంకటేశం, జి.వెంకటరమణారెడ్డి, జె.భాస్కర్, ఎం.ప్రసాదరావు, ఎస్.కల్పన,ఎం.నాగార్జున తదితరులు ఏకంగా టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. టిటిడిలో తిరుమల,తిరుపతిలో ఉన్న ఉద్యోగులందరికీ బహుమానం వర్తింపజేయాలని కోరారు. దీనిపై ఛైర్మన్ సానుకూలంగా స్పందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

అయితే త్వరగా బ్రహ్మోత్సవ బహుమానం ప్రకటన చేసి అపోహలు తొలగించాలని కోరుతున్నారు. ఇప్పటికే టిటిడి ఉద్యోగులకు,విశ్రాంత ఉద్యోగులకు బ్రహ్మోత్సవ కానుకగా ఒక పెద్ద లడ్డు, ఒక వడ కూడా అందించారు.

# ప్రామాణికం

≫పరిస్థితుల్లో సైతం రష్యా,ఉక్రెయిన్ దేశాల అధ్యక్షులతో ఆయన మాట్లాడగలిగారన్నారు. యుద్ధానికి దూరంగా భారత్‌దేశం తటస్థవైఖరితో ఉందన్నారు.విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏపీ ప్రభుత్వం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ వేడుకల్లో బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, సిఎం జగన్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ స్ఫూర్తిదాయక ప్రసంగం చేస్తూ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు తలమానికంగా నిలిచిందన్నారు. పౌరుల హక్కులు నిర్భయంగా నిర్భీతీగా నిజాయితీగా నిలద్రొక్కునేందుకు రాజ్యాంగం దోహదపడింద న్నారు. స్వేచ్ఛగా భావ ప్రకటనను చేసుకునే అంశాలను వెల్లడించారు.70దశకంలో దేశంలో చోటు చేసుకున్న జయప్రకాశ్‌నారాయణ ప్రజా స్వామిక ఉద్యమం, జనతా పార్టీ నేతృత్వంలో మొర్జాజీదేశాయ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం వంటి ప్రజాస్వామిక వ్యవస్థలోని మార్పులను గవర్నర్ హరిచందన్ తన ప్రసంగంలో ప్రస్తావించారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:26/11/22

DAY - SINGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 479679
2nd Prize Rs.7000/- 77639
3rd Prize Rs.3500/-
15605 18185 28375 34344 43732
45168 63808 65614 82104 89621
4th Prize Rs.200/-
1171 2424 2575 2809 3646 5219 5263
5734 8753 9977
5th Prize Rs.100/-
1838 2254 3138 5154 6133 6355 6435
8240 8624 9442
6th Prize Rs.50/-
0127 1253 2455 4603 6314 7067 8581
0137 1284 3191 4640 6365 7072 8582
0327 1594 3315 4659 6391 7254 8603
0340 1688 3516 4685 6483 7307 8632
0498 1703 3553 4864 6547 7348 8734
0615 1727 3582 5129 6550 7556 8820
0653 1834 3602 5169 6571 7684 8968
0662 1894 3708 5651 6671 7939 9176
0780 1903 3878 5683 6722 8229 9431
0838 1918 4294 5749 6725 8440 9847
0947 2089 4411 5811 6791 8445
0957 2188 4412 5865 6803 8492
1008 2265 4489 5964 6815 8498
1098 2290 4511 6056 6821 8521
1247 2388 4588 6170 7036 8531

DAY - KUIL SERIES Dr No:162
1st Prize Rs.100000/- 637887
2nd Prize Rs.7000/- 27111
3rd Prize Rs.3500/-
23602 27489 31824 33084 38440
47966 48159 63152 71965 89509
4th Prize Rs.200/-
0540 1257 2338 3959 4602 5661 5981
7209 8227 9457
5th Prize Rs.100/-
1840 2272 2358 4074 6688 6946 7563
7923 8950 9196
6th Prize Rs.50/-
0302 2242 3590 4549 6171 7917 8868
0424 2315 3683 4735 6210 8082 8951
0630 2385 3725 5048 6235 8137 9099
0684 2404 3761 5049 6478 8173 9106
0728 2446 3811 5133 6608 8265 9116
0983 2464 3891 5243 6722 8302 9305
1098 2624 3921 5616 6724 8367 9378
1212 2854 3980 5655 7053 8395 9461
1358 2932 4022 5845 7272 8496 9513
1365 2966 4153 5856 7319 8509 9618
1473 3104 4278 5862 7332 8616
1585 3271 4297 6009 7519 8639
1820 3318 4304 6044 7795 8732
1882 3422 4478 6076 7838 8750
2232 3562 4506 6079 7844 8846

**ROSA DEER DIAMOND SATURDAY**
DrawDate on:26/11/22

DAY - ROSA SERIES Dr No:162
1st Prize Rs.100000/- 372846
2nd Prize Rs.7000/- 22207
3rd Prize Rs.3500/-
22506 22690 38875 41860 51833
64686 71545 71838 84029 87104
4th Prize Rs.200/-
2167 2611 2689 3430 3435 3596 4108
4518 6808 7372
5th Prize Rs.100/-
1090 1395 2015 2079 4394 5248 6996
8151 8414 9307
6th Prize Rs.50/-
0186 2236 3720 4772 6731 7738 9195
0292 2357 3787 5336 6801 7755 9219
0838 2465 3838 5392 6864 7775 9306
1030 2536 3904 5395 6913 7812 9346
1095 2647 3967 5591 6988 7829 9488
1208 2730 3978 5644 7035 8075 9539
1211 2745 3994 5651 7085 8209 9774
1273 2823 4228 5677 7154 8260 9899
1407 2847 4257 5823 7181 8416 9904
1409 2956 4275 6006 7195 8754 9990
1548 2971 4364 6055 7344 8827
1699 2999 4529 6168 7360 8838
1940 3089 4536 6181 7492 8954
2062 3275 4568 6530 7587 9060
2078 3625 4753 6713 7717 9073

DAY - DEER SERIES Dr No:162
1st Prize Rs.100000/- 578392
2nd Prize Rs.7000/- 25325
3rd Prize Rs.3500/-
00683 04943 05724 19834 20435
25768 30710 35453 37163 45902
4th Prize Rs.200/-
0192 0476 0643 1787 2652 4042 5574
5799 6031 6725
5th Prize Rs.100/-
0940 0971 1031 4590 5526 5779 6732
9136 9350 9913
6th Prize Rs.50/-
0065 0887 2551 4029 5828 7434 8788
0135 0924 2639 4082 5859 7546 8958
0196 0996 2676 4257 6009 7580 8993
0370 1001 2686 4514 6011 7671 9213
0407 1283 3031 4645 6147 7714 9384
0516 1317 3037 4648 6205 7751 9600
0522 1421 3039 4687 6447 7905 9685
0550 1462 3231 4892 6661 7974 9784
0583 1484 3320 5023 6687 8086 9889
0641 1592 3423 5098 6778 8258 9964
0665 1646 3588 5100 7039 8409
0731 1753 3646 5436 7074 8436
0736 2258 3667 5533 7079 8473
0811 2434 3728 5537 7145 8598
0821 2484 4022 5661 7425 8688

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:26/11/22

DAY - THANGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 585624
2nd Prize Rs.7000/- 65011
3rd Prize Rs.3500/-
02729 03240 09909 09979 38688
50486 63552 82162 87159 97630
4th Prize Rs.200/-
2611 3201 5569 6040 6986 7012 8140
8603 9091 9172
5th Prize Rs.100/-
0531 1177 2244 2796 4734 5801 6226
6849 8604 9476
6th Prize Rs.50/-
0266 1936 3716 4955 6210 7476 9240
0347 2081 3722 5125 6222 7608 9284
0386 2347 3791 5132 6373 7621 9286
0478 2544 3845 5305 6392 7624 9439
0584 2591 3943 5362 6538 7869 9470
0706 2829 4080 5391 6811 7870 9495
0907 2832 4120 5616 6826 8357 9535
0991 3079 4381 5754 6968 8528 9634
1049 3165 4474 5782 7034 8649 9680
1285 3355 4520 5837 7068 8847 9978
1520 3364 4552 5856 7104 8865
1584 3433 4553 5929 7297 9015
1591 3472 4765 5937 7399 9033
1863 3523 4813 6006 7400 9082
1883 3607 4929 6087 7415 9181

DAY - VAIRAM SERIES Dr No:21
1st Prize Rs.50000/- 417685
2nd Prize Rs.7000/- 29930
3rd Prize Rs.3500/-
10996 19466 25055 38200 47693
66045 73323 84070 96919 97831
4th Prize Rs.200/-
0027 0931 1582 2305 4598 6285 6331
6710 6967 8314
5th Prize Rs.100/-
0573 3095 3622 5833 6411 6476 7264
7687 7821 9684
6th Prize Rs.50/-
0035 1091 2943 4863 6008 7835 9293
0134 1376 2946 4990 6026 7908 9413
0235 1592 3165 5062 6189 7987 9482
0273 1671 3307 5277 6306 8029 9495
0284 1694 3336 5309 6405 8140 9828
0405 1824 3343 5329 6483 8212 9843
0431 2025 3455 5359 6869 8278 9856
0541 2145 3532 5430 6901 8393 9861
0610 2149 4035 5515 7085 8464 9872
0622 2297 4109 5581 7122 8583 9961
0662 2388 4341 5727 7422 8602
0813 2605 4510 5737 7470 8616
0987 2852 4571 5942 7494 8709
1019 2856 4714 5969 7765 8949
1034 2860 4841 5974 7804 8978

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:26/11/22

DAY - NALLANERAM SERIES Dr No:162
1st Prize Rs.50000/- 748306
2nd Prize Rs.7000/- 04910
3rd Prize Rs.3500/-
04885 16052 33053 38451 45904
48979 64923 68098 76679 90356
4th Prize Rs.200/-
0906 1984 2925 4396 5969 6315 6447
6502 6979 9026
5th Prize Rs.100/-
1863 2248 3856 4173 4178 4739 5994
7701 8675 9710
6th Prize Rs.50/-
0073 1098 2024 3469 5479 7649 9202
0116 1134 2101 3480 5558 7748 9203
0124 1155 2268 3542 5631 7762 9336
0143 1179 2475 3569 5922 7818 9361
0239 1182 2479 3714 6098 7847 9516
0261 1201 2555 3872 6177 8023 9518
0350 1206 2576 4228 6234 8039 9520
0400 1370 2664 4291 6374 8204 9640
0586 1508 2693 4371 6477 8407 9655
0602 1668 2757 5003 6498 8414 9945
0604 1704 2918 5205 7103 8438
0641 1824 3078 5238 7299 8460
0713 1913 3121 5323 7387 8461
0794 1962 3129 5343 7522 8531
0943 2021 3224 5436 7625 8628

DAY - MANI SERIES Dr No:21
1st Prize Rs.50000/- 925777
2nd Prize Rs.7000/- 97901
3rd Prize Rs.3500/-
00828 04403 17869 19327 38719
39378 61833 68637 86290 96504
4th Prize Rs.200/-
1133 2360 2805 3199 3617 3913 5538
7222 7373 7614
5th Prize Rs.100/-
0013 0685 1197 2222 4745 5330 7339
8244 9425 9620
6th Prize Rs.50/-
0097 2402 3215 4939 5832 7375 8699
0245 2429 3237 4975 6057 7591 8880
0403 2494 3518 5008 6077 7628 8944
0497 2495 3647 5099 6080 7677 9193
0615 2510 3694 5168 6260 7684 9316
0632 2550 3911 5211 6268 7814 9479
0786 2669 4043 5282 6367 7846 9546
0794 2900 4160 5292 6369 7862 9800
0890 2949 4172 5301 6476 8052 9807
1054 2951 4259 5385 6525 8194 9871
1264 3050 4343 5450 6655 8198
1273 3129 4422 5525 6668 8205
1429 3158 4577 5689 6700 8228
2000 3159 4602 5753 7212 8381
2393 3184 4652 5799 7365 8603

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:26/11/22

DAY - KUMARAN SERIES Dr No:162
1st Prize Rs.50000/- 523992
2nd Prize Rs.7000/- 55688
3rd Prize Rs.3500/-
04396 25810 30665 42387 43268
44693 47259 51614 52586 73659
4th Prize Rs.200/-
0482 1684 2986 4048 5330 5576 5956
8332 8718 8823
5th Prize Rs.100/-
0257 0951 1861 2464 3075 5670 6959
8887 9709 9832
6th Prize Rs.50/-
0039 1552 2826 5006 6477 8010 9210
0040 1637 2940 5013 6604 8064 9494
0058 1932 3305 5025 6621 8129 9542
0067 2062 3444 5071 6627 8174 9570
0249 2075 3803 5076 6736 8229 9571
0540 2131 3886 5235 6770 8418 9606
0629 2167 3890 5431 6868 8512 9720
0660 2258 3910 5456 6930 8621 9803
1086 2348 4077 5544 7059 8630 9900
1106 2360 4130 5681 7203 8634 9972
1168 2439 4293 6121 7307 8698
1265 2466 4314 6162 7484 8831
1443 2500 4804 6239 7655 9076
1487 2623 4891 6293 7922 9168
1549 2806 4900 6305 7970 9199

DAY - VISHNU SERIES Dr No:162
1st Prize Rs.50000/- 137241
2nd Prize Rs.7000/- 47849
3rd Prize Rs.3500/-
22963 24437 49210 57183 59526
65640 74559 83511 89449 98702
4th Prize Rs.200/-
1930 2869 4429 4590 4859 5398 5459
7528 8733 9798
5th Prize Rs.100/-
0345 2255 3001 3852 4514 5639 6291
7916 9228 9835
6th Prize Rs.50/-
0076 1413 2925 4415 5773 7552 8730
0139 1432 2966 4460 5781 7738 8777
0436 1434 3027 4564 5911 7794 8905
0578 1709 3135 4687 5936 7813 9201
0654 1768 3425 4715 5993 7946 9208
0680 1906 3528 4927 6014 7949 9318
0744 1919 3544 4938 6394 7964 9439
0914 1979 3700 5016 6604 8100 9664
0919 2102 3759 5127 6664 8121 9763
0973 2121 3769 5181 6756 8133 9999
1043 2344 3990 5267 6852 8271
1059 2422 4011 5309 6908 8297
1084 2851 4073 5435 6921 8329
1343 2862 4307 5496 7331 8413
1361 2866 4370 5541 7518 8553

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:26/11/22

SWARNALAXMI SERIES Dr No:162
1st Prize Rs.50000/- 859718
2nd Prize Rs.7000/- 61901
3rd Prize Rs.3500/-
15588 26438 37321 48813 59395
61111 72301 83245 83862 94133
4th Prize Rs.200/-
1240 2884 3434 3792 3962 4932 5152
5582 5719 6857
5th Prize Rs.100/-
3129 3999 4061 5223 7098 7696 8962
9124 9188 9588
6th Prize Rs.50/-
0390 1608 3043 4321 5587 6668 8942
0447 1664 3079 4436 5676 6750 9049
0450 1694 3165 4687 5704 6753 9059
0605 1706 3198 4729 5713 6971 9189
0621 1860 3220 4732 5767 7593 9324
0623 1931 3266 4823 6023 7782 9427
0659 2315 3326 4842 6092 7928 9531
0681 2323 3356 4918 6190 7965 9704
0686 2492 3515 5024 6282 8030 9967
0773 2494 3574 5047 6294 8039 9969
0783 2531 3676 5144 6338 8249
0852 2656 3782 5163 6535 8435
1103 2697 3816 5234 6541 8479
1268 2718 4136 5462 6545 8595
1362 2840 4311 5487 6580 8731

DAY - LION SERIES Dr No:21
1st Prize Rs.50000/- 647859
2nd Prize Rs.7000/- 71192
3rd Prize Rs.3500/-
14512 25875 36504 47231 58250
69176 69796 71865 82781 93434
4th Prize Rs.200/-
0226 0355 4671 5389 5853 6346 6526
7471 7799 9946
5th Prize Rs.100/-
0332 1626 2656 2719 5051 6194 6275
6754 8424 8854
6th Prize Rs.50/-
0081 1370 2901 4089 5422 6585 8464
0109 1510 3206 4269 5633 6663 8587
0219 1688 3216 4295 5739 7253 8769
0345 1727 3245 4361 5766 7333 8969
0391 1824 3266 4411 5780 7366 9110
0417 1849 3316 4445 5837 7616 9556
0502 1853 3392 4470 5916 7727 9584
0509 1916 3454 4472 6084 7734 9674
0658 1920 3492 4558 6090 7903 9720
0795 1981 3502 4808 6168 7967 9910
0838 2138 3620 4814 6172 8048
1097 2386 3721 4895 6278 8065
1127 2569 3799 4962 6279 8183
1270 2592 3812 5073 6438 8231
1331 2877 3938 5228 6564 8352

# మీసం మెలేసిన రాహుల్

## జోడో యాత్రలో సరదా ఇన్నింగ్స్

భోపాల్, నవంబరు 26: కన్యాకుమారినుంచి కాశ్మీర్‌వరకూ ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడోయాత్రకు ప్రజలనుంచి విశేష ఆదరణ లభిస్తోంది. దీనికితోడు రాహుల్ కూడా విభిన్న శైలిని ప్రదర్శిస్తూ అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్నారు. ప్రార్థనా మందిరాల్లో పూజలు, మఠాధిపతుల ఆశీస్సులు వంటివి తీసుకోవడంతోపాటు ప్రతిచోటా మీడియాతో ముచ్చటిస్తూ తనదైన శైలిలో వ్యాఖ్యలుచేస్తూ జోడోయాత్రకు ప్రాచుర్యం పెంచారు. యాత్ర ప్రారంభంనుంచి రాహుల్ గాంధీ వార్తల్లో నిలుస్తున్నారు. స్థానిక ప్రజలనుంచి విశేష స్పందన లభిస్తోంది. యాత్రకు సంబంధించి ఏదో ఒక విడియో వైరల్ అవుతూ వస్తోంది. కొత్తగా ఇపుడు మధ్యప్రదేశ్‌లో పర్యటించిన రాహుల్ మీసాలు మెలేయడం కనిపించింది. ఈ విడియో ఇపుడు నెట్‌లో చక్కర్లు కొడుతోంది. ఒలింపిక్స్ మెడలిస్టు బాక్సర్, కాంగ్రెస్‌నేత విజేందర్‌సింగ్ ఆయాత్రలో పాల్గొన్నారు. అదేసమయంలో ఇద్దరూ తమతమ మీసాలు తిప్పారు. హర్యాన్వీస్టైల్‌లో తమ మీసాలు తిప్పారు. అంతేకాదు బాక్సింగ్ పంచ్ ఇస్తుననట్లు కూడా ఫోజు ఇచ్చారు. ఈ విడియోను కాంగ్రెస్ పార్టీ తన ట్విట్టర్ హ్యాండిల్‌పై పోస్టుచేసింది. రాహుల్ గాంధీ విజేందర్‌సింగ్‌తోపాటు ప్రియాక కూడా పక్కనే కనిపిస్తుంది హర్యానాలోని భివానిజిల్లాకు చెందిన విజేందర్‌సింగ్‌గత లోక్‌సభ ఎన్నికల్లో దక్షిణ ఢిల్లీసీటునుంచి పోటీచేసి ఓటమిచెందారు. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో రజతపతకం గెలిచాడు. జోడోయాత్ర చేపడుతున్న రాహుల్ గాంధీగడ్డం మీసాలు పెంచుతున్న విషయంతెలిసిందే. ఇప్పటికే ఆయన వేషధారణపై బిజెపినేతలు పలువిమర్శలు ఛలోక్తులు చేస్తున్నారు. అసోం సిఎం హిమంతశర్మ రాహుల్‌గాంధీని చూస్తే సద్దాం హుస్సేన్ కనిపిస్తున్నారని ఎద్దేవాచేసిన సంగతి తెలిసిందే.

# కొత్త సిఎస్‌గా అరమణే!

≫భిన్నంగా ఆయన కాబోయే ఏపీ సిఎస్ అవుతున్నారనే వార్తలు బలీయంగా ప్రచారంలోకి వచ్చారు. మొదట ఈ పదవికి మున్సిపల్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మిని నియమిస్తారనుకున్నారు.అయితే అనారోగ్య కారణాలు,అధికారం చేపట్టిన కొద్ది కాలంలోనే ఆమె పదవి విరమణ చేయాల్సివుంది.జవహర్‌రెడ్డి విషయంలో అనారోగ్య సమస్య లేకున్నా,పదవి విరమణ గడువు దగ్గరగా ఉందంటున్నారర.ఈ సమస్య జవహర్‌కు ఎదురవుతున్న దృష్ట్యా సీఎం జగన్ గిరిధర్ అరమణే ప్రతిపాదనపై ఉన్నట్లు సమాచారం

# త్వరలో 10 పోర్టుల రాష్ట్రంగా ఎపి

≫అన్నారు. నెల రోజుల్లో ఏపీ సీఎం ఎంఎస్ యాప్ అందుబాటులోకి రానుందన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలు శనివారం దేశ ప్రజలందరూ గుర్తు చేసుకున్నారని, ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా కోనసీమ జిల్లాకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరుపెట్టి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆ మహనీయునిపై ఉన్నగౌరవాన్ని చాటిచెప్పిందని గుర్తుచేశారు. దేశ వ్యాప్తంగా చిన్న పిల్లల్లో రోజు రోజుకీ పెరుగుతున్న మీజిల్స్ వ్యాధి కేసులు ఆందోళన కలిగించే అంశమని విజయసాయిరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు వైద్య నిపుణులతో టీంలు, కమాండ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు.

# పోలీసు ఉద్యోగాల భర్తీ

≫సమాచారం. అభ్యర్థులు పూర్తి వివరాలకు హెచ్‌టిటిపిఎస్://పిఎస్‌సి.ఎపి.జిఓవి.ఐఎవ్/ వెబ్‌సైట్ చూడవచ్చునని అధికార వర్గాలు తెలిపాయి.పోలీసుశాఖలో 387 సివిల్ ఎస్ఐ పోస్టులు,96 ఏపీఎస్పీ ఎస్ఐ పోస్టులు,3508 సివిల్ కానిస్టేబుల్ పోస్టులు,2520 ఏపీఎస్పీ కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తారు.ఎస్ఐ పోస్టులకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి బ్యాచిలరఘ్ డిగ్రీ ఉత్తీర్ణత అర్హతగా ఉంటుంది.కానిస్టేబుల్ పోస్టులకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులవ్వాలన్నారు.

# ప్రాథమిక విధులు మరవొద్దు

≫ఆజాదికా అమృత్‌కాల్ నడుస్తోందని, ఈ పవిత్రసమయంలోనే మన విధులను మనం అంకితభావంతో నిర్వర్తించాలని కోరారు. అదేసమయంలో మోడీ 26/11 ముంబయి ఉగ్రదాడుల్లో అసువులు బాసిన వారిని స్మరించుకున్నారు. 2008లో రాజ్యాంగ దినోత్సవం రోజున మనం ఈ దుర్ఘటనను చవిచూసామని, ఉగ్రమూకల దాడిలో విలువైన ప్రాణాలు పోగొట్టుకున్నారని, సైనికవీరులు అమరులయ్యారన్నారు. రాజ్యాంగ దినోత్సవం రోజున మనం ఆ విషాదాన్ని అనుభవించామన్నారు. సుప్రీం కోర్టులోశనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కొన్ని కొత్త కార్యాచరణను కూడా ప్రారంభించారు. ఇకోర్టుప్రాజెక్టులతో కక్షిదారులు, న్యాయవాదులకు సేవలందించే కొత్తప్రాజెక్టును అమలుచేసారు. అంతేకాకుండా వర్చువల్ జస్టిస్‌బుక్ జస్ట్‌ఐఎస్ మొబైల్‌యాప్ 2.0, డిజిటల్‌కోర్టు, ఎస్3వాస్ వెబ్‌సైట్లను కూడా ప్రారంభించారు.

## వారం - వర్జ్యం

**27-11-2022 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి అనూరాధ
చవితి రా.08-13; పూర్వాషాఢ సా.04-47
వర్జ్యం రా.01-08 ల 02-48
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ ఖర్చులు అధికం. సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

**వృషభం:** చిరు వ్యాపారులకు బ్యాంకు రుణాలు మంజూరు. వాహన యోగం.

**మిథునం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. శుభ వార్తలు వింటారు. గృహ ప్రాప్తి.

**కర్కాటకం:** సామాన్యంగా ఉంటుంది. కుటుంబంలో కలతలకు ఆస్కారం.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. ఉద్యోగులకు స్థాన చలనం. వివాదాలు తీరుతాయి.

**కన్య:** విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. చిరకాల కోరిక తీరుతుంది.

**తుల:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**వృశ్చికం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. శత్రువులు మిత్రులవుతారు.

**ధనుస్సు:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు పూర్తి చేసుకుంటారు. ధన యోగం.

**మకరం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలవుతాయి. ప్రయాణం లాభిస్తుంది.

**కుంభం:** వృధా కాలక్షేపం చేస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** గృహ రుణాలు మంజూరు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. వాహన యోగం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు
64.50కోట్లు
మరణాలు-66.33 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 347
మరణాలు - 3

**తెలంగాణలో**
తాజా కేసులు- 14
మృతులు -0

# 25 రోజులకు వందకోట్లు దాటిన వెంకన్న ఆదాయం

## కానుకల రూపంలో రూ.104.98కోట్లు రికార్డు

పి.పద్మనాభమ్ /తిరుమల



కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి అశేషసంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో, అందుకు రెట్టింపుగా మొక్కుబడుల రూపంలో హుండీ కానుకలు అనూహ్యంగా రికార్డుస్థాయిలో చేకూరుతోంది. ఏనెలకానెల హుండీ ఆదాయం 120-140కోట్ల రూపాయలలైపమాటగానే లభిస్తోంది. తాజాగా ప్రస్తుత నవంబర్‌నెలలో గడచిన 25రోజుల హుండీ ఆదాయం 104.98కోట్లు రూపాయలు చేకూరింది. 17లక్షలమంది పైగా భక్తులు వెంకన్నను దర్శించుకున్నట్లు టిటిడి వర్గాల గణాంకాలు. రానున్నఐదురోజులకు కూడా సుమారుగా 25కోట్ల రూపాయల వరకు హుండీకి ఆదాయం లభించే అవకాశం ఉందని అంచనా. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదైవమ్, సప్తగిరీశుడు శ్రీవేంకటేశ్వరుని పలు రకాల దర్శనాలతో సంతృప్తికరంగా దివ్యమంగళరూపాన్ని వీక్షిస్తున్నారు.రోజువారీగా సరాసరి 80వేలమంది వరకు భక్తులు దర్శించుకొంటుండటంతో ,వడ్డీకాసులవానికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డుసృష్టిస్తోంది. గత జులైనెలలో హుండీ కానుకలు ద్వారా 139.45 కోట్లు రూపాయలు, ఆగస్టునెలలో 140.14కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. సెప్టెంబర్‌లో 122.19కోట్లు రూపాయలు హుండీ ద్వారా రాగా, అక్టోబర్‌లో కానుకల ద్వారా హుండీ ఆదాయం 122.19కోట్లు రూపాయలు లభించింది. ఇలా ప్రతినెల నెలా హుండీ ఆదాయం రికార్డుస్థాయిలో రెట్టింపవుతోంది.

ఈనెలలో స్వామివారి హుండీకిలభించిన ఆదాయం పరిశీలిస్తే ఈనెల 5వతేదీ 82,604మంది భక్తులకు దేవుని దర్శనం కల్పించగా, కానుకల రూపంలో హుండీకి 5.57కోట్లు రూపాయలు లభించింది. 21న 5.22కోట్లు రూపాయలు, 23న 4.68కోట్లు, 18న 4.53కోట్లు, 14న 4.77కోట్లు, 13న 4.85కోట్లు, 11న 4.66కోట్లు, 19న 4.90కోట్లు 7వతేదీ4.52కోట్లు రూపాయలు ఇలా వరుసగా రోజువారీగా సరాసరి 4కోట్లు రూపాయలు దాటింది. కరోనా వైరస్ ముగిసిన తరువాత ఇదివరకు తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలోనే నమోదుకాని హుండీ ఆదాయం గడచిన ఎనిమి దినెలలుగా అత్యధికంగా రెట్టింపవుతోంది. ప్రస్తుతం నవంబర్‌నెలలో 25రోజుల హుండీ ఆదాయమే 104.98కోట్లరూపాయలు చేరుకోవడం రికార్డుగా టిటిడి వర్గాలు పేర్కొంటున్నాయి. సరాసరిగా తిరుమలకు చేరుకుంటున్న భక్తుల సంఖ్య 25లక్షలమంది వరకు ఉంటున్నారు. లక్షలాదిమంది భక్తులు దర్శనానంతరం సమర్పించుకుంటున్న మొక్కుల ద్వారా వడ్డీకాసులవాడి ఖజానాకు కాసుల వరద వెల్లువెత్తుతోంది. టిటిడి వర్గాలు అంచనా వేయని రీతిలో నెలనెలా 120-140కోట్ల రూపాయలు పైగానే వెంకన్నకు హుండీ ఆదాయం చేకూరుతుండటంతో 2022-23 వార్షిక బడ్జెట్ మార్పులు (అంచనావేసింది 2,800కోట్ల వరకు) ఉంటుందని, 2023-24 ఆర్థిక సంవత్సరంలో వార్షిక బడ్జెట్ అంచనాలు 3400కోట్లు రూపాయల వరకు రూపొందించే సూచనలు కనిపిస్తున్నాయి. ఒక్క హుండీద్వారానే ఆదాయం 1500కోట్లు రూపాయలు వరకు చేరుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. గత ఏడునెలల్లో దాదాపు వెయ్యికోట్లు రూపాయలు పైగానే హుండీద్వారా వెంకన్నకు ఆదాయం చేకూరడం విశేషం.



రక్షణశాఖ కార్యదర్శి గిరిధర్ అరమణేకు వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందిస్తున్న సిఎం జగన్

## సిఎం జగన్‌ను కలిసిన రక్షణశాఖ కార్యదర్శి గిరిధర్ అరమణే

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర రక్షణశాఖ కార్యదర్శి గిరిధర్ అరమణే (ఎపీ క్యాడర్ ఐఏఎస్) శనివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ ఆయన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఆయనకు సిఎం జగన్ సాదర పూర్వకంగా స్వాగతం పలికారు. ఆయనను ఘనంగా సత్కరించి, శ్రీవెంకటేశ్వరస్వామి ప్రతిమను ప్రభుత్వ పక్షాన అందజేసారు.అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ శాఖకు సంబంధించిన పలు ప్రాజెక్టులపై ఇరువురి నడమ కొద్ది సేపు చర్చ జరిగింది. రక్షణ ప్రాజెక్టులకు ప్రభుత్వ సహకరిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో మరిన్ని ప్రాజెక్టల ఏర్పాటుకు అవకాశాలున్నట్లు తెలిపారు.కేంద్రంకు రక్షణ ప్రాజెక్టల విషయంలో తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని సిఎం జగన్ గిరిధర్ అరమణేకు తెలిపారు.కేంద్రం నుంచి రాష్ట్రానికి అవసరమైన సహకారాన్ని అందిస్తామని కంద్ర రక్షణశాఖ కార్యదర్శి గిరిధర్ అరమణే తెలిపారు.

ముఖ్యమంత్రితో సమావేశం అనంతరం కేంద్ర రక్షణశాఖ కార్యదర్శి గిరిధర్ అరమణ వెళ్లారు. అక్కడ జరిగిన ఎన్‌సిసి పునిత్ సాగర్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని డిపెన్స్ రంగానికి సంబంధించిన పలు అంశాలపై మార్గదర్శనం చేసారు.ఆ రంగంలో అనుసరించిన విధానాలు తదిరంశాలు తెలిపారు.



## కొండపై ట్రా(టా)ఫిక్!

### భక్తులు నడచివెళ్లలేని అవాంతరాలు

**తిరుమల, నవంబరు 26, ప్రభాతవార్తప్రతినిధి:** రోజువారీగా లక్షమంది వరకు భక్తులు వస్తున్న తిరుమలకొండపై ట్రాఫిక్ కష్టాలు ఎదురవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో భక్తులు నడచివెళ్లలేని పరిస్థితిలో వాహనాలు రోడ్డుపైనే ఆగిపోతూ ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. శనివారం మధ్యాహ్నం వరాహస్వామి అతిధిగృహాల ప్రాంతంలో భక్తులను కొండపై స్థానిక క్షేత్రాల సందర్శన, అవసరాల నిమిత్తం మరోచోటుకు తీసుకెళ్లేందుకు పలువురు ట్యాక్సీడ్రైవర్లు తమ వాహనాలను వరాహస్వామి విశ్రాంతి గృహాల ప్రాంతంలో ఆపివేశారు. దీంతో భారీగా వాహనాలు బారులుతీరి నిలచిపోయాయి. సుమారు 20నిమిషాలుపైగా భక్తులు కూడా ఇబ్బందిపడ్డారు. తిరుమలలో పెళ్లిళ్ల సీజన్ కావడం, భక్తులు, పెళ్లి బృందాలు చేరుకోవడంతో ట్యాక్సీవాహనదారుల అవగాహనలోపంతో కష్టాలు ఎదురవుతున్నాయి. ట్రాఫిక్ పోలీసులు కొండపై పలు ముఖ్యప్రాంతాల్లో నిలబడి నియంత్రించాలని భక్తులు కోరుతున్నారు.

## భూటాన్‌తో బలపడిన భారత్ బంధం

### భూటాన్ శాట్ ప్రయోగ విజయంలో కీరోల్ మనదే: ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

**శ్రీహరికోట (తడ), నవంబరు 26 ప్రభాతవార్త:** ఆసియా దేశాల్లో మనకు అతి సమీపంలో ఉన్న భూటాన్ దేశంతో సన్నిహిత సంబంధాలు ఒక్క ఉపగ్రహంతో బలపడ్డాయి. శనివారం మధ్యాహ్నం భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ భూటాన్ శాట్ ఉపగ్రహాన్ని పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్ ద్వారా విజయవంతంగా కక్ష్యలోకి చేర్చింది. ఐఎన్ఎస్ 2బి పేరుతో 18.28 కిలోల బరువు ఉన్న ఈ శాటిలైట్‌ను యుఆర్‌రావు స్పేస్‌సెంటర్ శాస్త్రవేత్తలు బెంగుళూరులో నిర్మించారు. భూటాన్‌కు చెందిన పలువురు శాస్త్రవేత్తలు ఈ రాకెట్ నిర్మాణంలో పాలుపంచుకున్నారు. గతంలో భూటాన్ స్వయంగా ఉపగ్రహాన్ని తయారు చేసి ప్రయోగించుకున్న దాఖలాల్లేవు. కేవలం భారతదేశం మొదటిసారి ఆసియా శాట్ ప్రయోగించినప్పుడు అందరితో కలిపి భూటాన్ కూడా ఆ ఉపగ్రహ సేవలు అందుకుంది. అయితే 2019 ఆగస్టులో భారత ప్రధాని నరేంద్ర మోడీ భూటాన్ పర్యటనలో వారికి ఒక ఉపగ్రహాన్ని తయారు చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు భూటాన్‌కు చెందిన డిఐటిటి విభాగపు శాస్త్రవేత్తలు మన ఇస్రోతో కలిసి ఉపగ్రహాన్ని తయారు చేసి శ్రీహరికోట నుంచి ప్రయోగించేలా ఏర్పాట్లు మొదలయ్యాయి.

అయితే ఇంతలోనే రెండేళ్ల పాటు కరోనా ఇబ్బందులు ఎదురయ్యాయి. వాటిని అధిగమించి ఇస్రో ఈ శాటిలైట్‌ను రూపొందించి శనివారం విజయవంతంగా ప్రయోగించింది. భూటాన్ దేశానికి చెందిన సమాచార శాఖ మంత్రి ఢైమాడోన్యన్ వాంగ్డీ, ఆ దేశానికి చెందిన అంబాసిడర్ (ఆర్‌బిసి న్యూఢిల్లీ) నామ్‌గేల్, ఇతర శాస్త్రవేత్తలు, భూటాన్ అధికారులు షార్ కేంద్రానికి వచ్చి ఈ ప్రయోగ సన్నాహాలలో పాల్గొన్నారు. శనివారం వీరంతా ఒకరినొకరు అభినందించుకున్నారు. ఇండియా, భూటాన్ శాటిలైట్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా ఇస్రోకు చెందిన రవిచంద్రబాబు వ్యవహరించారు. మిషన్ డైరెక్టర్‌గా ఎస్ఆర్ బిజు ఉండగా, మన దేశీయ ఉపగ్రహం ఇఓఎస్ 06కు శాటిలైట్ డైరెక్టర్‌గా టి.సెల్వి వ్యవహరించారు. ఇదిలావుంటే భూటాన్ శాట్‌తో పాటు శనివారం విజయవంతంగా కక్ష్యలో చేరిన 1117 కిలోల బరువు ఉన్న మన ఇఓఎస్ 06 శాటిలైట్‌ను కూడా యుఆర్‌రావు స్పేస్‌సెంటర్‌లోనే రూపొందించారు. ఈ సముద్ర అధ్యయనాల ఉపగ్రహంలో అత్యంత శక్తివంతమైన ఉపకరణాలు, కెమెరాలు అమర్చారు. ఇది సముద్రంలోని వివిధ మార్పులను పసిగడతాయి. ముఖ్యంగా ఓషియన్ కలర్ మానిటర్ ద్వారా సముద్రంలో మార్పులతో పాటు సముద్రం లోతుల్లో సమూహంగా ఉండే చేపలను గుర్తించి మత్స్యకారులకు సమాచారం అందించే సౌలభ్యం ఇందులో ఉంది. ఫిక్సెల్ ఇండియా వారు 16.51 కిలోల బరువు ఉన్న ఆనంద్ శాట్‌ను రూపొందించి పిఎస్ఎల్‌వి సి-54 ద్వారా ప్రయోగించారు.



షార్‌లో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

ఇవన్నీ ఒక ఎత్తయితే అతి చిన్న ఉపగ్రహాలను ధ్రువ స్పేస్ ఇండియా వారు థైబోల్ట్ పేరుతో నిర్మించారు. ఇవి రెండు కలిపి కేవలం 1.45 కిలోలుగా ఉన్నాయి. ఇక కమర్షియల్ శాటిలైట్లలో ఆస్ట్రో క్యాస్ట్‌కు చెందిన నాలుగు ఉపగ్రహాలు ఉన్నాయి. ఇప్పటికి ఇస్రో 385 విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టి వాణిజ్య లాభాలను ఆర్జించింది. అందులో కేవలం పిఎస్ఎల్‌వి రాకెట్ల ద్వారా ప్రయోగించినవి 349 ఉపగ్రహాలు ఉండటం విశేషం. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ ఇస్రోతో ఒప్పందం చేసుకున్న తర్వాత రాకెట్ల ప్రయోగాలు విరివిగా జరుగుతున్నాయి. విదేశీ ఉపగ్రహాలు, ప్రైవేటు రాకెట్లు ఇబ్బడిముబ్బడిగా షార్‌కు తరలివస్తున్నాయి. శనివారం మధ్యాహ్నం శ్రీహరికోటలోని మీడియా సెంటర్‌లో ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఇనుమడించిన ఉత్సాహంతో మాట్లాడారు. సంక్లిష్ట దశలలో ఉపగ్రహాలను ప్రవేశపెట్టిన ఆనందం శాస్త్రవేత్తల కళ్లల్లో తొణికిసలాడింది.



‘చెన్నకేశవ శతకం’గ్రంథాన్నిఆవిష్కరిస్తున్న అతిథులు

## ‘హాస్యబ్రహ్మ’ శంకరనారాయణ ‘చెన్నకేశవ శతకం’ ఆవిష్కరణ

**మార్కాపురం, నవంబర్ 26, ప్రభాతవార్త:** మార్కాపురం వాస్తవ్యుడైన ప్రముఖ జర్నలిస్టు హాస్యబ్రహ్మ శంకర నారాయణ చెన్నకేశ శతకం గ్రంథాన్ని రచించటం అభినందనీయమని శ్రీరస్తు సాహితీసాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి కెవీ. రమణారెడ్డి అన్నారు. శ్రీరస్తు సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ శంకరనారాయణ రచించిన చెన్నకేశవ శతకం గ్రంథాన్ని శనివారం సాయంత్రం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు.. మార్కాపురం హైస్కూలు, కాలేజీల్లో చదువుకున్న శంకరనారాయణ దేశ విదేశాల్లో వేలాది కార్యక్రమంలు చేసి మార్కాపురం కీర్తిని ఇనుమడింపజేశారని అన్నారు.. స్థానిక శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి కళాశాలలో శంకరనారాయణ తమకు సీనియర్ అని , 1974 నవంబర్ 16న శంకరనారాయణ చెన్నకేశవ ఆలయంలోనే నాటి ప్రముఖ జర్నలిస్టు ఓవి రమణయ్య అధ్యక్షతన తొలి అష్టావధానం చేశారని అన్నారు. చెన్నకేశవ స్వామి భక్తులైన సాహితీవేత్తలకు శంకరనారాయణ రచించిన ఈ శతకం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ప్రముఖ జర్నలిస్టు సమాజ సేవ రత్న ఒరుగంటి మల్లిక్ అధ్యక్షతవహించారు. జర్నలిస్టులు ఓవి రమణయ్య, ఆర్.చెంచయ్య శంకరనారాయణను ప్రోత్సహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కప్పగంతుల మధుసూధనశాస్త్రి,ఎస్‌వి కెపి కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఇమ్మడిశెట్టి బాలసుబ్బారావు, సాహితీవేత్త అన్నపురెడ్డి వీరారెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొని శంకరనారాయణనుఅభినందించారు. అనంతరం పుస్తక రచయిత శంకరనారాయణ మాట్లాడుతూ, తాను చిన్నతనం నుంచి మార్కాపురంతో మమేకమయ్యానని, చెన్నకేశవస్వామి మీద ఉన్న తనను అన్ని విధాలా నడిపిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ కాలేజీ ప్రిన్సిపాల్ జిసి వెంకటరెడ్డి ఈ శతకాన్ని అంకితం తీసుకున్నారు.. శంకరనారాయణ సహవిద్యార్థి జిసి వెంకటరెడ్డి ఈ గ్రంథం ప్రచురణ బాధ్యతను స్వీకరించటం విశేషం... చదువుకునే రోరజుల్లో జంటకవుల్లా కార్యక్రమాలు నిర్వహించేవారమని అన్నారు. కార్యక్రమంలో శంకరనారాయణను అతిథులు ఘనంగా సత్కరించారు. శ్రీరస్తు సాహితీ సాంస్కృతిక సంస్థ కోఆర్డినేటర్ టి.ప్రతాపరెడ్డి పర్యవేక్షించారు.

## రాష్ట్రపాలనపై విమర్శలు మానుకోవడం శ్రేయస్కరం

### - ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

**రాజవొమ్మంగి, నవంబరు 26, ప్రభాతవార్త:** రాజ్యాంగబద్ధంగా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం సమన్యాయ పాలనను అందిస్తుంటే ప్రతిపక్షపార్టీ ప్రభుత్వపాలనపై విమర్శలు పనిగా పెట్టుకుందని మానుకోకపోతే ప్రజలు బుద్ధిచెబుతారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక యంపిడిఓ కార్యాలయ సమీపంలో ఉన్న రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసారు. అనంతరం జరిగిన పాత్రికేయులు సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాలతో ప్రతీ ఇంటా సంక్షేమం కోరుతూ పథకాలను అవినీతికి అవకాశం లేకుండా లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలో జమచేసే పద్ధతిని ఈప్రభుత్వ పాలనలో ప్రారంభమైందన్నారు. అనంతరం రాజవొమ్మంగిలో రూ.20 లక్షలు నిధులుతో సిసి నిర్మాణ పనులు, జెడ్డంగిలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అద్యక్షతన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

## సచివాలయ సిబ్బంది వలంటీర్లపై ప్రజలే నిఘావుంచాలి

### మంత్రి అంబటి రాంబాబు



**నరసాపురం (ఇరగవరం) ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రతి గ్రామంలోనూ పరిపాలనా వ్యవస్థను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని గ్రామ సచివాలయ వ్యవస్థను వాలంటీర్ల వ్యవస్థను ప్రజలకు త్వరతగతిన పనులు జరిపేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని ఆ వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నదీ లేనిది గమనించడానికి ప్రజలే నిఘా పెట్టాలని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఏ గ్రామంలో సమస్యలు వస్తే ఆ గ్రామంలోనే పరిపాలనా కార్యాలయాలను రైతు భరోసా కేంద్రాలను వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటుచేయడం దేశంలోనే మొదటిసారిగా ఎపిలో జరిగిందని మంత్రి అన్నారు. ఇరగవరం మండలం కత్తవపాడు గ్రామంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. సచివాలయాల్లో 11 మంది సిబ్బందిని నియమించడం జరిగిందని వాటి పనితీరును ప్రజలు అనునిత్యం గమనించాలన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఆయన పునరుద్ఘాటించారు. పేదలకు అర్హులకు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని ధనవంతులకు కాదన్నారు. ఇందుకోసం ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1 లక్షా 72 వేల 516 కోట్లు ఒక్క బటన్ నొక్కి ప్రజల ఖాతాల్లోకి జమచేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు.

రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాల శాఖామంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఏ పనైనా తమ కార్యకర్తల ద్వారానే చేయాలని కలెక్టర్‌లకు చెప్పేవారని కానీ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక కలెక్టర్‌లతో ప్రతి పేదవాడికి సంక్షేమం అందాలని చెప్పారని స్పష్టంచేసారు. ఆ ప్రభుత్వంలో పెన్షన్ తీసుకోవాలంటే అనేక చోట్ల వృద్ధులు సొమ్మసిల్లి పడిపోయే రోజులున్నాయని ఇప్పుడు వాలంటీర్లు ఇంటికివెళ్లి తెల్లవారుజామునే పెన్షన్‌లు ఇస్తున్నారని గుర్తుచేసారు. రైతులకు ఆన్‌లైన్ ద్వారా ధాన్యం కొనుగోలుచేసే అవకాశం రావడంతో ప్రతి బస్తాకు అదనంగా రూ.200లు లాభం వస్తుందని తెలిపారు.శెట్టిబలి కార్పొరేషన్ ఛైర్మన్ గుబ్బల తమ్మయ్య తదితరులు మాట్లాడారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయానికి తరలి వస్తున్న అతిధులు

### శివయ్య సేవలో దేవెగౌడ కుటుంబ సభ్యులు



**శ్రీకాళహస్తి,నవంబరు 26 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి అతిధుల తాకిడి పెరుగుతుంది. వారాంతంలో ఓ వైపు అధికారులు, మరో వైపు రాజకీయ నాయకులు పాల్గొంటున్నారు. శనివారం ముక్కంటీశుని సేవలో మాజీ ప్రధాని దేవగౌడ్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు. దేవగౌడ్ మనవడు ప్రస్తుత హాస్సన్ నియోజకవర్గ పార్లమెంటు సభ్యుడు ప్రజ్వల్‌రేవన్న కుటుంబసభ్యులతో వచ్చారు.వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వారికి స్థానిక శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్షరెడ్డి స్వాగతం పలికారు. ఆలయంలో మహిమాన్వితంగా నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకోవాలని రేవన్న కోరగా వెంటనే ఆలయాధికారులు ఏర్పాట్లు చేసారు. ప్రత్యేక రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు కొనుగోలు చేసి సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వారికి పూజలు జరిపించారు.తరువాత ఆయన కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి కర్నాటక వాసులతో పాటు మాజీ ప్రధాని దేవగౌడ్‌కు ఎంతో బంధం ఉంది. ఆయన ప్రధానిగా శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు.అంతేకాక ఆయన జన్మదిన వేడుకలను ఇక్కడ జరిపించుకున్నారు. ఆయన ఓ సాదాసీదా భక్తుడుగా ఇక్కడి నిత్యాన్న ప్రసాదంలో భోజనం చేసారు.ఇక్కడి పూజల పట్ల ఎంతో నమ్మకం కల్గిన ఆయన నిత్యం ఆలయంతో అనుబంధం కల్గి ఉన్నారు.ఈనేపథ్యంలో ఆయన కుమారుడు ముఖ్యమంత్రిగా ఇక్కడి ఆలయంలో పూజలు జరిపించుకున్నారు.ఇలా వారి అనుబంధంతో కర్నాటకలో భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత కాలసర్పదోష నివారణ పూజలను పంజాబ్, హర్యానా హైకోర్టు చీఫ్ జస్టిస్‌సంజీవ్‌బెర్రి కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. శనివారం కుటుంబ సభ్యులతో కలసి శివయ్య సేవలో పాల్గొని పూజలుజరిపించు కున్నారు.వారికి పూజల అనంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఏర్పాట్లను ఎపిఆర్ఓ శ్రీనాథ్, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్‌రాజులు పర్యవేక్షించారు.

# బిసిలను గుర్తించిన ఘనత జగన్‌దే

## బిసి మంత్రులు, ప్రజా ప్రతినిధులు



మీడియాతో మాట్లాడుతున్న బిసి మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** వెనుకబడిన వర్గాలకు చెందిన వారిని ప్రజాస్వామ్య వ్యవస్థకు వెన్నుముకగా గుర్తించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందని బీసీ సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ అన్నారు. డిసెంబరు8న విజయవాడలో భారీ ఎత్తున బీసీ సదస్సును నిర్వహిస్తామని తెలిపారు.ఈ సదస్సుకు సీఎం జగన్ హాజరయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బిసిలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టింది. ఈ క్రమంలో తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం వేదికగా బీసీ మంత్రులు, నేతలు కీలకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం బిసి సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ మాట్లాడుతూ బిసిల గురించి ఎన్నికల ముందు నుంచే ఆలోచించిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు.బీసీ వర్గాల జీవన విధానంలో మార్పులు తీసుకుని రావడానికి జగన్ బిసి డిక్లరేషన్‌ను ప్రకటించారని తెలిపారు. విజయవాడలో నిర్వహించే బిసి సదస్సులో టీడీపీ బీసీలకు చేసిన ద్రోహన్ని ప్రజలకు వివరిస్తామన్నారు.ఈ ప్రభుత్వం బీసీల ఆత్మగౌరవాన్ని ఏ విధంగా పెంచిందనేది వివరిస్తామన్నారు.వైసీపీ బీసీల పార్టీ అన్నారు. ఈ వర్గాలన్నింటికి వైకాం గ్రెస్ ప్రభుత్వం మద్దతుగా నిలవడంతో టిడిపి తట్టుకోలేక పోతుందన్నారు.జగన్ ప్రభుత్వంలో ఎంతో న్యాయం జరిగిందన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీసీ వర్గాలు జగన్మోహనరెడ్డి నెత్తిన మెస్తాయన్నారు. బిసి విద్యార్థులకు చంద్రబాబు 1995లో ఏమీ చేయనందునే సాఫ్ట్‌వేర్ బూమ్‌లో వారు అవకాశాలు చేజిక్కించుకోలేక పోయారన్నారు. మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గ్రామ సర్పంచి నుంచి మంత్రుల వరకు బిసిల ఆత్మీయ సదస్సులో పాల్గొంటారన్నారు. విజయవాడలో నిర్వహించే బీసీల సదస్సుకు 10వేలమంది ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.మేం చేసిన మేలును ప్రజల్లోకి తీసుకుని వెళ్తామన్నారు.దీంతో పాటు సదస్సులో భవిష్యత్తులో ఇంకా ఏమీ చేయాలనే దానిపై మేథోమథనం చేస్తామన్నారు.

గత మూడున్న ఏళ్లలో బీసీ వర్గాలకు సీఎం జగన్ రూ.88 వేల కోట్లు కేటాయించార న్నారు. చంద్రబాబు హయంలో రూ.500కోట్లు లోపు కేటాయించారన్నారు.బీసీ నేత శాసనమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ 139 బీసీ కులాలను ఒకే గొడుగు కిందకు తీసుకుని వచ్చి సంక్షేమ ఫలాలను అందించారన్నారు. 56 బిసి కులాల కార్పోరేషన్లు ఏర్పాటు చేసారన్నారు. రాజమహేంద్రవరం లోక్‌సభ సభ్యులు మార్గాని భరత్ మాట్లాడుతూ బీసీలకు మేం చేసామని చెబుతున్న లెక్కలు మేం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి ఒక బటన్ నొక్కగానే వారి ఖాతాల్లో జమవుతున్నాయన్నారు.రాజమహేంద్రవరం ఎంపీ సీటును ఒక ఎంపీకి ఇచ్చిన ఘనత సీఎం జగన్‌దన్నారు.బీసీల తోకలు కత్తిరిస్తామన్న చంద్రబాబు ఇప్పుడు తమపై మోసలి కన్నీరు కారుస్తున్నారన్నారు.

కనీసం రేంజర్ జీవిత త్యాగమైనా పోడు సమస్యకు పరిష్కారం చూపగలదా అంటే ఒక్కమాటలో అవుననే పరిస్థితి లేనేలేదు. 13.12.2006 తేదీకి ముందు గిరిజనులైతే రెండుతరాలు, గిరిజనేతరులైతే మూడు తరాల పాటు, అడవుల్లో పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తుంటే.., అదిగో అలాంటివారిని గుర్తించి, వారికి ఆ భూములపై సకల రికార్డు హక్కులిమ్మని ఆ కేంద్ర చట్టంచెప్పింది. లబ్ధిదారుల గుర్తింపు కూడా "పెసా" కమిటీల ద్వారా గ్రామ సభలు నిర్వహించి, అప్రూవ్ చేయాలని, ఇలా ఆమోదం పొందిన వారికిమాత్రమే పోడు పట్టాలివ్వాలని చట్టంలో పొందుపరిచారు. కానీ జరిగిందేమిటి? నాటి ప్రభుత్వాల పరస్పర విరుద్ధ నిర్ణయాలతో ఈ ఫారెస్ట్‌డ్వెల్లర్స్ ఏక్ట్ కాస్తా అపార్థాలకు దారితీసి అంతా గందరగోళమైంది. ఈ చట్టం రాష్ట్రపతి ఆమోదం పొందిందో లేదో "అడవుల్ని ఎవరు నరికేసినా పట్టాలిచ్చేస్తారు" అంటూ పలు రాజకీయపార్టీలు వారి స్వార్థ ప్రయోజనాలకోసం తప్పుదారి పట్టించేశారు. అడవుల్ని నరికించేశారు. పరిస్థితులు అదుపు తప్పుతున్నాయని, అటవీహక్కుల చట్టంలోని ప్రయోజనాలను హైజాక్ చేసేందుకు, బోగస్ లబ్ధిదారులు పుట్టుకొస్తున్నారంటూ, ఆరోజుల్లోనే కేంద్రరాష్ట్ర నిఘాసంస్థలు ప్రభుత్వాలను హెచ్చరించినా, ఎవ్వరూ పట్టించుకోలేదు. ఈరోజుప్రభుత్వం చిత్తశుద్ధితో "లబ్ధిదారుల గుర్తింపుకోసం" గ్రామసభలను ముమ్మరం చేసింది. ఐతే ఈ సభల్లో 2006 డిసెంబర్ 13 తరువాత పోడు పొజిషన్‌కి వచ్చినవారూ ఉన్నారు, ఉంటారు, సహజం. కానీ వీళ్ళని ఎంపిక చేయడం జరిగే పనికాదు. చట్టంలో పొందుపరచిన కటాఫ్‌డేట్‌కి లోబడి లబ్ధిదారులను గుర్తించి, తత్తిమా వాళ్ళని వదిలేసేపరిస్థితి ప్రస్తుతానికైతే లేదని అటవీ సిబ్బందే వాపోతున్నారు. ఏం చేయలేని పరిస్థితుల్లో తాము మాత్రమే సమిధలమవుతున్నామని వారుపడుతున్న ఆవేదన హృదయవిదారకమే. ఇలాంటి సందర్భాల్లోనే వేదాంత ధోరణి పుట్టుకొచ్చి " కాలమే పరిష్కారం చూపాలి" అంటూ అందరూ మనసు దిటవు చేసుకోవడం మినహా చేసేదేముంది ?

# పోడు సమస్యకు గ్రామ సభ పరిష్కారం చూపగలదా?

**జాగు వెంకటరత్నం**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూభాగంలో 24 శాతం అనగా 26.9లక్షల హెక్టార్లలో అటవీ ప్రాంతం కలిగి ఉంది. అట్టి అటవీప్రాంతాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 33శాతానికి పెంచాలనే లక్ష్యంతో హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. ఒక పక్క ఇటువంటి చెట్లను పెంచుతూ పర్యావరణాన్ని కాపాడుతూ ప్రభుత్వం వివిధ దశల్లో పథకాలను అమలు చేస్తుండగా మరోపక్క అటవీ భూముల ఆక్రమణ, చెట్లునరికివేత వంటి విధ్వంసకర చర్యలకు పర్యావరణం తీవ్రంగా నష్టపోతుంది. ఇటువంటి చర్యల వలన 2,94,693 హెక్టర్ల భూమి ఆక్రమణలో ఉన్నట్లు తెలుస్తుంది. అంటే 24శాతం ఉన్న అడవి 11శాతానికి పరిమితమైనట్లు సర్వేలు తెలియజేస్తున్నాయి. దేశంలోనే అత్యంత వేగంగా అడవులు అంతరించిపోయే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, దీనిపై దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, పర్యావరణాన్ని కాపాడుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ 2011 తరువాత ఒక్క సెంటు భూమి కూడా అటవీభూములను నరికితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అడవులలో అనేక తెగలకు చెందిన గిరిజనులు నివాసం ఉంటూ అడవి తల్లినే నమ్ముకుని అడవుల్లోదొరికే రకరకాల పంటలతో పాటు గుట్టలపైన, వాగుల వెమ్మట మొక్కజొన్న, సజ్జలు, రాగులు వంటి పంటలను పండించుకుంటూ అడవి బిడ్డలుగా జీవనం సాగిస్తుంటారు. ఇట్టి ప్రశాంతమైన అటవీప్రాంతాలలోసరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌ఘడ్ నుండి వలస వాదులుగా వచ్చిన వలసగిరిజనులు (గొత్తికోయలు), గిరిజనేతరులు ఈ అటవీభూములపై కన్నేసి లక్షలాది ఎకరాలను పోడుకొట్టి అడవుల ధ్వంసానికి నాందిపలికారు. ఇట్టి పరిస్థితులను పసిగట్టిన స్థానిక గిరిజనులు సైతం కాపాడాల్సిన అడవులను పోడు పేరుతో లక్షలాది ఎకరాలను నరికి వాటికి హక్కుపత్రాలు కల్పించమని ఉద్యమబాట పట్టారు. ఓటు బ్యాంకును అస్త్రంగా ఉపయోగించుకుని రాజకీయాలు చేస్తున్న పార్టీలు పోడు భూముల సమస్యను అనువుగా మలుచుకుని పార్టీల బలాలు పెంచుకోవడం కోసం పోడుభూముల ఉద్యమానికి ఆజ్యంపోశారు. సంప్రదాయబద్ధంగా చేసుకునే వ్యవసాయం కొరకు సాగులోకి తీసుకువచ్చిన అటవీభూములపై హక్కుపత్రాలు కల్పించమని సంవత్సరాల తరబడి పోడు భూముల గిరిజన రైతులు ప్రభుత్వాలను కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 28జిల్లాల నుండి 2,845 గ్రామపంచాయతీల నుండి 4,14,353 దరఖాస్తులు 12,46,846 ఎకరాలకు పోడు భూముల హక్కు పత్రాలు కల్పించమని ప్రభుత్వానికి సమర్పించుకున్నారు. ఇట్టి ధరఖాస్తులను పరిశీలించిన ప్రభుత్వం 11లక్షల ఎకరాలకు హక్కుపత్రాలు కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. నిజానికి



అటవీ పోడుభూముల హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేసింది. అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం పోడు భూములను కలిగి ఉన్న రైతులకు హక్కులు కల్పించాల్సి ఉంటుంది. 2005 డిశంబర్ 13కు ముందు అటవీ భూములను సాగుచేసుకుంటున్న గిరిజనులందరికి ఆ భూములపై హక్కు కల్పిస్తూ పట్టాలు ఇవ్వాల్సి ఉంది. ప్రభుత్వ సర్వేప్రకారం 2006 అటవీహక్కుల చట్టం ఆచరణలోనికి వచ్చిన నాటిని 1.60వేల ఎకరాలకు మాత్రమే హక్కు కల్పించేందుకు అర్హత ఉన్నది. 2006 అటవీ హక్కుల గుర్తింపు చట్టం (ఆర్‌వోఎఫ్‌ఆర్) క్రింద కొంతమందికి పట్టాలు ఇవ్వడం జరిగింది. అప్పుడు చేసుకున్న దరఖాస్తులు వేలసంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయి. ఈచట్టం ప్రకారం గిరిజనులకు కానీ, గిరిజనేతరులకు కానీ మూడుతరాలుగా (కనీసం75సంవత్సరాలు) అక్కడ నివాసం కలిగిఉంటే వారికి సహజంగా అటవీ భూములపై హక్కులు కల్పించాల్సి ఉంది. ఈ చట్టం ప్రకారం 2017 చివరి నాటికి 11 లక్షల ఎకరాలకు హక్కులు కల్పించాలంటూ 1,86,534 దరఖాస్తులు అయ్యాయి. వీటిలో 6,30,714 ఎకరాలకు గాను, 1,83,10 మంది రైతుల నుండి వ్యక్తిగతంగా దరఖాస్తులు తీసుకున్నారు. సామూహిక (కమ్యూనిటీ) కేటగిరి కింద 4,70,605 ఎకరాలకు 3,427 మంది దరఖాస్తులు చేసుకున్నారు. దీనిలోఅయితే అప్పటికే దరఖాస్తు చేసుకున్న పత్రాలను పరిశీలించి నిబంధనలకు విరూద్ధంగా ఉన్న 82,572 దరఖాస్తులను రద్దు చేశారు. అదేవిధంగా 9,743 ధరఖాస్తులను పెండింగ్‌లో ఉంచారు. ఈ చట్టం ప్రకారం ఒక కుటుంబానికి గరిష్టంగా 4హెక్టార్ల భూమి మాత్రమే సాగుచేసుకునేందుకు అవకాశం ఉంది. ఈ నిబంధన ప్రకారం పోడుసాగులో ఉన్న మిగిలిన భూముల్లో ఫారెస్టు అధికారులు మొక్కలు నాటడం ప్రారంభించారు. దీంతో ఫారెస్టు అధికారులకు పోడు భూమిరైతులకు మధ్యఘర్షణ వాతావరణం మొదలైంది. ఇట్టి ఘర్షణ వాతావరణాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పోడు భూముల పరిష్కార దిశగా కార్యాచరణ సిద్ధం చేసింది. అయితే అడవుల్లో ఆదివాసీలకే హక్కు ఉండాలని, కేంద్రం ప్రభుత్వం 5వ షెడ్యూల్డ్‌లో చేరుస్తూ 1/70చట్టాన్ని తెచ్చింది. ఆదివాసీ గిరిజన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడం అంతరించిపోతుందని గిరిజన తెగలనుఉద్దేశ్యంతో తీసుకొచ్చిన ఈ చట్టాన్ని అనేకమంది ధిక్కరిస్తూ అనేక వేలఎకరాల అటవీ భూములు గిరిజనేతరుల ఆధీనంలో ఉన్నట్లు సర్వేలో తేటతెల్లమైంది. సంవత్సరాల తరబడి జటిలంగా ఉన్న పోడుభూముల వ్యవహారాన్ని పరిష్కరించడానికి రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పోడురైతులకు పట్టాలు ఇచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక జీవో 140ను జారీ చేసింది. ఈ జీవో ద్వారా గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల జాబితాను పరిగణలోకి తీసుకుని అటవీ, రెవెన్యూశాఖ అధికారులు సర్వే ప్రారంభించారు. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) పరిధిలో ఉన్న పోడు భూముల వ్యవహారంలో ఇప్పటికే 50శాతం సర్వే పూర్తిచేశారు. రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో పోడుభూముల కోసం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసి ఒక్కోజిల్లాలో ఒక్కొక్కమంత్రిని ఇంచార్జ్‌గా నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లాలలో ఈ పోడుభూముల సమస్య అధికంగా ఉంది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్, అదిలాబాద్, మహబూబాబాద్ జిల్లాలలో అధికంగా పోడు భూముల సమస్య ఉన్నట్లు గుర్తించిన ప్రభుత్వం సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకుని గ్రామస్థాయిలో సర్వేలను నిర్వహిస్తున్నారు. ఇట్టి సర్వేలను ఆయా జిల్లాల కలెక్టర్లు, ఐటిడిఏ పీవోలు, అదనపు కలెక్టర్లు ఆకస్మికంగా తనిఖీ చేస్తూ సర్వేసిబ్బందిని పలుసూచనలు ఇస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెంలో 349 గ్రామపంచాయతీ పరిధిలోని 750గ్రామాలలో గిరిజనులు, గిరిజనేతరులు సాగు చేసుకుంటున్నారు. గత సర్వేరిపోర్టు ఆధారంగా17,47,971ఎకరాలుండగా అటవీ విస్తీర్ణం 10,13,698 ఎకరాలున్నట్లు నివేదికలుచెప్తున్నాయి. ఇందులో పోడు భూములు2,94,890 ఎకరాలలో సాగులో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇందులో 64,491మంది గిరిజనులు, 18,246 మంది గిరిజనేతరులు హక్కు పత్రాలు కోసం దరఖాస్తుచేసుకున్నారు. అత్యధికంగా పినపాక నియోజకవర్గంలో పోడుభూములు సాగులోఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం పోడుభూముల సమస్యను పరిష్కరించడం కొరకు140 జీవోను జారీచేయడంపై గిరిజన ప్రజాప్రతినిధులు హర్షంవ్యక్తంచేశారు. అయితే క్షేత్రస్థాయిలో సర్వేకొరకు వెళ్ళిన అధికారులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం అత్యధిక శాతం దరఖాస్తులు తిరస్కరణకు గురవ్వడంతో పోడు రైతుల నుండి తీవ్రవ్యతిరేకత వస్తున్నట్లు తెలుస్తుంది. అయితే ఇట్టిసర్వేకు సంబంధించిన సమాచారం మొత్తం ప్రభుత్వంగోప్యంగా ఉంచుతున్నట్లు సమాచారం. పోడుభూముల సమస్య క్రమేపీకల్లోల పరిస్థితులకు దారితీస్తున్నది. చాలా ఏళ్ళుగా ఈ వ్యవహారంలో ఒముగింపు రాకపోగా రానురానూ ఆరోగ్యకర వాతావరణం కనుమరుగైపోతున్నది. ఇందుకు కారణాలేవైనా, కారకులెవరైనా, నిబద్ధతగల రేంజి ఆఫీసర్ శ్రీనివాసరావుని మనం పోగొట్టుకున్నాం. రోజులు గడిచేకొద్దీ గాయాన్ని అందరం మరచిపోవచ్చుకానీ ఈ మలుపు చాలా ప్రమాదకరమైంది. పోలీస్ తరహాలో ఆయుధాలిచ్చినా, బిఎస్ఎఫ్ స్థాయిలో రక్షణ వలయాలను సమకూర్చినా, ఈ భద్రతా సమూహాలేవీ " పోడు సమస్యకు" ఏవిధమైన పరిష్కారం చూపలేవు. ఇది లేనప్పుడు పోడుభూముల ఆశావహుల డిమాండ్‌ని తీర్చలేరు. అది తీరనప్పుడు అటవీశాఖ ఇదే విధంగా ఏళ్ళతరబడి మానసిక సంఘర్షణ అనుభవించి తీరాల్సిందేనా అనేది వారి ఆందోళన. ●

# గెలుపు నడక!

మధ్యప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

రాహుల్ సాగిస్తున్న 'భారత్ జోడో యాత్ర' చినుకులా మొదలై తుపానుగామారుతోంది. గతవారం, అంతకు ముందు వారం ఈ యాత్రలో రాహుల్ చేసిన ప్రసంగాలు, ఆయన యాత్రనుసాగించిన తీరుచూస్తే కొద్ది రోజులలోనే ఎంతో మార్పువచ్చిన విషయం స్పష్టంగా కనిపిస్తుంది. ఆయనసోదరి ప్రియాంక గాంధి కూడా యాత్రలో పాల్గొనడంతో 'రాహుల్ మిషన్'కు కొత్తకళ వచ్చినట్లుయింది. గత గురువారం (24 నవంబరు)ప్రియాంక యాత్రలో పాలుపంచుకొనే సరికి దాదాపు సగందూరాన్ని రాహుల్ చుట్టేశారు. సెప్టెంబరు ఏడవ తేదీన కన్యాకుమారిలో జోడోయాత్ర ప్రారంభించేసరికి కనిపించిన రాజకీయ వాతావరణం వేరు, ఇప్పుడు కనిపిస్తున్నది వేరు. జనం మధ్యకువచ్చి, ఆ జనంతో చేతులుకలిపి, దారి పొడవునా వారి సమస్యలు తెలుసుకుంటూ, అక్కున చేర్చుకొంటూ రాహుల్ సాగిస్తున్న ఈయాత్ర రానురాను ప్రజాదరణ పెంచుకోవడమేగాక, అగ్రశ్రేణి రాజకీయ నేతలందరిని ఆలోచించేట్లు చేస్తున్నదని కూడా అనిపిస్తోంది. నిన్న శనివారానికి రాహుల్ యాత్ర 80 రోజులు పూర్తిచేసుకొంది. తమిళనాడులోని కన్యాకుమారిలో మొదలుపెట్టి కేరళ, కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ, మహారాష్ట్రను దాటి మధ్యప్రదేశ్ చేరుకొంది. గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడడంతో మధ్యలో అక్కడ కూడా రాహుల్ తనవంతు ప్రచారంచేసి వచ్చారు. రెండు సభల్లో ప్రసంగించి అక్కడి కాంగ్రెస్ కార్యకర్తల్లో జోష్‌ను పెంచారు. గుజరాత్ ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడానికి బిజెపి యత్నిస్తుండగా, అక్కడ అధికారాన్ని కైవసం చేసుకొనడానికి కాంగ్రెస్, ఆప్ కూడా యథాశక్తి ప్రయత్నిస్తున్నాయి. అయితే దేశమంతా యాత్రచేస్తున్న రాహుల్ గుజరాత్ ఎన్నికల ప్రచారంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించలేకపోయినా, పార్టీలోని మిగిలినముఖ్యనేతలందరు అక్కడే తిష్టవేయడంతో పార్టీలో కొంతమేరకు ఆశలు చిగురిస్తున్నాయి. ఈదశలో ప్రియాంక యాత్రలోకి ప్రవేశించడం పార్టీవర్గాలలో మరిన్ని ఆశలను చిగురింపచేస్తున్నదనే చెప్పాలి. గత గురువారం 78వ రోజున ప్రియాంక, ఆమెభర్త రాబర్ట్ వాద్రా, కుమారుడు రెహాన్ కూడా యాత్రలో పాల్గొన్నారు. వారిని చూసేందుకు ప్రజలుకూడా పెద్దసంఖ్యలో తరలిరావడంతో, కొన్ని కిలోమీటర్ల మేర జనప్రవాహం ఒక్కటే కనిపించింది. ముఖ్యంగా గిరిజనులతో రాహుల్, ప్రియాంక మమేకంకావడం, వారికి ప్రజలు బ్రహ్మరథం పట్టడం, అటు బిజెపిని కూడా ఆలోచింపచేశాయనడంలో సందేహంలేదు. గుజరాత్‌లో ఉధృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ప్రధానిమోడీ, అమిత్‌షాలు అందుకే రాహుల్‌పై తమ వాగ్బాణాలను గురి పెడుతున్నట్లు కనిపిస్తుంది.



రాహుల్‌గాంధీ

మధ్యప్రదేశ్‌లో ఐదు లోక్‌సభ, 26అసెంబ్లీనియోజకవర్గాల పరిధిలో దాదాపు 380కి.మీ.మేర రాహుల్ యాత్ర సాగుతోంది. తర్వాత రాజస్థాన్‌లోకి ప్రవేశిస్తుంది. అయితే అక్కడి నుంచే ఆయనకు తలనొప్పి మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మిత్రపక్షం డిఎంకె అధికారంలో ఉన్న తమిళనాడులోగానీ, ఏపి, తెలంగాణ, మహారాష్ట్రల్లోగానీ రాహుల్ యాత్రకు ఎక్కడా ఏ సమస్య ఎదురు కాలేదు. రాహుల్ తెలంగాణపర్యటనలో ఉండగానే మునుగోడు ఉపఎన్నిక జరిగింది. ఒక దశలో రాహుల్ మునుగోడు ప్రచారానికి వెళ్లవచ్చనే అంతా భావించారు. కానీ పరిస్థితిని ఊహించారేమో! మునుగోడును టచ్ చేయకుండానే యాత్రసాగిపోయింది. అలాగే ఇప్పుడు మధ్యప్రదేశ్‌లో యాత్ర జరుగుతుండగానే పొరుగున గుజరాత్‌లో అసెంబ్లీపోలింగ్ మొదటి దశ(డిసెంబరు 1న) జరుగనుంది. పూర్తిస్థాయి అసెంబ్లీ ఎన్నికలు కావడం, అక్కడి ఎన్నికలను కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా భావించడంతో సూరత్, రాజ్‌కోట్‌లోరెండు బహిరంగసభల్లో రాహుల్‌ప్రసంగించి వచ్చారు. ఇంత వరకు అంతా సజావుగానే సాగినా, మధ్యప్రదేశ్ పూర్తయి రాజస్థాన్‌లోకి ప్రవేశించగానే రాహుల్‌కుకొన్ని సమస్యలు ఎదురయ్యే సూచనలే కనిపిస్తున్నాయి. నిజానికి రాజస్థాన్‌లో కాంగ్రెస్‌ప్రభుత్వమేఅధికారంలో ఉన్నది. కానీ ముఖ్యమంత్రిగా ఉన్న అశోక్ గెహ్లాట్, ప్రత్యర్థి సచిన్ పైలట్‌మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుండంతో దాని ప్రభావం రాహుల్ యాత్రపై కూడా పడవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. రాహుల్ పాదయాత్రలో ఇప్పటిదాకా కాంగ్రెస్ పాలితరాష్ట్రాలులేవు. మొదటిసారి రాజస్థాన్ ఎదురు కాబోతోంది. అక్కడ గుర్జార్ల ప్రభావం అధికం. అక్కడ ఎవరు పర్యటించినా వారిని ఆకట్టుకొనేవిధంగా వ్యవహరించవలసిందే. విజయ్‌సింగ్ భైంస్లా గుర్జార్లనేతగా కాంగ్రెస్‌లో కీలక పాత్రనే పోషిస్తున్నారు. వారందరు సచిన్‌పైలట్‌ను బలపరచడం, ఆయన్ని ముఖ్యమంత్రిని చేయనిపక్షంలో జోడోయాత్రను అడ్డుకొంటామని హెచ్చరించడం ప్రస్తుతం వివాదాస్పదమవుతోంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ రెండూ వచ్చేయేడాది అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతూండడంతో అన్నివర్గాల మధ్యసయోధ్యకుదుర్చుతూ యాత్ర సాగించడం రాహుల్‌కు కొంత సమస్యగానే మారవచ్చు. మధ్యప్రదేశ్ ప్రాచరంలో ఉండగానే పర్యావరణవేత్త మేధాపాట్కర్ వంటివారు కూడా యాత్రలో పాల్గొనడంతో అదికూడా కొంత వివాదాస్పదమవుతోంది. రాహుల్ పర్యటనలో చాలా చోట్ల విద్యావేత్తలు, సినీనటులు, కళాకారులు కూడా రాజకీయనేతలతో పాటుపాల్గొనడం, సంఘీభావం ప్రకటించడం జరుగుతోంది. అయితే కొందరు పాల్గొనడాన్ని బిజెపి వంటి పార్టీలు వివాదాస్పదం చేయడంతో రాహుల్‌కు అది కూడా ఒకసమస్యగా మారుతోంది. ఇప్పుడు ప్రియాంక గాంధీకూడా యాత్రలోకి వచ్చారుగనుక ఆమె మద్దతుదారులుకూడా నేరుగా యాత్రలో పాల్గొనడం జరుగుతుంది. యాత్ర బలోపేతానికి ఇది తోడ్పడినా, వివాదాస్పదం కాకుండా కాశ్మీర్ చేరగలిగితే లోక్‌సభ ఎన్నికల్లో కనీసం8నుంచి 10శాతం ఓట్లు కాంగ్రెస్ పెంచుకునే సూచనలు కనిపిస్తున్నాయి. అదే జరిగితే రాహుల్ ప్రయత్నం జయప్రదమైనట్లే అనుకోవాలి. ●

# మలేసియాలో మళ్లీ సంకీర్ణం

మలేసియా

**గన్ని మోహన్**


ఆసియా ఖండంలోని కీలక దేశం మలేసియాలో ఎట్టకేలకు రాజకీయ అనిశ్చితికి ఆదేశ రాజు తెరదించారు. రాజు అల్‌సుల్తాన్ అబ్దుల్లా సుల్తాన్ అహ్మద్‌షా ప్రధాని పదవికి మాజీ డిప్యూటి ప్రధానిగా పనిచేసిన అన్వర్ ఇబ్రహీంను ఎంపిక చేసారు. అయితే అన్వర్ కూటమి 83 సీట్లు గెలుచుకున్నప్పటికీ మలేసియా ప్రజలు ఎక్కువగా ఆయన అతివాద సిద్ధాంతాల ప్రాబల్యం తమకు చేటుతీసుకురాగలదన్న భావనలో ఉన్నారు. అంతేకాకుండా 3.30 కోట్ల జనాభా ఉన్న మలేసియాలో మూడింట రెండొంతుల మంది చైనా, భారతీయ మైనార్టీజాతులకు సంబంధించిన వారే ఎక్కువ మందిఉన్నారు. ఈదశలో రెండేళ్లలోనే నాలుగోప్రధానిని ఎన్నుకోవాల్సిన దుస్థితి మలేసియాకు ఎదురైందన్న భావనను తుడిచిపెట్టేందుకు దేశ రాజు తన ఎంపికలో అన్వర్ ఇబ్రహీంకే మొగ్గు చూపించారు. ఇబ్రహీం పార్టీ పకటాన్ హరపన్ కూటమి పీపుల్స్ జస్టిస్‌పార్టీ ఈ నేత అన్వర్ ఇబ్రహీం ప్రస్తుత ఎన్నికల్లో 82సీట్లు గెలిచింది. ఇది కాకుండా పెరికతాన్ నేషనల్ కూటమిలో ప్రధానపార్టీ బిఇఆర్ ఎస్ఎటియు ఈపార్టీనే మలేసియన్ యునైటెడ్ ఇండిజీనియస్ పార్టీగా పేర్కొంటారు. ఆపార్టీకి మొహి యుద్దీన్ యాసిన్ నేతగా కొనసాగుతున్నారు. ఆ పార్టీకి ఈఎన్నికల్లో 73 సీట్లు వచ్చాయి. ఇదేకూటమిలో మరో కీలకపక్షం పాన్ మలేసియన్ ఇస్లామిక్‌పార్టీ ముద్దుగా పిఎఎస్ అని పిలుచుకుంటారు. ఇవి కాకుండా బారిసాన్ నేషనల్ కూటమి యునైటెడ్ మలేసియా నేషనల్ ఆర్గనైజేషన్ ఈపార్టీకి నాయకుడు ఇస్మాయిల్ సబ్రీ యాకూబ్ నేతగా ఉన్నారు. ప్రస్తుతం 30 సీట్లు గెలుచుకుంది. ఏదిఏమైనా 222 స్థానాలున్న మలేసియా పార్లమెంటుకు ఏ ఒక్కపార్టీకి మెజార్టీ స్థానాలు రాలేదు. ఏపార్టీకైనా అధికారంలోకి రావాలంటే కనీసం 122 స్థానాల మెజార్టీ అవసరం అవుతుంది. మెజార్టీమార్కు రాకుండా హంగ్ పార్లమెంటువైపు నడవడంతో మలేసియా రాజు తనకున్న విశేషాధికారాలతో అన్వర్ ఇబ్రహీంను ఎంపిక చేసారు. అన్వర్ ఎంపికపట్ల ఇతర పార్టీనేతల్లో భారీ ఎత్తున నిరసన ఉన్నప్పటికీ అంతర్గతంగా అసమ్మతి పెరుగుతున్నప్పటికీ రాజాజ్ఞతో ఎవ్వరూ నోరుమెదపలేకపోతున్నారు. దీనికితోడు గత ప్రభుత్వాలన్నీ కూడా అవినీతితో కూరు కునిపోయి ఇతర ప్రధానులు జైలుశిక్షను అనుభవిస్తున్న దాఖలాలు కూడాఉన్నాయి. ప్రస్తుతం పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో ప్రధాన పార్టీలు కాకుండా చిన్న పార్టీలుకూడా సీట్లు సాధించాయి. గబుంగాన్ పార్టీ సరావక్ ప్రధాన పక్షంపార్టీ పెసాకా భూమి పుత్ర బెర్సాతు పార్టీనాయకుడు అబాంగ్ జోహారి ఒపాంగ్ ఈ కూటమికి 23స్థానాలు వచ్చాయి. ఇక గబుంగాన్ రక్యాత్‌సభా ఈ కూటమిలో బెర్సాతు సభావర్గంతోపాటు ప్రధాన నేత హాజీజీ నూర్ కొనసాగుతున్నారు. ఈ కూటమికి ఆరుసీట్లు వచ్చాయి. వీటితోనపాటే షఫీ అబ్దాల్ నాయకత్వంలోని వారిసాన్ పార్టీ మూడు సీట్లు గెలిస్తే లారీ షీన్‌జురైద కుమారుద్దీన్ పిబిఎంపార్టీ ఒకే ఒక్కసీటు గెలిచింది. ఇక మాజీ ప్రధాని మహతీర్ మహ్మద్ నాయకత్వంలోని పెజుయాంగ్‌పార్టీ ప్రధాన పక్షంగా ఉన్న జిటిఎ కూటమి ఒక్కసీటుకూడా గెలిచింది లేదు. ఉపఎన్నికల్లో భారీ స్థానాలు గెలుచుకుంటున్న యుఎం ఎన్ఒ ముందస్తు ఎన్నికలకోసం తీవ్రంగా కృషిచేసిసాధించినా మెజార్టీ స్థానాలు సాధించలేకపోయింది. ఆరుదశాబ్దాలకు పైగా పాలించిన యుంఎంఎన్ఒ లెక్కలు తప్పడంతో ఇపుడు కొత్తగా ఏర్పడే సంకీర్ణంలో చిన్న పార్టీగానే కొనసాగుతోంది. ఎన్నికల ప్రచారంలో పెరికతాన్ నేషనల్‌కు గ్రామీణ ప్రాంతాల మలయ్ తెగల మద్దతు కూడా ఎక్కువ లభించింది. పిఎస్‌నేత మహియుద్దీన్ యాసిన్ గతంలో యుఎంఎన్ఒలోనే కొనసాగారు.



అన్వర్

కానీ 2015లో అధికారంలో ఉన్న పార్టీయుఎంఎన్ఒ నేత. అప్పటిప్రధాన మంత్రి నజీబ్‌రజాక్ అవినీతిని యాసిన్ ప్రశ్నించడంతో పార్టీ నుంచి వైదొలగాల్సి వచ్చింది. నజీబ్ ప్రస్తుతం 12ఏళ్లజైలు శిక్షలో ఉన్నారు. అవినీతి ఆరోపణలతో యుఎంఎన్ఒపై 2018 ఎన్నికల్లో మరో సంకీర్ణం విజయం సాధించింది. కానీ రెండేళ్లకే పతనం అయింది. 2020లో యాసిన్ మలేసియా ప్రధానిగా కొనసాగారు. 2021లో యాసిన్ కూడా పదవీచ్యుతుడై యుఎంఎన్ఒకు చెందిన ఇస్మాయిల్ యాకూబ్ సబ్రీ ప్రధాని పీఠంలోకి వచ్చారు. ఆయనహయాంలో ద్రవ్యోల్బణం పెరిగి ఆర్థిక అస్థిరత పెరిగిపోవడంతో కరోనా లాక్‌డౌన్‌కాలం నాటి నష్టాలు వంటివి ఆయనకు చెడ్డపేరు తెచ్చాయి. పిఎస్ పార్టీ సొంతంగా 44 స్థానాలు సాధించినా ఆ పార్టీనేత హదీ అవాంగ్‌కు నోటి దురుసుతనం కారణంగా దేశాన్ని నడిపించలేరన్న భావన కూడా వ్యక్తం అవుతోంది. వీటన్నింటి నేపథ్యంలోనే ఇపుడు కొత్తనాయకుడిగా గతంలో ప్రధాని చేసిన అనుభవం ఉన్న అన్వర్ ఇబ్రహీంను నియమించారు. 1997లో ప్రధాని మహతీర్ మహ్మద్ సెలవులో వెళ్లినపుడు ఆయన రెండు నెలల ఆపద్ధర్మ ప్రధానిగా కూడా వ్యవహరించారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న హంగ్‌పార్లమెంటు నుంచి గట్టెక్కించి రాజకీయ అస్థిరతను పారద్రోలేందుకు ఇపుడు మలేసియా రాజు మలేసియా జాతీయ పాలనపై అవగాహన ఉన్న అన్వర్ ఇబ్రహీంకే మొగ్గు చూపించారు. ఇపుడు పాలన దిశగా ఇతర మిత్రులను కలుపుకుంటేతప్ప విశ్వాసంపరంగా అన్వర్‌అధిగమించే స్థాయిలేదు. ఆ దిశగానే ఇపుడు కీలకమైన మంత్రి పదవులను తోటి మిత్రులకు కట్టబెట్టడం, వారి రాజకీయ చరిత్రను ముందేపసిగట్టి ఆ దిశగా అడుగులు వేస్తేతప్ప అన్వర్‌కు రాజకీయంగాను, పాలనాపరంగాను భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉండబోదని చెప్పుకోవచ్చు. ప్రస్తుతం ఎన్నికైన ప్రధాని ఇపుడు ఆదిశగానే చేస్తున్న కసరత్తులు ఆయనకు రాజకీయ భవిష్యత్తును ప్రసాదిస్తాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●

# మోడీ 'కంచుకోట'పై మళ్లీ కాషాయజెండా?



పతకమూరు దామోదర్ ప్రసాద్

జాతిపిత మహాత్మా గాంధీ, భారత తొలి హోంమంత్రి 'ఉక్కు మనిషి' సర్దార్ వల్లభాయ్ పటేల్, ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ 'జన్మభూమి' కర్మభూమి అయిన గుజరాత్‌రాష్ట్రంలో 15వ శాసనసభ 182 స్థానాలకు డిసెంబర్ 1, 5వ తేదీలలో జరిగే ఎన్నికల ప్రచారం ఉధృతస్థాయికి చేరుకొంది. 1995లో 121 స్థానాలు గెలిచి అధికారంలోకి వచ్చిన కమలం పార్టీ అప్రతిహతంగా గత 27 ఏళ్లుగా అధికారం చెలాయిస్తూ మళ్లీకూడా అధికారం తమదేననే ధీమాతో ఉన్నా, సాంప్రదాయకంగా తలపడే కాంగ్రెస్ పార్టీతోబాటు ఈసారి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీపార్టీ బరిలోకి దిగడంతో ముక్కోణపు పోటీ నెలకొంది. ఆమ్ ఆద్మీపార్టీ ఉచిత విద్యుత్, మెరుగైన విద్య, వైద్యం అంటూ నినాదాలతో గుజరాత్ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తుండటంతో కమలనాథులు ఎన్నికల్లో గెలవడానికి సర్వశక్తులూఒడ్డుతున్నారు. ఆమ్ ఆద్మీపార్టీ కేజ్రీవాల్ ఆరునెలల ముందునుండే గుజరాత్ ఎన్నికలపై కేంద్రీకరించి ఇసుదాన్‌గద్వీ (బిసి)ని తమ సిఎం అభ్యర్థిగా ప్రకటించి ప్రచారాన్ని హోరెత్తిస్తోంది. హిందుత్వాన్ని ఆలంబనగా చేసుకున్న కేజ్రీవాల్ పార్టీ 'జై శ్రీరామ్' నినాదాలిస్తూ భారతీయ కరెన్సీపై లక్ష్మీ, గణేశుల చిత్రాలు ముద్రించాలని కోరుతూ, తాము అధికారంలోకి వస్తే అయోధ్య రామాలయ సందర్శనకు ఉచిత యాత్రా సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం చేస్తూ పట్టణాలు, నగరాలలోని బిజెపి మద్దతుదార్ల ఓట్లను ఆకర్షించేప్రయత్నంచేస్తోంది. ఈ యేడాది మార్చినాటికి ఏడుకోట్ల జనాభాకు చేరుకున్న గుజరాత్‌లో మొత్తం ఓటర్లు నాలుగుకోట్ల 91లక్షలు కాగా వారిలో మహిళలు రెండుకోట్ల 37లక్షలు, పురుషులు రెండు కోట్ల 53 లక్షలు. తొలి విడతగా 89 స్థానాలకు డిసెంబర్ 1న, రెండోవిడత ఉత్తరమధ్య గుజరాత్ 93స్థానాలకు డిసెంబర్ 5న ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 8న ఫలితాలు ప్రకటిస్తారు. విస్తీర్ణంలో 6వ పెద్దరాష్ట్రంగా, జనసంఖ్యలో దేశంలో 9వస్థానంలో ఉన్న గుజరాత్‌లో వ్యవసాయం, వర్తక, వాణిజ్యాలు పరిశ్రమలే ప్రధాన జీవనాధారాలు. దాదాపు 1శాతం జనాభాగల గిరిజన ఆదివాసీలకు 27, తొమ్మిది శాతంజనాభాగల దళితులకు 13అసెంబ్లీ స్థానాలు రిజర్వుచేశారు. మూడు దశాబ్దాలుగా అధికారంలోలేకపోయినా కాంగ్రెస్ పార్టీ 40 శాతం ఓటుబలం కలిగి గట్టిపోటీ ఇస్తున్నా మోడీప్రభ, కమలనాథుల ఎన్నికల రణతంత్రంతో నిలబడలేకపోతోంది. పటేళ్లను దువ్వి ఆకర్షించడానికి బిజెపి అధినాయకత్వం అనేక చర్యలు చేపట్టి ఒకశాతం జనాభాలేని జైనులకుచెందిన విజయ్ రూపానిని సిఎం పదవినుండి తప్పించి భూపేంద్ర పటేల్‌కు ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టింది. భూపేంద్ర ప్రస్తుతం ఘట్లోడియా స్థానం నుండి పోటీ చేస్తున్నారు. పటేదార్ అనామత్ ఆందోళనకు నాయకత్వంవహించిన యువతనే హార్దిక్‌పటేల్ (29)ని బిసిల సమస్యలపై పోరుకు దిగిన అల్పేష్‌ఠాకుర్‌ను బుజ్జగించి కమలం పార్టీలో చేర్చుకున్నారు. ఉనాలో దళితులకోసం పోరాటంచేసి అందరిదృష్టిని ఆకర్షించిన జిగ్నేష్‌మేవానీ కాంగ్రెస్‌లోచేరి ఆపార్టీ తరపున గాంధీనగర్‌నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. గుజరాత్ జనాభాలో దాదాపు 15శాతం ఉన్నపటేళ్లు ప్రధానంగారైతువర్గం. 50అసెంబ్లీ స్థానాల్లో పటేళ్ల పాత్రకీలకం. మరో 40స్థానాల ఫలితాలనుసూరత్ నగరంలో నాలుగు అసెంబ్లీ ఫలితాలను ప్రభావం చేయగలరు. అందుకే కాంగ్రెస్ 42, బిజెపి 45, ఆమ్ ఆద్మీపార్టీ 46 స్థానాలను పటేల్ కులస్తులకు కేటాయించాయి. యువనేత హార్దిక్‌పటేల్ ఇప్పుడు అహ్మదాబాద్‌లోని విరామ్‌గావ్ నుండి కమలం గుర్తుపై కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే లఖాబోయ్ చార్వాడ్‌నుండి గట్టిపోటీ ఎదుర్కొంటున్నారు. బిజెపి లేవాపటేళ్లకు 25, కద్వాపటేళ్లకు 20, బిసిలకు అత్యధికంగా 58మంది అభ్యర్థులకు (వారిలో ఠాకుర్లే అధికం)15మంది ఎస్సీలు, 28మంది ఎస్టీలకు టికెటిచ్చి అందరి ఆదరణతో ఈసారి 150స్థానాలు గెలవగలమని ధీమాతో ఉంది. ప్రధాని నరేంద్రమోడీ ఎన్నికల తేదీల ప్రకటనకుకొన్ని నెలల ముందే ఎన్నోఅభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి కమలం పార్టీ గెలిపించడానికి గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. భారత్ జోడో యాత్రకు రెండు రోజులు విరామం ప్రకటించి కాంగ్రెస్‌నేత రాహుల్ సూరత్ సౌరాష్ట్రలలో ఎన్నికల ప్రచారం చేస్తూ కేంద్రం, గుజరాత్‌లలోని బిజెపి ప్రభుత్వాలు బడాపెట్టుబడిదార్ల కోసమే పనిచేస్తున్నాయని, పేదలూ రైతుల



కోసం కాదని నిశితంగా విమర్శించారు. పెద్ద పారిశ్రామికవేత్తలకు లక్షలకోట్ల రుణాలు మాఫీచేస్తూ పేద మధ్యతరగతి, రైతువర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నారనీ ప్రధాని మోడీ డాంబికాలుపోతున్నారనీ కమలం పార్టీ ఓటు ద్వారా గద్దెదించాలనీ రాహుల్ గుజరాత్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ రాహుల్ విమర్శలను తిప్పికొడుతూ వారిది రాజవంశం. తాను సామాన్యుడిననీ, రాముడు, కృష్ణుడు కాలం నుండి ఆదివాసీలున్నా కాంగ్రెస్ వారి బాగోగులు పట్టించుకోలేదన్నారు. తొలి విడత ఎన్నికలు జరిగే కచ్, సౌరాష్ట్ర ప్రాంతాలలో ఎన్నో ప్రచారం సభల్లో ప్రసంశించిన మోడీ గుజరాత్ అభివృద్ధికి కమలం సుపరిపాలనే కారణమన్న ఆదునిక గుజరాత్‌ను నిర్మించింది తామేనన్నారు. కమలం గుర్తుకు ఓటేస్తే తనకు ఓటేసినట్లేనీ, మళ్లీ గెలిపించి నవ గుజరాత్ నిర్మాణానికి నాంది పలకాలనీ, రెండింజన్ల (కేంద్ర, రాష్ట్రం) ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత వేగంగా అమలు చేసి సుపరిపాలన అందిస్తామనీ ప్రధాని ఎన్నికలన సభల్లో హామీఇస్తున్నారు. మోడీ ప్రధానిగా ఉన్నందుకే ఎన్నో భారీ ప్రాజెక్టులు గుజరాత్‌కు వచ్చాయి. 38,837 పరిశ్రమలకో తమిళనాడు దేశంలో తొలిస్థానంలో నిలవగా, మహారాష్ట్ర రెండో స్థానంలో ఉండేది. ప్రధాని చొరవ వల్ల గుజరాత్‌లో పరిశ్రమల సంఖ్య 28,479కి పెరిగి, రెండోస్థానంలో నిలిచి 20లక్షలమందికి ఉద్యోగాలు కల్పిస్తోంది. మహారాష్ట్ర (11 కోట్లజనాభా)3వ స్థానంలోకి వెళ్లింది. 2020-21లో మహారాష్ట్రద్రవ్యలోటు రూ.54,618 కోట్లు కాగా గుజరాత్ ద్రవ్యలోటు రూ.33,516 కోట్లు. ఇదే కాలంలో గుజరాత్ స్థూల ఉత్పత్తి (జిఎస్‌డిపి) రూ.18,79,826. ఇది అంతకుముందు సంవత్సరం కంటే 13శాతం అధికం. మోడీ ఆయన బృందం గుజరాత్ నమూనా గురించి ఊదరగొడుతున్నా అభివృద్ధి ఫలాలు అందరికీ అందడంలేదనీ, ఆరోగ్య, వైద్యరంగాలలో సాధించాల్సింది ఎంతోఉందని స్పష్టమవుతోంది. అహ్మదాబాద్‌లో మంచినీరు, విద్యుత్, సౌకర్యాలు మెరుగ్గాఉన్నా గుజరాత్ పల్లెల్లో ఎక్కడ చూసినా మురుగునీరు పారుతూ, చెత్తాచెదారం పేరుకుని అపరిశుభ్రంగా ఉండటం. మట్టిరోడ్లే గతికావడం చూస్తే స్వచ్ఛభారత్ అవశ్యకత గుజరాత్‌లోనే మరింతకాలం కొనసాగాల్సిన అవసరం ఉంది. గుజరాత్ నమూనా వల్ల పట్టణాలు నగరాల్లో మధ్యతరగతి, కొత్త మధ్యతరగతి వర్గాలువెరిసి బిజెపి వారి ఓట్లతోనే 73 స్థానాలకుగాను బిజెపి 55 గెలిచింది. ఈసారికూడా అదే ధీమాతోవున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఇళ్లకు 300యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచితవిద్య, మెరుగైన వైద్యసౌకర్యాలు కల్పిస్తామని, 18 ఏళ్ల నిండిన మహిళలకు నెలకు రూ.వెయ్యి, యువతకు రూ.మూడువేల నిరుద్యోగ భృతి, రూ.మూడు లక్షల వరకు రైతుల రుణాల రద్దువంటి వాగ్దానాలు చేసింది. దీంతో కలవరపడిన బిజెపికూడా బాలికలకు ఉచిత సైకిళ్లు, కాలేజీ యువకులకుస్కూటర్లు, రైతులకువడ్డీలేని రుణాలవంటి ఉచిత హామీలిస్తోంది. కాంగ్రెస్ కూడా వంటగ్యాస్ సిలెండర్ రూ.500కే ఇస్తామనీ, 300 యూనిట్లవరకు ఉచితవిద్యుత్, పది లక్షల ఉద్యోగాల్పన, రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం, రూ.3వేల నిరుద్యోగ భృతి, మత్స్యకారులకు రూ.మూడు లక్షల వరకు రుణమాఫీ వంటి ఎన్నికల హామీలతో ఆకట్టుకుంటోంది. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోట్ గుజరాత్ ఎన్నికలను పర్యవేక్షిస్తూ పార్టీ జాతీయనేతలతో ప్రచారం చేయిస్తున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ప్రచారం చేయనున్నారు. ఎన్‌సిపికి మూడు స్థానాలిచ్చి కాంగ్రెస్ 179 స్థానాలకు పోటీ చేస్తోంది. భారతీయ గిరిజన పార్టీ బలం ఆదివాసీల ప్రాంతాలకే పరిమితం. కాంగ్రెస్‌కు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బిసి ఓట్లే కీలకం. ఒవైసీ మజ్లిస్‌పార్టీ పోటీకి దిగడం వల్ల పరోక్షంగా బిజెపికి మేలు జరిగి కాంగ్రెస్‌కు కొంత నష్టం జరగవచ్చంటున్నారు. 2021 ఫిబ్రవరిలో 8నగరపాలక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో ఆరు బిజెపికి దక్కాయి. సూరత్‌నగర పాలక సంస్థ ఎన్నికల్లో 28కార్పొరేట్ స్థానాలు దక్కడంతో ఆమ్ ఆద్మీపార్టీలో గుజరాత్ పీఠంపై ఆశలు చిగురించాయి. నగరంలో బిజెపి ఓట్లను ఆమ్ ఆద్మీ పార్టీ ఆకర్షిస్తే తమకు ఎక్కువ స్థానాలు వస్తాయని కాంగ్రెస్ ఆశ. గ్రామీణ ఓట్లు చీలితే మేలని కమలం నమ్మకం. గుజరాత్‌లో 90 లక్షల రైతులున్నారు. సేద్యపురంగం సంక్షోభం, కనీస మద్దతు ధర రాకపోవడం వారినిక్రుంగదీస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీ 2014నుండి గుజరాత్ నుండి విస్తరించడానికి యత్నిస్తున్నా ఒక్కసీటు గెలవలేదు. ఈసారి ముక్కోణపు పోటీ వల్ల ఓట్లు చాలా వచ్చి పోటీ ప్రధానంగా కాంగ్రెస్, బిజెపిల మధ్య ఉంటుందని మోడీ ప్రధానిగా ఉండటం, అనేక అభివృద్ధి పథకాలు చేపట్టడం వల్ల ఏడవసారి కూడా విజయం తమదేనని, మోడీ కోటపై మళ్లీ కాషాయ జెండా ఎగరడం తథ్యమని కమలనాథుల ధీమా. ●

**(రచయిత: సీనియర్ జర్నలిస్టు)**

## 'మేడ్' రాష్ట్ర కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం

**గుంటూరు కల్చరల్, నవంబర్ 26, ప్రభాతవార్త :** స్థానిక ఓల్డుక్లబ్ రోడ్డులోని మేడ్ రా ష్ట్ర కార్యాలయంలో 73వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్, సంఘ సభ్యులు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దేవపాల్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో రాజ్యాంగ హక్కులు పౌరులు ముఖ్యంగా దళిత అణగారిన మైనార్టీ వర్గాలు అభద్రతా భావనలో బ్రతికే పరిస్థితులు దాపురించాయి అని ఆవేదన వెలిబుచ్చారు. కేంద్ర ప్రభుత్వం లౌకికత్వానికి రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవరి_స్తూ రాజ్యాంగ ఉనికిని ప్రశ్నార్ధకం చేసే ప్రయత్నం చేసు_ందన్నారు. ఇలాంటి చర్యలు దేశ ప్రగతికి వ్యతిరేకం అన్నారు. కార్యక్రమంలో మేడ్ గుంటూరు నగర ఉపాధ్యక్షులు గుండాల ప్రసాద్, సంఘ సభ్యులు అన్నపురెడ్డి శ్రీనివాసరావు కొమ్ము ప్రభుకుమార్, శీసం లక్ష్మయ్య, గుంటూరు ఇస్సా కు, బద్దె నిఖిల్‌రాజ్, పవన్‌రాజ్, దొనె ప్రతాప్, మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వార్త



## ఏఎన్‌యులో 'క్విట్ ఇండియాడే' ర్యాలీ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు26, ప్రభాతవార్త:** వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలోని ఎన్‌సిసి 10వ ఆంధ్రా గరల్స్ బెటాలియన్, 25 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సిసి కేడెట్‌లు క్విట్ ఇండియా



ర్యాలీని నిర్వహించారు. వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో భారత రాజ్యాంగం నినాదాలు చేశారు. ఈ సందర్భంలో ఎన్‌సిసి కెప్టెన్ డా॥వి.బాలాజీ, కేర్‌టేకర్ డా॥ టివిఎస్ వరలక్ష్మీ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్దయ్య, డీన్ ఆచార్య శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీలో ఏపి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు26, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ యూత్, జూనియర్, సీనియర్ మెన్-ఉమెన్



వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ 2022 పోటీలు శనివారం వర్సిటీలోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో ప్రారంభమయ్యాయి. రాష్ట్ర వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.సూర్యనారాయణ, కార్యదర్శి బడేటి వెంకట్రామయ్య, అర్జున అవార్డు గ్రహీత నీలంశెట్టి లక్ష్మీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపి జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సుబ్బారావు, గుంటూరు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, 13జిల్లాల వెయిట్ లిఫ్టింగ్ కోచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## వివాలో పుస్తక ప్రదర్శన

**పెదకాకాని, నవబంర్26, ప్రభతవార్త:** వివాస్కూల్ నందు విద్యా, వైజ్ఞానిక, వినోద ప్రదానమైన తొమ్మిది వందల పుస్తకాలనుప్రకాశం గ్లోబల్ ఎన్.ఆర్.ఐ.పోరం.జాస్తి ఆర్గనైజేషన్ సౌజన్యంతోవివా



విద్యార్థులకు పుస్తకప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు అసక్తిగా పాల్గొని పుస్తకాలను పరిశీలించారు. చైర్మన్ విద్యాసాగర్ మాట్లడుతూ మంచి పుస్తకం మంచి మిత్రుడులా కాలాన్ని సద్వినియోగ పరుస్తుందని విద్యార్థులందరూ కధాచనలను చదవడం అలవరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ మామిళ్లపల్లిశ్రీకృష్ణ, డైరెక్టర్ఎల్‌టి కమాండర్‌కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ చదలవాడ సరళ పాల్గొన్నారు.

## ఉప్పాలపాడులో గడపగడప మన ప్రభుత్వం

**పెదకాకాని, నవబంర్26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉప్పాలపాడు గ్రామంలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం జరిగిది. ఈ కార్యక్రమంలో పోన్నూరు శాసనసభ్యులు



కిలారివెంకట రోశయ్య పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఎమ్మేల్లే మాట్లాడుతు ప్రభుత్వం పేదలకు, మహిళలకు సంక్షేమ పధకాలతో ప్రతి కుటుంబంలో అభివృద్ధిపదం వైపు ముందుకు తీసుతువెలుతుదాని. మహిళ మణులు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటి ముంగిట జగనన్న సుపరిపాలనలో సుఖసంతోషాలతో కుటుంబ జీవనశైలిలో మార్పుతో ఉన్నారాని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామం, మండల వైఎస్.ఆర్.సిపి నాయకులు పెద్దసంఖ్యలో పాల్గోన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**పెదనందిపాడు, నవంబర్ 26, ప్రభాతవార్త :**

డాక ్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని శనివారం పెదనందిపాడు పాతబస్టాండ్ సెంటర్లో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ ఎంపిపీ షేక్ ఖాశీంబి మాట్లాడుతూ దేశంలో వెనుకబడిన వర్గాల ప్రజల అభ్యున్నతికోసం కష్టపడిన గొప్ప వ్యక్తి అంబేడ్కర్ అని ఆయన రచించిన రాజ్యాంగం వలన మనకు సమాజంలో గౌరవ మర్యాదలు దక్కుతున్నాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దివి రాంబాబు, గుంద్ర పాపారావు, మేడిద విజయ్, భాషా తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు

**- నేషనల్ టిఎన్‌టియుసి నూతన అనుబంద కమిటీల తీర్మానం**

**విజయవాడ, నవంబరు 26, ప్రభాతవార్త :**

నేషనల్ టిఎన్‌టియుసి కార్యవర్గముతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వివిద జిల్లాల్లోని 2 సంవత్సరాలు పూర్తి అయిన పాత కమిటీలు రద్దు చేసి కార్మిక చట్ట ప్రకారం సర్వ సభ్య సమావేశము దా ్వరా అనుబంద టిఎన్‌టియుసి బి-1214 కమిటీలు చేయుటకు కార్మిక వేతన సవరణ బోర్డు మాజీ చైర్మన్ ఆర్.రామ్మోహన్‌రావు




ఆధ్వర్యంలో సమావేశం శనివారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించడమైనది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ 1992లో స్థాపించబడి, గత 30 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వేల సంఖ్యలో కార్మిక చట్లాను అనుసరించి వివిధ కర్మాగారాలతో పాటు సంఘటిత మరియు అసంఘటిత కార్మిక వర్గాలకే కాక కేంద్ర ప్రభుత్వ పరిదిలోని ఉక్కు, బొగ్గు, విమాన, రైల్వే మొదలగు కార్మిక సంఘాలు ఏర్పాటు చేసి టిడిపి అనుబందంగా కార్మిక సంఘాలు ఏర్పాటు చేసి సాధనతో కోట్లాది రూపాయల వేతన బకాయిలను మొండి యాజమాన్యాల దగ్గర వసూలు చేసి కార్మికులకు ఇప్పించడంలో కృషి చేసిందన్నారు. విశాఖ ఉక్కును కేంద్ర రంగ సంస్థలను ప్రయివేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ సంస్థ పోరాటం చేస్తోందని, విపరీతంగా పెరిగిన ధరలు నేపధ్యంలో ఈపిఎఫ్, పెన్షన్ పెరుగుదల తక్షణమే తక్షణమే అమలు చేయాలని కేంద్రాన్ని కోరాతామన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలపై నేటి నుండి జాతీయ తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ జాతీయ స్థాయిలో ఉద్యమం చేస్తుందన్నారు. కార్యక్రమంలో పైడిరాజు, నరసింహారావు పాల్గొన్నారు.

## సంక్షేమంలో సిఎం జగనన్న పారదర్శకతకే అధిక ప్రాధాన్యం

**- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వెల్లడి**

**ఎ కొండూరు, నవంబరు 26, ప్రభాత"వార్త" :**

ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు గ్రామంలో తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధి ఆధ్వర్యంలో రెండో రోజు శనివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు



అడుగడుగున ఘనంగా నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రక్షణనిధి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంలో సిఎం జగనన్న అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని, ఈ సంక్షేమ పధకాల అమలులో ఎటువంటి వివక్ష చూపకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా అందించడం జరుగుతుందని, ఈ విషయం అధికారులు గ్రామాల్లో ప్రజా ప్రతినిదులు చిత్తశుద్దితో పనిచేస్తున్నారని, అలాగే మహిళాభివృద్ధి కోసం మహిళ సాధికారత కోసం ఎన్నో పధకాలు ప్రవేశపెట్టి వారి ఉన్నతికి ఎంతో కృషి చేస్తున్నారని దీనికకి నిదర్శనం గడపగడపకు మన ప్రభుతవ ంలో మహిళలు ఆదరణే నిదర్శనమని ఎమ్మెల్యే రక్షణనిధి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు, సర్పంచ్ కోట పుల్లమ్మ, ఎంపిటిసి కోట పుల్లారావు, వైసిపి నాయకులు దాసరి సతీష్, జాలా ముత్తు చిమట రామకృష్ణ (రేజా) వాసం రామకృష్ణ కొచ్చర్ల ప్రకాష్, ఎంపిడివో పివిఎస్ నాగేశ్వరరావు, తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, పిఆర్ఎఇ సాంబశివరావు, ఎంఇవో ఎం.రాజశేఖర్, ఎవో టిప్పుసుల్తాన్, వెలుగు ఎపిఎం ఆర్ సత్యం, ఎన్‌ఆర్‌ఈ జిఎస్ ఎపివో రామారావు, హౌసింగ్ డిఈ రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వైద్యంతో క్యాన్సర్‌ను జయించవచ్చు

**గుంటూరు మెడికల్, నవంబర్ 26, ప్రభాతవార్త :**

క్యాన్సర్ సోకగానే గతంలో మరణం తధ్యమని భావించేవారని, కానీ నేడు అధునాతన వైద్యంతో అన్నిరకాల క్యాన్సర్లను జయించవచ్చని వైద్య విద్యా సంచాలకులు డాక్టర్ రాఘవేంద్రరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఓమేగా క్యాన్సర్ హాస్పటల్స్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన



లీనియర్ యాక్సిలరేటర్ తదితర వైద్య పరికరాలను డిఎంఈ పరిశీలించి బిఎంటి సూట్స్ సేవలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ చికిత్స ఆధునికతను సంతరించుకుందన్నారు. క్యాన్సర్ రోగులకు అందించే రేడియేషన్ చికిత్సలో క్యాన్సర్ సోకిన భాగంతో పాటు ఇతర శరీర కణజాలం దెబ ్బతినే అవకాశాలు ఉండేవన్నారు. లీనియర్ యాక్సిలరేటర్ వంటి అధునాతన వైద్య పరికరం ద్వారా కేవలం క్యాన్సర్ సోకిన భాగానికే చికిత్స అందించవచ్చన్నారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి, డిఎంహెచ్ఓ డాక్టర్ సుమయాఖాన్ సంయుక్తంగా మాట్లాడుతూ చాలా వరకు క్యాన్సర్ ముదిరిన తర్వాతే అనేకమంది వైద్యుల్ని సంప్రదించడం ద్వారా వారికి ప్రాణాపాయం సంభవిస్తుందన్నారు. మారిన జీవనశైలి ప్రమాణాలు, 40ఏళ్ళు దాటినవారు ఏడాదికో సారి పూర్తి శారీరక పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తించి సత్వర చికిత ్స అందించేందుకు వీలుకలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓమేగా హస్పటల్స్ మెడికల్ డైరెక్టర్, చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్టు డాక్టర్ ఎం.జి.నాగకిషోర్, డాక్టర్ నిమ్మల శేషయ్య, డాక్టర్ బోగా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా 'కోడిపోరు'

**- బ్రహ్మనాయుడు కోడిని పట్టుకున్న ఎమ్మెల్యే పీఆర్కే - నాగమ్మ కోడితో పోరుకు వైసీపీ కన్వీనర్ సుబ్రహ్మణ్యం**

**కారంపూడి, నవంబరు 26 ప్రభాతవార్త:** రసవత్తరం.. కమణీయం.. ఉత్సాహంగా పల్నాటి వీరారాధన ఉత్సవాల సందర్భంగా కోడి పోరు ఘట్టం మండలకేంద్రమైన కారంపూడిలోని వీర్ల



దేవాలయ ప్రాంగణంలో రసవత్తరంగా జరిగింది. అధికారులు, ప్రజాప్రతినిదుల సమక్షంలో శనివారం ఘనంగా నిర్వహించారు. నాయకురాలు నాగమ్మ, బ్రహ్మనాయుడు మధ్య జరిగిన కోడిపోరు ఘట్టం సాక్షాత్కరిస్తూ చేపట్టిన ఘట్టం పూర్వ వైభవాన్ని చాటుకుంది. బ్రహ్మనాయుడు కోడి చిట్టిమల్లును ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నాగమ్మ పందెపు కోడిని వైసీపీ మండల కన్వీనర్ కొంగరసుబ్రహ్మణ్యం చేతబూని కోడిపోరు జరిపారు. రెండుసార్లు బ్రహ్మనాయుడు కోడి గెలుపొందింది. మూడోసారి మాయతో నాగమ్మకోడి గెలుపొందింది. ఆనవాయితీగా ప్రతియేటా కోడిపందాల ఘట్టం వీర్ల దేవాలయ ప్రాంగణంలో నిర్వహించడం ఆనవాయితి. ఆచారవంతులు తమ ఆనవాయితి పోకుండా కత్తిసేవ చేశారు. ఈకార్యక్రమంలో పీఠాధిపతి పిడుగు తరుణ్‌చెన్నకేశవ అయ్యావారు, పీఠం నిర్వాహకుడు బొగ్గరం విజయ్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షఫి, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, బొమ్మిన అల్లయ్య, పాతూరి రామిరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, రామిదేని లక్ష్మీఆంజనేయులు, ఉన్నం గిరి తదితరులు పాల్గొన్నారు.





**సీఐ జయకుమార్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు**

కోడిపోరు ఘట్టంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు సీఐ దార్ల జయకుమార్ ఆధ్వర్యాన బందోబస్తు



## మట్టి మాఫియాను ప్రోత్సహిస్తున్న విఆర్వోను సస్పెండ్ చేయిస్తా..

**ఎ కొండూరు, నవంబరు 26, ప్రభాత"వార్త" :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం గొల్లమండల గ్రామంలో మట్టి మాఫియాను ప్రోత్సహిస్తున్న విఆర్వోను వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయించాలని తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధి తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లును కోరారు. అవసరమైతే తానే స్వయంగా కలెక్టర్‌తో మాట్లాడి సస్పెండ్ చేయిస్తానని ఎమ్మెల్యే ఆగ్రహ ం వ్యక్తం చేశారు. గొల్లమండల గ్రామంలో విఆర్వో రియాల్టర్ల వద్ద పెద్ద మొత్తంలో లంచాలు వసూలు చేస్తూ మట్టి మాఫియా దందాకు తెరలేపాడని ఆ గ్రామం నుండి విఆర్వోను తప్పించి తన కార్యాలయంలో పెట్టుకోవాలని తహసీల్దారును కోరారు. మండలంలో విఆర్వోలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, విఆర్వోల పనితీరుపై వెంటనే తహసీల్దారును ఎమ్మెల్యే కోరారు. ఎంపిపి కె.నాగలక్ష్మి అధ్యక్షతన శనివారం మధ్యాహ్నం జరిగిన మండల పరిషత్ జనరల్ బాడీ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గంలో తిరువూరు, గంపలగూడెం, ఎ కొండూరు, విస్సన్నపేట మండలాల్లో మొత్తం 45 మంది కిడ్నీ డయాలసిస్ పేషెంట్లు ఉన్నారని, వారందరికి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పింఛన్, మందులు రూ.3కోట్లతో డయాలసిస్ యూనిట్ సౌకర్యం తిరువూరులో ఏర్పాటు చేసినట్లు, అవసరమైతే పింఛన్లు రాని డయాలసిస్ రోగులకు కూడా పింఛన్లు మంజూరు చేస్తామని, వీరికి రూ.6 కోట్లతో 15 తండాల్లో కృష్ణాజలాలు సరఫరా చేయనున్నట్లు ప్రస్తుతం 5 తండాల్లో సింటెక్స్ ట్యాంకును ఏర్పాటు చేసి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నట్లు రూ.50లక్షలతో 10 ఆర్వో ప్లాంట్‌లు ఏర్పాటు చేశామని, రూ.38 కోట్లతో మండలం మొత్తం పైప్‌లైన్ ఏర్పాటు చేసి కృష్ణాజలాలు సరఫరా చేస్తామని, ఈ కిడ్నీ వ్యాధి నివారణకు సిఎం జగన్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రజని, ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు వైద్య ఆరోగ్యశాఖ బృందం పర్యటించి బాధితులతో ముఖాముఖి మాట్లాడటం జరిగిందని, పేదలకు గృహ నిర్మాణం, నివేశన స్థలాలు మంజూరు చేస్తుందని, ఈప్రభుత్వం ప్రజా ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని ప్రతిపక్షాలు కిడ్నీ సమస్యపై చేస్తున్న రాద్ధాంతం ఆరోపణలతో అర్థం లేదని ఎమ్మెల్యే అన్నారు. ఎ కొండూరు పిహెచ్‌సిలో కిడ్నీ డయాలసిస్ రోగులకు రెండు, మూడు బెట్లు ఏర్పాటు చేసి సెంటర్ నెలకొల్పనున్నట్లు మంత్రి రజని ఆదేశించిన విషయాన్ని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. చీమలపాడుకు మంజూరైన రెండో ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి ఒక ఎకరం భూమిని కేటాయించగా ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరైన ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రారంభించలేదని, చీమలపాడు చుట్టుపక్కల 8 గిరిజన తండా గ్రామాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వెంటనే నిర్మాణాన్ని ప్రారంభించాలని జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు, ఎంపిటిసి మెంబర్లు, సర్పంచ్‌లు, పిఎసిఎస్ అధ్యక్షులు మండల కో ఆప్షన్ మెంబర్‌లు ఎస్‌కె అమీన్, ఎంపిడివో నాగేశ్వరరావు, తహశీల్దార్ సిహెచ్ వెంకటేశ్వర్లు మండల ఈవోపిఆర్‌డి రాధిక, పిఆర్ఎఇ సాంబశివరావు, ఎవో టిప్పుసుల్తాన్, ఎంఇవో రాజశేఖర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ లక్ష్మి, సిడిపివో సత్యవతి, వెలుగు ఎపిఎంఆర్ సత్యం, ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఎపివో రామారావు, హౌసింగ్ ఎఇ రత్నజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బ్యాంకు ఆఫ్ బరోడా మెగామీట్

**విజయవాడ, నవంబర్ 26, ప్రభాతవార్త:**

బ్యాంకు ఆఫ్ బరోడా విజయవాడ ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని శాఖల మెగా మీట్, గ్రీట్, ఖాతాదారుల అవుట్‌రీచ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బ్యాంక్ ఆఫ్ బరోడా , విజయవాడ ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని ఎన్టీఆర్ జిల్లా, ఏలూరు జిల్లా, పశ్చిమగోదావరి జిల్లా, కృష్ణాజిలాల్లో ఆర్థిక అక్షరాస్యత అవగాహన, బ్యాంకు యొక్క వివిధ ఉత్పత్తుల కోసం వివిధ ప్రదేశాల్లో




ఉన్న పాత , కొత్త ఖాతాదారుల కోసం మెగా మీట్, గ్రీట్ ప్రోగ్రామ్ నిర్వహించారు.. వాణిజ్య వాహనాలు, గృహ రుణాలు, వ్యక్తిగత వాహన రుణాలు, వ్యక్తిగత రుణాలు, విభిన్నమైన అవసరాలకు విభిన్న వర్గాలకు బ్యాంకు రుణాలు ఇవ్వటానికి ముందుకు వచ్చిందని ప్రాంతీయ కార్యాలయంలో మేనేజర్ సంజయ్‌కుమార్ గుప్తా వెల్లడించారు. డిజిటల్ ఫ్రంట్ కింద బ్యాంకు ప్రత్యేకమైన, ఇన్నేవేటివ్ ప్లాట్‌ఫామ్ 'బాబ్ వరల్డ్' పై ప్రత్యేక ఫేజ్‌లతో ఖాతాదారులు, ఖాతాదారులు కాని వ్యక్తులకు కూడ వారి ప్రయోజనం కోసం వివిధ కాంటాక్ట్‌లెస్, ఫేస్‌లెస్ అసెట్ లయబిలిటీ ప్రోడక్టులతో బ్యాంకు ముందుకు వచ్చిందని వివరించారు. ఈ కార్యక్రమంలోబ్యాంకు ఎంఎస్‌ఎం, రిటైల్ విభాగాల కింద కొత్త, పాత ఖాతాదారులకు మొత్తం 131 మందికి రూ.44.84 కోట్ల రుణ అనుమతులకు ఆమోదించటం జరిగింది.

## భారత రాజ్యాంగానికి ప్రత్యేక స్థానం

**- వీసి ప్రొఫెసర్ రాజశేఖర్**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు26, ప్రభాతవార్త:** ప్రపంచదేశాల్లో భారత రాజ్యాంగానికి ప్రత్యేక స్థానం ఉందని యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. 73వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ రాజ్యాంగ రచనకు డా॥ అంబేద్కర్



అహర్నిశలు కృషి చేశారన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగం దోహదపడుతుందన్నారు. అనంతరం రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేశారు. రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, డా॥అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్, ఓఎస్‌డి ఆచార్య సునీత, ప్రిన్సిపాల్స్ ఆచార్య ప్రమీళారాణి, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, పూలే అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య త్రిమూర్తిరావు, దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ డా॥ బట్టు నాగరాజు, కోఆర్డినేటర్లు ఉదయకుమార్, సోమశేఖర్, కిరణ్మయి, ఛీఫ్‌వార్డెన్‌లు ఆచార్య వెంకటరత్నమ్మ, ఆచార్య నాగారాజు, డా॥బ్రహ్మాజీరావు, అతిధి అధ్యాపకులు డా॥ యం.వసంతరావు, శ్రీనివాసరావు, బాబు, ఆశీరత్నం, మహేంద్రకుమార్, శ్యాంసన్, సిఇ నరసారెడ్డి, ఏసిఇ రెడ్డి ప్రకాశరావు, వికాస అధ్యక్ష్య, కార్యదర్శులు టి.అనీల్‌కుమార్, కె.శ్రీనివాసరావు, దినసరి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జి.రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ పాలదినోత్సవం

**పొన్నూరు, నవంబర్ 26,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధి వడ్లమూడి సంగం డెయిరీలో శనివారం జాతీయ పాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్షీర విప్లవసారథి డాక్టర్ వర్గీస్ కురియన్ 101వ జయంతిని పురస్కరించుకొని ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడ్ డైరెక్టర్ డాక్టర్ ఆలపాటి సత్యనారాయణ, జనరల్ మేనేజర్ డాక్టర్ కెవి ప్రసాద్, జనరల్ మేనేజర్ ఆపరేషన్స్ ఎం. బ్రహ్మయ్య, సంగం



డెయిరీ అధికారులు పాల్గొన్నారు. డాక్టర్ కురియన్ సేవలను కొనియాడారు. గుజరాత్ మార్కెటింగ్ కార్పోరేషన్ వ్యవస్థాపక ఛైర్మన్‌గా కురియన్ చేసిన కృషి తెలియజేశారు. దేశంలో వివిధ ప్రాంతాలలో పాడిపరిశ్రమాభివృద్ధికి పాల వెల్లువ పథకమును అమలు చేసిన విధానంలో దేశములో ఎంపిక కాబడిన 18జిల్లాల్లో మన గుంటూరు జిల్లా ఒకటని చెప్పారు. క్షీర విప్లవ పితామహుడు డాక్టర్ కురియన్ జన్మదినమైన నవంబర్ 26ను జాతీయ పాల దినోత్సవముగా ప్రతి సంవత్సరం సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని పలువురు స్పష్టం చేశారు. తొలుత డాక్టర్ వర్గీస్ కురియన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంగం డెయిరీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# సైపుల్లాకు ఘన సత్కారం

**పొన్నూరు, నవంబర్ 26,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యుడిగా పట్టణానికి చెందిన దివంగత షేక్ కార్పోరేషన్ ఛైర్మన్ షేక్ యాసిన్ తనయుడు షేక్ సైఫుల్లాను నియమించడం పట్ల వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా నూతనంగా నియమితులైన సైఫుల్లాను పార్టీ కార్యాలయంలో పలువురు ఘనంగా సత్కరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రతి ఒక్కరిని గుర్తుంచుకొంటారని, సరైన



సమయంలో సరైన నిర్ణయం తీసుకొని న్యాయం చేస్తాడని చెప్తున్నారు. అందుకు నిదర్శనం షేక్ సైఫుల్లాకు రాష్ట్రస్థాయిలో పదవి ఇవ్వడమేనంటున్నారు. అతి చిన్న వయసులో పదవి చేపట్టిన సైఫుల్లా పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేయాలని, రానున్న కాలంలో కూడా వైకాపా గెలుపుకు కృషి చేయాలని పలువురు నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా షేక్ సైఫుల్లా మాట్లాడుతూ తనకు ఇచ్చిన పదవి ద్వారా మైనార్టీ వర్గాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనకు ఇచ్చిన మైనార్టీ కమిషన్‌పై పూర్తి అవగాహన పెంచుకొని అవకాశం ఉన్న మేరకు పనిచేస్తానని హామీ ఇచ్చారు. సత్కరించినవారిలో జిల్లా కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు, గేరా సంజీవ్, బొద్దులూరి రంగారావు, రుద్రపాటి ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

# భారతరాజ్యాంగం అంబేద్కర్ కృషి ఫలితమే

**- తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ నేలబొట్ల వాసు**

**పొన్నూరు, నవంబర్ 26,ప్రభాతవార్త:** సుదర్ఘీకాలం పరాయి పాలనలో ఉన్న భారతదేశానికి ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితంగా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్ధించిందని తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ నేలబొట్ల వాసు అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నేలబొట్ల మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌లాంటి ఎంతో మంది మేధావులు దాదాపు



మూడేళ్ళపాటు శ్రమించి రాజ్యాంగ రూపకల్పన చేశారు. అందుకే ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాజ్యాంగ పుట్టిన నవంబర్ 26ను గుర్తు పెట్టుకొనేందుకు 1979లో అప్పటి సుప్రీంకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎల్ఎమ్ సింఘ్వీకి వచ్చిన ఆలోచన కార్యరూపం దాల్చిందన్నారు. దీంతో నవంబర్ 26ను న్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని తీర్మానించడం జరిగిందన్నారు. భారత ప్రభుత్వం మాత్రం 2015లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. భారతదేశం మొత్తం బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ బద్దంగా పాలన సాగుతుందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్(ఎన్నికలు), రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుంకర కోటయ్య, సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, పట్టణ ప్రణాళికాధికారి సాంబయ్య, విఆర్వోలు మహేష్, ఓంకార్ పాల్గొన్నారు.

# డిప్లొమో చదువు కష్టతరం కాదు

**- ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రెసిడెంట్ గొట్టిపాటి మస్తాన్ చౌదరి**

**పొన్నూరు, నవంబర్ 26,ప్రభాతవార్త:** డిప్లమో చదువు కష్టతరం కాదని చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రెసిడెంట్ గొట్టిపాటి మస్తాన్ చౌదరి చెప్పారు. కళాశాలలో డిప్లమో ప్రిన్సిపాల్ దూళ్ళ శ్రీధర్ అధ్యక్షతన డిప్లమో విద్యార్థుల ప్రెషర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జ్యోతిని వెలిగించి వేడుకలను ప్రారంభించిన మస్తాన్ చౌదరి మాట్లాడుతూ డిప్లమో చదువంటే విద్యార్థులకు భయం ఉందని, ఇంటర్ కన్నా డిప్లమో సులభమని చెప్పారు. డిప్లమో విద్యకు డిప్లమో ప్రిన్సిపాల్ దూళ్ళ శ్రీధర్ గుర్తింపు తెచ్చారని అభినందించారు. డిప్లమో విద్యాభివృద్ధికి



ప్రిన్సిపాల్ చేస్తున్న కృషిని కళాశాల డైరెక్టర్ మాలెపాటి శ్రీనివాస్ ప్రశంసించారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి కోర్సును పూర్తి చేయాలన్నారు. తాము చెప్పే క్రమశిక్షణతో కూడిన బోధనా పద్ధతులను విద్యార్థులు శ్రద్ధతో పాటించాలని ప్రిన్సిపాల్ దూళ్ళ శ్రీధర్ చెప్పారు. డిప్లమో మొదటి సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన ఈసిఈ, సిఎస్ఈ గ్రూపులకు చెందిన ఆరుగురు విద్యార్థులకు మొదటి బహుమతిగా 10వేలు,రెండవ బహుమతిగా రూ.5వేలు, మూడవ బహుమతిగా రూ.2,500 నగదును ఆయా విద్యార్థుల తల్లిదండ్రులను సత్కరించి అందించారు. కార్యక్రమంలో డిప్లమో వైస్ ప్రిన్సిపాల్ పట్టాభి అంజిబాబు, ఉన్నవ దినేష్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

# ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగం మనది

**- జిల్లా కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు**

**పొన్నూరు, నవంబర్ 26,ప్రభాతవార్త:**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ఆయన అడుగుజాడల్లో నడవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద అత్యున్నతమైన రాజ్యాంగం మనదన్నారు. మనదేశాన్ని అనిన రంగాలలో అభివృద్ధి చెందేందుకు, అట్టడగు వర్గాల వారు అభివృద్ధి పథంలో నడిచేందుకు ఇలా...అనేక అంశాలలో భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు డాక్టర్ అంబేద్కర్ చేసి కృషి ఎనలేనిదన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొనిగల రాజారావు, నూతలపాటి మనోహరప్రసాద్, మండ్రు అనిత, ఆకిశెట్టి గాంధీ, షేక్ సైఫుల్లా, బొద్దులూరి రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# కలెక్టరేట్‌లో ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం

**బాపట్ల,నవంబర్26,ప్రభాతవార్త:** భారత దేశంలో ప్రజలకు సామాజిక,ఆర్థిక,రాజకీయ న్యాయం చేయడానికి భారత్ ప్రభుత్వం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమోదించిందని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు.స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం రాజా ్యంగ అమోద ధినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యాంగ రచయిత అంబేద్కర్



చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకష్ణన్ మాట్లాడుతూ భారత దేశాన్ని గణతంత్రదేశంగా ఉండాలని ప్రజలకు స్వేచ్చా స్వాతంత్రాలు ఉండాలని రాజ్యాంగ లో పొందుపర్చటం జరిగిందన్నారు. రాజా ్యంగములో ప్రజలకు భావ ప్రకటన సమానత్వం వ్యక్తి గౌరవం సంబందించిన హోక్కులు కలి ్పంచడ్డాయన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు,జిల్లా రెవిన్యూ అధికారి లక్ష్మిశివజ్యోతి,సిపిఓ భరత్‌కుమార్,పౌర సరఫరాల శాఖ డిఎస్ఓ విలియమ్స్,డి.ఎం శ్రీలక్ష్మి,కలెక్టరేట్ పరిపాలన అధికారి పార్వతి,సుశీల,కలెక్టరేట్‌సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే వైసిపి ధ్యేయం

**కర్లపాలెం,నవంబర్26,ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తుందని మాజీడిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి అన్నారు .గడప గడపకు మనప్రభుత్వం కార ్యక్రమంలో బాగంగా కర్లపాలెం మండలం సమ్మెటవారిపాలెం పంచాయితి గ్రామ సచివాలయం పరిదిలో శనివారం ఉదయం కోనా రఘుపతి ముఖ్య అతిదిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల వారికి ఆరి ్ధకంగా చేయూత నివ్వడంతోపాటు గౌరవ ప్రదమైన జీవితాన్ని ఇచ్చిన ఘనత



జగన్‌మోహాన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.ప్రభుత్వం ఏర్పడిన మూడు సంవత్సరాల తరువాత ఇంటింటికి ప్రజా ప్రతినిధులను పంపించి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుంటున్న ప్రభుత్వం ఒక్క వైసిపి ప్రభుత్వమేనన్నారు. గ్రామంలో మౌళిక వసతుల కల్పన ప్రణాళిక తయారు చేసి అవసరమైన వాటిని ఏర్పాటు చేయడానిక చర్యలు తీసోవాలని అదికారులను అదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసి పిట్ల వేణుగోపాల్‌రెడ్డి,ఎంపిపి వనజ,మండల పార్టీ అద్యక్షులు సీతారామిరెడ్డి,సర్పంచ్‌లు మండల ఉపాధ్యక్షులు సుబ్బారావు,నాయకులు శివారెడ్డి,పరమానందకుమార్, మునిరెడ్డి,సాగర్‌బెనర్జీ,జైభరత్‌రెడ్డి, ఏడుకొండలు,నాగేశ్వరరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# 'బడుగు, బలహీనవర్గాల అశాజ్యోతి అంబేద్కర్'

**బాపట్ల,నవంబర్26,ప్రభాతవార్త:**
అంబెద్కర్ రచించిన రాజ్యాంగంను పటి ంచి,అనుసరించి ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యవస్థను కాపాడేందుకు యువత కృషి చేయాలని మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి అన్నారు. భారత రాజ్యాంగ అమొద ధినోత్సవాన్ని పురస్కరించుకుని



స్థానిక రైల్వే స్టేషన్ వద్దగల అంబేద్కర విగ్రహానికి శనివారం మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర ్భంగా కోనా మాట్లాడుతూ అంబెద ్కర్ అణగారిన వెనుకబడిన వర్గాల కోసం బడుగుబలహీన వర్గాల పేదల కోసం సమన్యాయం చేస్తూ ఆమోద కరమైన భారత రాజ్యాంగంను రూపకల్పన చేసిన మహనీయుడు అన్నారు.ఇంత పెద్ద ప్రజాస్వామ ్య దేశంలో అన్ని కులాలు,మాతాల ప్రజలందరిని అమోదింపచేసినటువంటి రాజ్యాంగాన్ని రచించి అందరి అమోదాన్ని పొందిన గోప్ప మేధావి అని అన్నారు. అంబేద ్కర్ చిన్ననాటి నుంచి అనేక ఇబ్బ ందులు ఎదుర్కొన్నాడన్నారు. అయన చూసిని సమాజ అసమానతలను తోలగించడానికి ఆయన రచించిన రాజ్యాంగం ఎంతగానో దోహదపడిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అద్యక్షులు నరాలశెట్టి ప్రకాషరావు,మాల్యాద్రి,ముప్పిరి రాజశేఖర్,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

**-జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**


**బాపట్లరూరల్, ,నవంబర్26,ప్రభాతవార్త:**
వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం నో యాక్సిడెండ్ డే సందర్భంగా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు సరిగా పాటించకపోవడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది వారి



విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. దాని ప్రభావం వారి కుటుంబం పై పడుతుందన్నారు. వారి జీవితం ఒక్కసారిగా చిన్నిబిన్నం అవుతుందని ఆయన తెలిపారు.అందువలన వాహనదారులు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలన్నారు. అతివేగం ,మద్యం మత్తులో వాహనాలు నడపరాదన్నారు.వాహనాలు నడిపేటప్పుడు మీ భద్రత మరియు మీ కుటుంబ క్షేమం దృష్టిలో ఉంచుకుని హెల్మెట్,సీట్‌బెల్ట్‌లను తప్పని సరిగా ధరించి రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షితంగా గ్యమస్థానాలకు చేరుకోవాలన్నారు. రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులతో పాటు పట్టణ,గ్రామ ప్రజలకు విస ్తృత అవగాహన కల్పిస్తున్నామన్నారు. నోహెల్మెట్,సీటు బెల్టు ధరించక పోవడం ,అతివేగం ట్రిపుల్‌రైడింగ్,డ్రంకన్ డ్రైవింగ్ వలన కలిగే ప్రమాదాల గురించ వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ పరిదిలో పోలీసు అధికారులు,సిబ్బంది రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా వ్యాప్తంగా నో యాక్సిడెంట్ డే డ్రైవ్ చెపట్టడం జరుతుందన్నారు.ముఖ్యమైన కూడళ్ళలో,బ్లాక్ స్పాట్స్,యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాల వద్ద,జాతీయ రహాదారుల పై ప్రమాద సంకేత బోర్డులు,రేడియం స్టిక్కర్లు అతికించి ఇసుకతో నింపిన డ్రమ్స్‌లను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు.

# మండల న్యాయ సేవ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆవిర్భావ వేడుకలు

**తెనాలి, నవంబర్ 26, ప్రభాత వార్త :** మండల న్యాయ సేవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ బాయ్స్ హైస్కూల్లో రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమావేశంలో ఫానెల్ అడ్వకేట్ కంచర్ల చంద్రశేఖర్ మాట్లాడతూ నవంబరు 26, 1949లో రాజ్యాంగం ఆమోదమైందని, అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగంగా గుర్తింపు పొందిన మన



రాజ్యాంగం 1950 జనవరి 26 నుంచి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు. 2015లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిందని, అప్పటి నుంచి నవంబర్ 26న జాతీయ న్యాయ దినోత్సవంగా కాకుండా రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. రాజ్యాంగంలోని పీఠికను విద్యార్థులందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసరావు, జగజ్జీవన్, మొహిద్దీన్,

# ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తున్న వైకాపా ప్రభుత్వం

**-నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి 'వేగేశన'**

**బాపట్ల,నవంబర్26,ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా పాలన చేస్తూ రాజ్యాంగానికి ఉన్న పవిత్రతను మంటకలిపారని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ అమోద ధినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాజా ్యంగ వ్యతిరేకంగా పరిపాలన అందిస్తున్న వైసిపి ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. ప్రజలందరికి సమాన హొక్కులు ఉండాలనే ఉదే ్దశ్యంతో బిఆర్ అంబేద్కర్ రాజా ్యంగం రచించి అమలు లోకి తెచ్చారన్నారు.నేడు వైసిపి ప్రభుత్వం అదికారంలోకి



వచ్చిన తరువాత అ రాజా ్యంగం విరుద్దంగా పాలన చేస్తూ రాజ్యాంగాన్ని అవహేలన చేస్తున్నారన్నారు. వైసిపి నాయకులకు రాజ్యాంగం అంటే గౌరవం,భయం లేదన్నారు. ప్రభుత్వ అదికారులు కూడా సిఎం నియంత పాలనకు వంతపాడుతూ రాజ్యాంగ విరుద్దంగా ప్రవరిస్తూ ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాన్ని ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు. త్యాగదనులు వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఎన్నో పోరాటాలతో దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చి ప్రజలకు స్వేచ్ఛ వాయువులను ప్రసాదిస్తే నేడు భారత దేశం అన్ని రంగాల్లో ముందుకు దూసుకు పోతుంటే వైసిపి ప్రభుత్వ తీరు వలన మన రాష్ట్రం మాత్రం అ న్ని రంగాల్లో వెనుక పడిపోయిందన్నారు. న్యాయ వ్యవస్థ మీద దాడులకుదిగుతూ కోర్టు తీర్పులను కూడా లెక్కచేయకుండా ఎన్నిసార్లు కోర్టు మొట్టికాయలు వేసినా తమసొంత అజెండాతో పాలన సాగిస్తున్నారన్నారు. తమకు వ్యతిరేకంగా తీర్పులిస్తే జడ్జీలనుకూడా వదలకుండా వైసిపి నాయకులు వ్యక్తిగత దూషణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పమిడి భాస్కరరావు,తానికొండ దయాబాబు,మానం విజేత,పల్లం సరోజిని,. చెన్నుపాటి హైమావతి,పరీద్‌మస్తాన్,గోలపల శ్రీనివాసరావు,విన్నకోట వీరయ్యానాయుడు, పంగులూరి శ్రీనివాసరావు,కూచిపూడి శ్యామ్‌సుందర్,పరిశరమేష్‌గౌడ్,మందపాటి అంద్రేయ, వడ్లమూడి వెంకటేశ్వరరావు, అబ్రార్,ఎనుమల రాంబాబు,వలి,జీవన్,షాక,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెల 8న ఊరచెరువు వేలం పాటలు

**పొన్నూరు, నవంబర్ 26,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామంలోని ఊర చెరువు(చేపల చెరువు)కు సంబంధించి చేపలు పెంచుకొని, పట్టుకొనేందుకు రెండు సంవత్సరాల కాలపరిమితికి డిసెంబర్ 8వ తేదీన ఉదయం 11గంటలకు వేలం పాట నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి మాదల శివ భానుప్రసాద్ తెలిపారు. 23-12-2022 నుండి 22-12-2024 వరకు కాల పరిమితి అని చెప్పారు. ఈ వేలం పాటలు గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ ఆవరణలో జరుగుతుందని చెప్పారు. పాట షరతులకు లోబడి పాటలో పాల్గొనాలని కార్యనిర్వహణాధికారి కోరారు.

# రాజ్యాంగం గొప్పది...

**- ఎమ్మెల్యే శివకుమార్**

**తెనాలి, నవంబర్ 26, ప్రభాత వార్త :** రాజ్యాంగం క్రమశిక్షణ నేర్పే మంచి పుస్తకం అని తెనాలి శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్థానిక బాలాజీరావుపేట, రైల్వే స్టేషన్ రోడ్డు నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు, అణగారిన వర్గాలకు అధికార



దుర్వినియోగం జరిగినపుడు వారి రక్షణకు ఈ రాజ్యాంగం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. దేశంలో అన్ని రకాల వర్గాల వారు స్వేచ్ఛగా జీవించేలా రాజ్యాంగంలో చట్టాలను పొందుపర్చడం జరిగిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం నిర్మించిన అంబేద్కర్ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఏపీలో రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగంలో చెప్పిన విధంగా గ్రామ స్వరాజ్యం అమలు చేస్తున్నారన్నారు. పాఠశాలల్లో అన్ని వర్గాల వారికి సమానత్వం కల్పించడం జరిగిందని చెప్పారు. ప్రత్యేక రిజర్వేషన్లను సైతం అమలు చేయడం జరుగుతుందన్నారు. అన్ని వర్గాలను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, అక్కిదాసు కిరణ్‌కుమార్, ఆవుల కోటయ్య తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రగడ కోటయ్య వర్ధంతి

**తెనాలి, నవంబర్ 26, ప్రభాత వార్త :** చేనేత బంధువుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు, దివంగత ప్రగడ కోటయ్య 27వ వర్ధంతిని మండలంలో ప్రగడ కోటయ్య నగర్‌లో శనివారం బీసీ సంఘీయులు ఘనంగా నిర్వహించారు. కోటయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న తెనాలి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ చేనేత వర్గాల



అభివృద్ధికి ప్రగడ కోటయ్య ఎనలేని కృషి చేశారని, ఆయన పేరిట ప్రగడ కోటయ్య కాలనీలు నిర్మాణం అయ్యాయని, ఆయన వర్ధంతి జయంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. అలాగే తెనాలి శాసన సభ్యులు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెనాలి ట్యాంక్‌బండపై ప్రగడ కోటయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమానికి బిసి నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వరరావు, కొడాలి శ్రీనివాసరావు, దామర్ల సుబ్బారావు, వేణుగోపాల్, శ్రీనివాసరావు, కాజా బాలాజీ, జొన్నాదుల శివరామకృష్ణ, జొన్నాదుల సాయి, మణికంఠ, జొన్నాదుల గోపి, బిట్రా శేషు, జొన్నాదుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురం జగనన్న కాలనీ గృహ నిర్మాణాలను వేగ వంతం చేయాలి

**తెనాలి, నవంబర్ 26, ప్రభాత వార్త :** శిరిపురంలో జగనన్న కాలనీ లే అవుట్లను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అధికారులతో కలసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాలను వేగ వంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అధికారులు ఎప్పటి కపుడు లబ్ధిదారులకు అందుబాటులో ఉండి గృహ



నిర్మాణానికి అవసరమైన సామాగ్రిని అందుబాటులో ఉంచి తగు సూచనలు సలహాలతో లబ్ధిదారులకు అవగాహన పెంచి పూర్తి చేయించాలని కోరారు. ఆయన వెంట తహశీల్దార్ కె.రవిబాబు, మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**తెనాలి, నవంబర్ 26, ప్రభాత వార్త :** సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డివిజనల్ పరిపాలనాధికారి వెంకటేశ్వర్లు రాజ్యాంగ ప్రధాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత



రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగమని, ఇది తయారవ్వటానికి 2సంవత్సరాల 11నెలల 18రోజులు పట్టిందన్నారు. 1949నవంబరు 26న అమలుకు వచ్చి, రెండు నెలల తర్వాత 26=1=1950లో ఆచరణలోకి వచ్చిందన్నారు. ప్రతి పౌరునికి సమాన హక్కులు, ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛ, మత స్వేచ్ఛ, విద్య హక్కులు కల్పించారని వీటికి భంగం కల్గించకుండా న్యాయస్థానాలు కాపాడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో జగనన్న శాశ్వత భూహక్కు సర్వే సమీక్ష

**నకరికల్లు, నవంబర్ 26 (ప్రభాతవార్త) :** మండలంలోని గ్రామ సర్వేయర్లతో సమీక్షా సమావేశాన్ని తహశీల్దార్ సురేష్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీమలమర్రి గ్రామానికి సంబంధించి సర్వే ఆఫ్ ఇండియా వారి ద్వారా ఓఆర్ఐ షీట్లు మండలానికి వచ్చాయన్నారు. సోమవారం నుండి పూర్తిస్థాయిలో వ్యవసాయ భూములకు రీ సర్వే ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. రైతులు భూ యాజమాన్య హక్కు పత్రాలతో సర్వే జరిగే ప్రాంతాలలో అధికారులకు అందజేయాలని తహశీల్దార్ సురేష్ కోరారు.



# జగనన్న గోరుముద్ద కార్యక్రమం పరిశీలన

**నకరికల్లు, నవంబర్ 26 (ప్రభాతవార్త) :** జగనన్న గోరుముద్ద పథకాన్ని శనివారం మండల వైకాపా కన్వీనర్ భవనం రాఘవరెడ్డి పరిశీలించారు. మండల కేంద్రమైన నకరికల్లులోని శ్రీ వంగా వెంకటరెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మెనూ ను వారు పరిశీలించారు. అదే విధంగా గోరుముద్ద పథకంలో విద్యార్థుల కు పూర్తిస్థాయిలో నాణ్యమైన ఆహారం అందుతుందా లేదా అని వారు పరిశీలించారు. వారం రోజుల్లో ప్రతి రోజు ఇచ్చే ఆహార మెనూను వారు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవనం రాఘవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. జగనన్న గోరుముద్దలో మంచి పౌష్టికాహారం ఉంటుందని తెలిపారు. అదే విధంగా గోరుముద్ద వంట కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు భవనం రాఘవరెడ్డి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బైరెడ్డి ధనలక్ష్మి – వెంకటరెడ్డి, హెచ్ఎం రంగాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మెగా జాబ్‌మేళాకు 375 మంది హాజరు

**వినుకొండ, నవంబర్26,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా కార్యక్రమం శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు హాజరై ప్రసంగించారు. యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలన్నారు. 375మంది నిరుద్యోగ యువత హాజరు కాగా 103 మంది ఎంపికయ్యారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ బాలునాయక్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ షేక్ బాజిబాబు, డిఎల్డిఓ వెంకటరెడ్డి, వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# 'మక్కెన' మనుమరాలు శ్రీ ప్రవీర పుట్టినరోజు వేడుక

**వినుకొండ, నవంబర్26,ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు మనుమరాలు శ్రీ ప్రవీర ప్రథమ పుట్టిన రోజు వేడుకలను స్థానిక వెల్లటూరు రోడ్డులోని గుమ్మడి వృద్ధాశ్రమంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మక్కెన అల్లుడు సుహృద్, కుమారుడు డాక్టర్ మణిశంకర్ ఆశ్రమం లోని వృద్ధులకు అన్నదానం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే నిర్మలా స్కూల్, విఠంరాజుపల్లి బధిరుల పాఠశాల, కోటప్పనగర్ గ్రామంలోని పాఠశాలల విద్యార్థులకు, కాశీనాయన ఆశ్రమంలోని వృద్ధులకు భోజనం ఏర్పాటు చేసి స్వీట్లు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ అన్నార్తుల ఆకలి తీర్చటంలో ఎంతో ఆనందం ఉందని వృద్ధుల ఆశీస్సులు దేవుని ఆశీస్సులుగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మక్కెన యువసేన సభ్యులు, సంస్థ నిర్వాహకులు, గుమ్మడి, వృద్ధులు పాల్గొన్నారు.



# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**వినుకొండ, నవంబర్26,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రైల్వేస్టేషన్ వద్ద గల గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు రాజ్యాంగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. పౌర హక్కులు, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, శాసన, కార్యనిర్వాహక, న్యాయశాఖల సమన్వయం గురించి ప్లకార్డులు, చిత్రాలతో కోర్టు ప్రాంగణం, తహశీల్దార్ కార్యాలయం, పోలీసుస్టేషన్ వద్ద ప్రదర్శన నిర్వహించారు. సీఐ అశోక్‌బాబు, ఎస్ఐ రాజ్యలక్ష్మీల ఆధ్వర్యంలో బాలికలకు ఆయుధాలపై అవగాహన కల్పించారు. అలాగే నడిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకలు జరిగాయి. మానవహక్కుల సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దులం మునిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రాజ్యాంగ విశేషాలు తెలియజేశారు. క్విజ్, చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



# 'విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి'

**యడ్లపాడు, నవంబర్ 26, ప్రభాతవార్త :** విద్యార్థులు ఎవరికి వారు స్వంతంగా ప్రాజెక్టులను తయారుచేసి వాటిగురించి వివరించటం జరిగిందని, అయితే ప్రాజెక్టుకు సంబంధించిన విషయ పరిజ్ఞానాన్ని లోతుగా సేకరించి, ప్రాజెక్టు కు సంబంధించి ఎటువంటి సందేహాలను నివృత్తిచేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి అబ్బరాజు శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు. యడ్లపాడు గ్రామలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ లెవల్ సైన్స్ ఫెయిర్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని శివపార్వతి వివరిస్తూ పాఠశాల స్థాయిలో జరిగిన ఈ సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని దాదాపు 30రకాల నమూనాలను ప్రదర్శించటం జరిగిందన్నారు. కార్యక్రమాన్ని లూథరన్ ఉన్నత పాఠశాల హెచ్ఎమ్ పద్మలత సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**యడ్లపాడు, నవంబర్ 26, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలని మండల ప్రాథమిక వైద్యులు గోపీనాయక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామ సచివాలయం వద్ద శనివారం ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ రెండవ విడత కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ ఈ కార్యక్రమంలో గ్రామీణులకు 14రకాల వ్యాధినిర్ధారణ పరీక్షలు నిర్వహించి అక్కడికక్కడే వాటికి సంబంధించిన 68రకాల మందులను గ్రామ ప్రజలకు అందజేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపు వైదు ్యలు సాయికృష్ణ రోగులకు పరీక్షలు నిర్వహించారు. మొత్తం 55మంది ఓపిలో పాల్గొన్నారని, వీరికి ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌బిఎస్ఎస్ గంగానమ్మ, కోటేశ్వరరావు, ప్రియాంక, జోష్‌మేరీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**చిలకలూరిపేట, నవంబర్25, ప్రభాతవార్త:** పట్టణంలోని వైసిపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ముఖ్యమంత్రి సహాయనిధిద్వారా శనివారం 24లక్షల 24వేల రూపాయిల సియం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీచేశారు. వేలూరుకి చెందిన చవిటిపల్లి మహేష్‌కు రూ ఒక లక్ష యాభైవేలు, ఎడ్లపాడుమండం తుర్లపాడు గ్రామానికి చెందిన పావులూరి అరుణకుమారికి ఒక లక్ష నలభైవేల రూపాయిలు, పట్టణానికి చెందిన అనంతవరం పూర్ణచంద్రరావుకు ఒక లక్షరూపాయిలు, పండరీపురంకు చెందిన గంగినేని అంజమ్మకు ఒక లక్ష ముప్పదివేలు, బోయపాలెం గ్రామానికి చెందిన షేక్ కరిమున్‌కు ఒక లక్ష పదివేల రూపాయిలు, నాదెండ్ల మండలం నాదెండ్ల గ్రామానికి చెందిన బత్తిన సీతమ్మకు ఒక లక్ష పదివేలు, తూబాడు గ్రామానికి చెందిన వంకమల్లు లక్ష్మీకి ఒక లక్ష రూపాయిలు పంపిణీ చేశారు.



# వైకాపా నుంచి 'జనసేన'లోకి చేరిక

**చిలకలూరిపేటవటౌన్, నవంబర్26, ప్రభాతవార్త:** పట్టణంలోని 1,4 వార్డులకు చెందిన వైసిపికి చెందిన కార్యకర్తలు జనసేన పార్టీలోకి చేరారు. శనివారం పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ వారికి జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ మాట్లాడుతూ జనసేన పార్టీలోకి రావటానికి అనేకమంది ఎదురుచూస్తున్నారని, ఈ రాష్ట్రంలో అవినీతి మచ్చలేని నాయకుడు పవన్‌కళ్యాణ్ మాత్రమేనని అన్నారు. ఒక్క ఛాన్స్ అని మోసపూరిత హామీలతో ఎన్నికలలో ఓట్లు వేయించుకొని అధికారంలోకి రాగానే హామీలు నెరవేర్చకపోగా ప్రజలను వైయస్‌ఆర్‌సిపి అనేక రకాల ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. పార్టీలోకి చేరినవారిలో బత్తినేని రమేష్‌బాబు, అంకమ్మరావు, అచ్చి వెంకటేష్, అచ్చి గోపి, అడపా నాగరాజు, వీరాంజనేయు లు,అచ్చి అంకమ్మ రావు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్‌సెల్ రామాంచనేయులు, పట్టణ నాయకులు లీలాకిషోర్, జానీభాష వెంకటస్వామి, శంకర్, రామా రావు, పసుపులేటి సాయి, గౌస్, జనసేన పార్టీ వీరమహిళ కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ ఆమోద దినోత్సవం

**నాదెండ్ల, నవంబర్25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్ల యంపిడిఒ కార్యాలయంలో శనివారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యంపిడిఒ జాకీర్‌హుస్సేన్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలలోకెల్లా గొప్ప రాజ్యాంగమని బిన్నమతాల, కులాల వ్యక్తులు కలిసి జీవించేందుకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, ఎంఈఒ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పెరుమాళ్ళపల్లిలో 'గడప-గడపకు మన ప్రభుత్వం'

**-పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు**

**వినుకొండ, నవంబర్26, ప్రభాతవార్త:** మండలంలోని తిమ్మాయిపాలెం గ్రామ సచివాలయ పరిధిలోని పెరుమాళ్లపల్లి గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా వివిధ పథకాల రూపేనా అందించిన వివరాలను లబ్ధిదారులకు తెలియజేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామంలోని అనేక సమస్యలు పరిష్కరించామని మున్ముందు మరింత అభివృద్ధి చేస్తామన్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్న టీడీపీ బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి వెంకటరామిరెడ్డి, జెడ్పిటిసి రాజా, మండల వైకాపా కన్వీనర్ చెన్నయ్య, వినుకొండ సొసైటీ ప్రెసిడెంట్ నాసర్‌రెడ్డి, సీనియర్ నాయకులు రామతులసిరెడ్డి, సర్పంచ్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగావైకాపా పాలన

**వినుకొండ, నవంబర్26, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా చేసుకొని సుపరిపాలన చేస్తున్నారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. శనివారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక నర్సరావుపేట రోడ్డులోని బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ నేడు ప్రపంచ రాజ్యాంగాలన్నింటిల్లో భారత రాజ్యాంగం మేటిగా పరిడవిల్లుతుందంటే దాని వెనుక రాజ్యాంగ నిర్మాత బీ.ఆర్ అంబేద్కర్ వంటి మహామేధావుల కృషి ఎంతో ఉందని కొనియాడారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని అందుకు గుర్తుగా ప్రతి ఏటా రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందించాలన్న రాజ్యాంగ స్ఫూర్తితో వైకాపా ప్రభుత్వం పని చేస్తూ కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వైకాపా అరాచక పాలనతో ప్రజాసామ్య వ్యవస్థలు నిర్వీర్యం

**- పల్నాడుజిల్లా తెదేపా అధ్యక్షుడు జివి విమర్శ**

**వినుకొండ, నవంబర్26, ప్రభాతవార్త:** అరాచక పాలనతో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ వ్యవస్థలను వైకాపా నిర్వీర్యం చేస్తుందని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు స్థానిక ఆర్టిసి డిపో సెంటర్‌లోని భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద తెదేపా నల్ల జెండాలతో భారీ నిరసన కార్యక్రమం శనివారం నిర్వహించింది. పట్టణ తెదేపా అధ్యక్షులు పి.వి సురేషబాబు అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమానికి కార్యకర్తలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో తరలిరాగా ముఖ్య అతిథిగా జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జీ.వీ మీడియాతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో ప్రజల హక్కులు హరించారన్నారు. నిత్యం దళితులు, మైనార్టీలు, బడుగు, బలహీన వర్గాలపై దాడులు పెచ్చుమీరాయన్నారు. ప్రజా సమస్యలను ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయించడం, బెదిరింపులు చేయడం వంటి చర్యలతో వైకాపా ఆటవిక పాలన చేస్తుందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తి భిన్నంగా వైకాపా దుష్ట పాలన కొనసాగుతుందని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా తెదేపా అధినేత చంద్రబాబునాయుడు పోరాడుతున్నారని చెప్పారు. రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించే నైతిక హక్కు వైకాపాకు లేదన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు సౌదాగర్ జానీబాషా, గన్నమనేని వెంకయ్య, పల్లమీసాల దాసయ్య, పెమ్మసాని నాగేశ్వరరావు, రోడ్డా వీరాంజనేయరెడ్డి, గడిపూడి విశ్వనాథం, దాసరి కోటేశ్వరరావు, బచ్చు అంజిరెడ్డి, గోరంట్ల హనుమంతరావు, మీసాల మురళీకృష్ణయాదవ్, కర్ణాటి వెంకటరెడ్డి, సోమేపల్లి బ్రహ్మయ్య, సోమేపల్లి శ్రీనివాసరావు, పువ్వాడ కృష్ణ, బత్తుల గోవిందరాజులు, నర్రా కిషోర్, ప్రశాంత్, కాశి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం

**చిలకలూరిపేట, నవంబర్26, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలను పలు రాజకీయపార్టీలు, స్వచ్చందసేవాసంస్థలు, విద్యాసంస్థలుఘనంగా నిర్వహించాయి.

పలు పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. విద్యాసంస్థలలో అంబేద్కర్ చి త్రపటాలకు పూలమాలవేసి నివాళులతో పాటు విధ్యార్థులచే రాజ్యాంగ పీఠికను చదివించారు.

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నేతలు మరియు విభిన్న ప్రతిభావంతుల ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి నరసరావుపేట సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహనికి నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశప్రజల గౌరవానికి, బారత ఐక్యతకు హామీ ఇచ్చిందని, భారత్‌వంటి బిన్నత్వానికి అలవాలమైన దేశంలో రాజ్యాం గ సూత్రాలను మనం చురుగ్గా ప్రజలకు చేర్చాల్సిన అవసరం ఉందని నాయకులు అన్నారు. రాజ్యాంగానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందించిన సేవలు విలువై నవని, ఏకాభిప్రాయం ద్వారానే ప్రజాస్వామ్యం శక్తివంతం అవుతుందని ఉద్ఘాటించారు. అనంతరం జగన్‌మోహన్‌రెడ్డి రాజ్యాంగ వ్యతిరేక పాలనకు నిరసనగా అంబేద కర్ విగ్రహ నికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి షేక్ కరిముల్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నా ముఖ్యమంత్రి కనీస స్పందన లేదని విమర్శించారు. ఐదురూపాయిలకే అన్నం పెట్టే అన్నా క్యాంటిన్ తీసివేయటం అన్యాయమన్నారు. మద్యపాన నిషేదం చేస్తానన్న ముఖ్యమంత్రి ఇంతవరకూ మద్యపాన నిషేదాన్ని అమలుచేయలేదని విమర్శించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ముఖ్య నాయకులు, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కోశాధికారి కొలిశెట్టి వెంకటేశ్వరరావు, పల్నాడు జిల్లా అధ్యక్షులువేముల బాలరాజు, చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ప్రదాన కార్యదర్శి సత్తెనపల్లి చిన్న అప్పయ్య, యన్ నాగరాజు, శ్రీనివాసరెడ్డి తదితరులుపాల్గొన్నారు.

వైసిపి పార్టీ ఆధ్వర్యంలో నరసరావుపేట సెంటర్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో శనివారం రాజ్యాంగ ఆమోద దినోత్సవం పురస్కరించుకొని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలోనే గొప్పరాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతదేశం గర్వించదగిన ప్రపంచ మేధాని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్‌ఆర్‌సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి యం రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశమైన భారతదేశం 75 సంవత్సరాల తరువాత కూడా ఒక క్రమపద్దతిలో ముందుకు సాగుతుందంటే కారణం ముందుచూపుతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమేనని అన్నారు. అదేవిదంగా రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శులుగా నియమితులైన నియోజకవర్గానికి చెందిన గోవిందు శంకర్ శ్రీనివాస్‌ను, ఉప్పుటూరి అనిల్‌కుమార్‌ను, త్వరలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయబోతున్న మొండితోక ప్రసన్న, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దుమాల ప్రసన్నాంజనేయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పులుగుజ్జు చంద్ర, జాష్టి నాగాంజనేయులు, నటరాజ్ వెంకటేష్, చేరెడ్డి శ్రీరామరెడ్డి, పట్టణ మహిళ అధ్యక్షురాలు షేక్ కరిమూన్, షేక్ భాష, వడ్డేపల్లి కృష్ణ, మర్రి భాస్కరరావు, సుందర బాబు, స్వప్నకుమార్, నాగేశ్వరరావు, రామారావు, షబ్బీర్, అల్లం సుబ్బారావు, యర్రం బాల సాంబయ్య, షేక్ షరీఫ్, పి లక్ష్మయ్య, భాస్కరరెడ్డి, ఎప్పాల అంజిరెడ్డి, ఇంటూరి భవాని వెంకటేష్, శిరమా కళ్యాణ్, కోవూరు రాజా, షేక్ ఉమర్‌ఆలి, జిల్లిబోయిన అమర్, పి రాజు, ఈశ్వర్, నాదెండ్ల శంకరరావు, మాచవరపు కొండలు, షేక్ మహ్మద్ రఫీ, నాసర్‌వలి, సుభాని, పి ఆదినారాయణ, పి ఏసుదాసు తదితర కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

సామాజిన సమరసత వేదిక, జాతీయ సంచార జాతు అభివృద్ధి మండలి, ఎస్సీ, ఎస్టీ హక్కుల సంక్షేమవేదిక వారి సంయుక్త ఆధ్వర్యంలో రాజ్యాంగదినోత్సవం పురస్కరించుకొని శనివారం పట్టణంలోని గాంధీపార్క్ వద్దనున్న డాక్టర్ బిఆర్ అంబేద కర్ విగ్రహనికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేదిక నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రూపకల్పన చేయటంలో డాక్టర్ బిఆర్ అంబేద కర్ పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సామాజిన సమరసత వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షుడు అడపా రవిబాబు, ప్రతినిధులు మేకపోతుల శంకర్, తవ్వా సుధాకర్, దేవరకొండ నాగేశ్వర రావు, దుర్గా ప్రసాద్, ఎ శ్రీనివాసు, షేక్ కాలేషావలి, రాష్ట్రయ స్వయంసేవక సంఘం నాయకులు సిహెచ్ సీతారామాంజనేయులు, అన్నం రామకోటేశ్వర రావు, బచ్చు వెంకటముత్యం, దాసరి రవిశంకర్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

డాక్టర్ మరిచెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో రాజ్యాంగదినోత్సవం సందర్బంగా మందుగా ఉపాధ్యాయులు డాక్టర్ బిఆర్ అంబేద కర్ చి త్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులచే రాజ్యాంగపీఠిక చెప్పించారు. రాజ్యాంగ ఆవశ్యకత గురించి, ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణ గురించి, విధివిధానాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఏ నీలిమ, బోయపాలెం డైట్ విద్యార్థులు, పాఠశాల పేరెంట్స్ కమిటి సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలోని బోపూడి గ్రామంలో శ్రీ పూసల సుబ్బయ్య, గుంటు వెంకటప్పయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం సందర్బంగా విద్యార్థులచే రాజ్యాంగ పీఠిక చదివించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీచేశారు. ఈ









కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి వెంకటేశ్వర్లు, సోషల్ ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, సుబ్బారావు, నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరావు, రాఘవులు, హేమలత, రేణుకాదేవి, నాగమణి మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధమాకా నుంచి డు డు. సాంగ్



మాస్ మహారాజా రవితేజ, కమర్షియల్ మేకర్ త్రినాధరావు నక్కి, మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా.. రవితేజ సరసన టాలీవుడ్ భామ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని టిజీ విశ్వప్రసాద్ భారీగా నిర్మిస్తు న్నారు.. ఇప్పటికే విడుదలైన ధామా కా పాటలు, టీజర్ అద్భుతమైన రెస్పాన్స్‌తో సినిమాపై భారీ అంచనాలు పెంచాయి.. ధమాకా నుంచి విడుదలైన డు డు సాంగ్ ప్రోమో పాటపై అంచనాలు పెంచింది. శనివారం పూర్తి పాటను విడుదల చేశారు. బీమ్స్ సిసి రోలియో ఈ పాటను మాస్ మహారాజా రవితేజ ఫ్యాన్స్‌కు కిక్ ఇచ్చే ఎక్స్‌ట్రార్డినరీ మాస్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. ఈపాటలో రవితేజ స్టైలిష్ డ్యాన్స్ మూమెంట్, స్వాగ్ మైండ్ బ్లోయింగ్‌గా ఉన్నాయి.. రామ జోగయ్యశాస్త్రి సాహిత్యం ఈచిత్రంలో రవితేజ పవర్‌ఫుల్ రోల్‌ని తెలియ జేస్తోంది.. ఈ పాటను పృధ్వీ చంద్ర ఫెంటాస్టిక్‌గా అలపిం చారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అండ్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్లపై రూపొందుతోంది.. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహ రిస్తున్నారు. డిసెంబర్ 23న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# ‘ఎపి04 రామాపురం’ ట్రైలర్ విడుదల

ఆర్‌ఆర్ క్రియేటివ్ క్రియేషన్స్ పతాకంపై ఎస్‌వి శివరెడ్డి సమర్పణలో రామ్‌జాక్కల, అకిల ఆకర్షణ, సిఎన్‌రాజ్, సునీల్ మల్లెం, నటీనటులుగా హేమ రెడ్డి దర్శకత్వంలో రామ్‌రెడ్డి అంధూరి నిర్మించిన చిత్రం ఎపి04 రామాపురం.. ఈసినిమా టైటిల్, మోషన్ పోస్టర్లను ప్రముఖ సినీ, రాజకీయ నాయకులు ఆవిష్కరించారు.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను ప్రసాద్ ల్యాబ్స్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిగ్‌బాస్ ఫేం సోహెల్, జెస్సీ లతపాటునటుడు పృధ్వీ పాల్గొన్నారు. నిర్మాత



మాట్లాడుతూ, చిన్నసినిమా పెద్ద సినిమా అని కాకుండా మా సినిమాను ఎంకరేజ్ చేయటానికి వచ్చిన అందరికీ థాంక్స్ అన్నారు. మాకున్న చిన్న బడ్జెట్‌లో ఈసినిమాను చేశామని, ఇంకొంచెం ఎక్కువ డబ్బులు ఉటే ఇంకా మంచి సినిమా తీసేవాళ్లమన్నారు.. మా సినిమాను ఆదరిస్తారని కోరుకుంటు న్నట్టు తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ, 19 ఏళ్ల అపుడు సినిమా రాయటం స్టార్ట్‌చేశానని, 23 ఏళ్లకు డైరెక్షన్ చేశానన్నారు. సినిమా ఇండస్ట్రీలో సపోర్ట్ ఉండదని అంటారని, కానీ నా సినిమా కోసం ఇంతమంది వచ్చి ఎంకరేజ్ చేశారని అందుకు చాలా పెద్ద థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో బిగ్‌బాస్ ఫేం సోహెల్, నటుడు పృధ్వీరాజ్, బిగ్‌బాస్ జెస్సి, హీరో నందు తదితరులు మాట్లాడారు.

# వచ్చేనెల్లో రాబోతున్న ‘పంచతంత్రం’

డాక్టర్ బ్రహ్మానందం, స్వాతిరెడ్డి , సముద్రఖని రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్, నరేష్ అగస్త్య, దివ్య ద్రిష్టి ,వికాస్‌ముప్పల తదితరులు నటిస్తున్న యాంథాలజీ పంచతంత్రం.. టికెట్ ఫ్యాక్టరీ ఒరిజినల్స్ పతాకాపలై అఖిలేష్ వర్ధన్, సృజన్ యరబోలు నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి హర్ష పులిపాలక దర్శకత్వం వహిస్తున్నారు..




డిసెంబర్ 9న ఈచిత్రం గ్రాండ్‌గా రిలీజ్‌కానుంది.. శనివారం ఈసినిమాట్రైలర్‌ను స్టార్ హీరో యిన్ రష్మిక మందన్న విడుదల చేసి యూనిట్‌కు అభిందనలు తెలిపారు. పంచతంత్రం ట్రైలర్ ను గమనిస్తే.. ఇది 5 జ ంటలకు సంబం ధించిన కథ అని అర్ధమవుతుంది. డాక్టర్ బ్రహ్మానం దం ఈ అయిదు కథలకు పంచేంద్రియాలు అనే పేరుపెట్టి తన కోణంలో స్టార్ట్‌చేస్తారని ట్రైలర్‌ను చూస్తే తెలుస్తోంది.. జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఉంటాయి.. సంతోషాలే కాదు, బాధలు కూడ వస్తుం టాయి.. అలా వచ్చినపుడు మనం వాటిని ఎలా స్వీకరించాం.. మన పనులను ఎంత బాధ్యతగా పూర్తిచేస్తూ ముందుకెళ్లామనేది కథాంశం అని క్లియర్‌గా తెలుస్తుంది.. సినిమాలో మనకు కన్పించబోయే అయిదు జంటలకు ఒక్కో కథ.. ఒక్కోరకమైన ప్రయాణం.. అవన్నీ ఎలాంటి ముగింపుతో ఎండ్ అయ్యాయనే పంచతంత్రం సినిమా ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్‌గా హార్ట్ టచింగ్ ఎమోషన్స్‌తో ముందుకు సాగుతుంది.. ప్రతి కథలో మన చుట్టూ ఉన్న సమాజాన్ని అందులో వ్యక్తుల వ్యక్తిత్వాలను దర్శకుడు హర్ష ఎంతో అర్ధవంతంగా ముందుకు తీసుకెళ్లినట్టు తెలుస్తోంది.. ఇలాంటి ఫీల్‌గుడ్ యాంథాలజీని దర్శకుడు ఎలా ట్రీట్ చేశారనే ఎగ్జయిట్ మెంట్ కూడ కలుగుతుంది..విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది.



న్యూ ఫొటోలుక్ అనూ ఇమ్మాన్యుయేల్

# లవ్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా ‘నేనెవరు’



కౌశల్ క్రియేషన్స్ పతాకంపై భీమి నేని శివప్రసాద్, తన్నీరు రాంబాబు సంయుక్తంగా నిర్మి స్తున్న చిత్రం నేనెవరు.. యువ ప్రతిభాశాలి నిర్ణయ్ పల్నాటి దర్శకత్వంలో లవ్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈచిత్రంరూ పొందుతోంది..
ఈచిత్రానికి పూనమ్ చంద్, కుమావత్, కిరణ్‌కుమార్ మోటూరి సహనిర్మాతలు. ప్రముఖ ఎడిటర్ దివంగత కోలా భాస్కర్ తనయుడు కోలా బాలకృష్ణ హీోగా, సాక్షిచౌదరి హీరోయిన్‌గా నటిస్తు న్నారు. తనిష్క్ రాజన్, గీత్ షా,భాహుబలి ప్రభాకర్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తు న్నారు. రాధ గోపీ తనయుడు ఆర్‌జి సారధి ఈచిత్రం ద్వారా సంగీత దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. అన్ని కార్య క్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం డిసెంబర్ 2న ప్రేక్షకుల ముందు కు రాబోతోది. ఇటీవల విడు దలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చిది.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. లవ్, సస్పెన్స్ అండ్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందింది.. ఈచిత్రం కచ్చతంగా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి పంచుతుందని దర్శకుడు నిర్ణయ్ పల్నాటి తెలిపారు.. హీరో కోలా బాలకృష్ణ, దర్శకుడు నిర్ణయ్, సంగీత దర్శకుడు ఆర్‌జి సారధిలకుచాలా మంచి పేరు తెసు_ందని నిర్మాతలు భీమినేని శివప్రసాద్, తన్నీరు రాంబాబు పేర్కొన్నారు. ఈచిత్రంలోరాజా రవీంద్ర, దిల్ రమేష్, డిఎస్ రావు, తాగుబోతు రమేష్, వేణు, సుదర్శన్‌రెడ్డి, నీరజ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.



**హీరో విష్ణు విశాల్ హీరోగా చెల్ల అయ్యావు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫ్యామిలీ, స్పోర్ట్స్ డ్రామా ‘మట్టికుస్తీ’.. ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్.. ఆర్‌టి టీమ్ వర్క్స్ , విష్ణువిశాల్ స్టూడియోస్ బ్యానర్లపై మాస్ మహారాజా రవితేజతో కలిసి విష్ణు విశాల్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.. ఈ నేపథ్యంలో హీరో విష్ణు విశాల్ మీడియాతో మాట్లాడారు.**

# మాస్ కమర్షియల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్: హీరో విష్ణు విశాల్

**‘మట్టి కుస్తీ’ గురించి చెప్పండి?**

మట్టి కుస్తీ భార్యభర్తల ప్రేమకథ.. భార్యభర్తల మధ్య జరిగే ఇగో కుస్తా కథలో కుస్తీ స్పోర్ట్స్ కూడ భాగంగా ఉంటుంది.. కేరళలో మట్టికుస్తీ అనే స్పోర్ట్ ఉంది. ఇందులో హీరోయిన్ కేరళ అమ్మాయి.. అలా ఈచిత్రానికి మట్టికుస్తా. అనే పేరుపెట్టాం.. పెళ్లి తర్వాత భార్యభర్తలకు కొన్ని అంచనాలు ఉంటాయి.. ఆ ంచాలను అందుకోలేనపుడు ఇగోలు మొదలవుతాయి.. మట్టికుస్తీ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీఎంటర్‌టైనర్. స్పోర్ట్స్ కూడ లైట్ హార్టెడ్‌గా ఉంటుంది. సినిమాచాలా వినోదాత్మకంగా ఉంటుంది. మట్టికుస్తా నా కెరీర్‌లో మొదటి అవుట్ అండ్ అవుడ్ మాస్ కమర్షియల్ మసాలా ఫిల్మ్..

**స్పోర్ట్స్ 20 నిమిషాలే ఉంటుందా?**

ఇందులో చాలా సర్‌ప్రైజ్ ఎలిమెంట్స్ ఉంటాయి.. స్పోర్ట్స్ ఇరవై నిమిషాల కంటే ఎక్కువే ఉంటుంది.. ఇందులో నేను కబడ్డీ ప్లేయర్‌ని, కానీ కుస్తా ఆటకు వెళ్తాను.. అలా ఎందుకు వెళ్లాల్సి వచ్చిందో.. సినిమా చూసినపుడు ఇది చాలా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది.. మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ బలంగా ఉంటాయి.. ట్రైలర్‌లో వెయ్యి అబద్ధాలాడైనా ఒక పెళ్లి చేయమని చెప్పారు.. కానీ రెండు అబద్ధాల ఆడి ఈ పెళ్లి చేశాం.. అని డైలాగ్ ఉంటుంది.. ఈ రెండు అబద్ధాలు మీకు సినిమా చూసినపుడు తెలుస్తాయి. ఈసినిమా ట్రైలర్ కట్ చేయటం నా కెరీర్‌లో పెద్ద సవాల్‌గా అన్పించింది.. సర్‌ప్రైజ్ రివీల్ చేయకుండా కంటెంట్‌ను చెప్పటం ఒక ఛాలెంజ్.. ఫస్ట్‌ఉలక్ నుంచి ట్రైలర్ విడుదల చేయ టం వరకు చాలా జాగ్రత్తలు తీసుకున్నాం.. ఫస్ట్‌లుక్ చూస్తే ఇది స్పోర్ట్స్ మూవీ అన్పించింది.. తర్వాత ఒక్కొక్కటిగా రివీల్ చేస్తూ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచి థియేటర్‌లో చూడాలనే ఆసక్తిని కల్గించే ప్రయత్నంచేశాం..

**భార్య భర్తల నేపథ్యం అంటే హాస్యానికి కూడ అవకాశం ఉంటుంది కదా?**

మట్టికుస్తీలో కూడ చాలా కామెడీ ఉంది.. ఒక రిలేషన్‌షిప్‌లో ఉన్నపుడు కచ్చితంగా ఇగో ఉంటుంది.. అయితే ఇందులో ఆడ, మగ సమానమని చెప్పే సందేశం కూడ ఉంది.. అయితే దీన్ని ఒక సందేశంలా కాకుండా వినోదాత్మకంగా చెప్పాం.. మహిళా ప్రేక్షకులు కూడ ఈచిత్రాన్ని చాలా ఇష్టపడతారు..

**రవితేజ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

ఎఫ్‌ఐఆర్ సినిమాను తెలుగులో విడుదల చేసే సమయంలో ఒక ఫ్యామిలీ ఫ్రెండ్ ద్వారా రవితేజగారిని కలిశాను. నేను చేసే సినిమాలు రవితేజ గారికిచాలా నచ్చాయి.. ఎఫ్ఐఆర్ ట్రైలర్ ఆయనకు చాలా బాగా నచ్చింది. ఆసినిమాను ప్రజెంట్ చేశారు. ఆ సమయంలోనే తక్వాత ఏం చేస్తున్నావని అడిగారు. ఇపుడు ఈ లైన్ చెప్పాను.. అది వినగానే కచ్చితంగా విజయం సాదిస్తుందని ప్రొడ్యూస్ చేస్తా నని అన్నారు. అలా జర్నీ మొదలైంది.. రవితేజగారు నన్ను ఎంతో నమ్మారు.. 14ఏళ్లుగా తమిళ ఇండస్ట్రీలో ఉన్నాను.. ఏదైనా ఒక ప్రాజెక్టు గురించి ఎవరినైనా కలిస్తే నా బిజినెస్, మార్కెట్ గురించిమాట్లాడేవారు. కానీ రవితేజ గారు ఒక్క మీటింగ్‌లో నన్ను సంపూర్ణంగా నమ్మారు. ఆయన నమ్మకం నాకు ఎంతో కాన్ఫిడెన్స్ ఇచ్చింది.. ఆయనకి మనసులో ఎపుడూ ప్రత్యేకస్థానం ఉంటుంది.

**డ్రీమ్‌రోల్స్ ఏమైనా ఉన్నాయా?**

క్రికెటర్‌గా చేయాలని ఉంది.సూపర్‌హీరో పాత్ర చేయాలని ఉంది.

**ప్రస్తుతం తెలుగు ఇండస్ట్రీపై తమిళ ఇండస్ట్రీ దృష్టికోణం ఎలా ఉంది?**

ప్రతి ఇండస్ట్రీకి ఒ యూనిక్ నెస్ ఉంటుంది.. బాహుబలితో తెలుగు సినిమా ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.ఆర్‌ఆర్ ఆర్, పుష్ప, కేజీఎఫ్, కాంతారా, విక్రమ్, సిఎస్ 1 ఇలా అన్ని పరిశ్రమల నుంచి మంచి చిత్రాలు వస్తున్నాయి. ఇపుడు సౌత్‌లో గొప్ప వాతావరణం ఉంది. సౌత్ గురించి మాట్లాడుకోవటం చూస్తున్నాం.

**కొత్త సినిమాల గురించి?**

నా నిర్మాణంలో ఇంకా మూడు చిత్రాలు ఉన్నాయి. మోహన్‌దాస్ చిత్రం చిత్రీ కరణలోఉంది.. సత్య జ్యోతి దర్శకత్వంలో ఓ సినిమా ఉంటుంది. జనవరిలో మరోసినిమా ప్రకటన వస్తుంది. అంతే కాకుండా రజనీకాంత్‌గారి లాల్ సలాం చిత్రంలో నటిస్తున్నా.

# వరుస ప్రాజెక్టుల్లో యంగ్ హీరో



టాలీవుడ్ యంగ్ సెన్సే షన్ హీరో కిరణ్ అబ్బవరం ఇపుడు వరుస హిట్ చిత్రాలతో కెరీర్‌లో అడుగులు వేస్తున్నారు.. 2019లో ‘రాజావారు రాణిగారు’తో ఎంట్రీ ఇచ్చిన ఈ హీరో ఆ సినిమా మంచి హిట్ అందు కోవటంతో యువతను ఆకట్టుకున్నారు. 2021లో కమర్షియల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఎస్‌ఆర్ కల్యాణ మండపం బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లు రాబట్టుకుంది.కాగా ఈ ఏడాదిలో ప్రేమకథ. కమర్షియల్ సినిమా తర్వాత ఆయన కాన్సెప్ట్ బేస్డ్‌థ్రిల్లర్ సెబాస్టియన్ పిసి 524ను ప్రయత్నించారు. ఇందులో ఆయన నైట్ బ్లైండ్ పోలీసు పాత్రలో ఆకట్టుకున్నారు. ఆ తర్వాత సమ్మతమే, హిట్ అందుకుంది.. ఈచిత్రం మల్టీప్లెక్స్ ప్రేక్షకులను ఎంతగానో అలరించింది.. సెప్టెంబర్‌లో విడుదలైన నేను మీకు బాగా కావాల్సినవాడిని విడుదలైంది. మైత్రీ మూవీ మేకర్స్, గీతా ఆర్ట్స్, ఏఎం రత్నం, ఏషియన్ సినిమాస్ వంటి బ్యానర్లలతో ఆయన లైనప్‌ను పరిశీలిస్తే తెలుస్తోంది.. 2023లో ఫుల్ బిజీగా వరుస ప్రాజెక్టులను లైన్‌లో పెట్టారాయన.. కాగా వినరో భాగ్యము విష్ణుకథపై అందరి దృష్టి ఉంది. దీని తర్వాత మరో 2 సినిమాలు విడుదలకు సిద్ధమవుతున్నాయి..

# ‘ఇంటింటి రామాయణం’ టీజర్



ప్రముఖ తెలుగు ఓటిటి ‘ఆహా’కు తోడుగా ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ చేతులు కలిపింది. వీరి కాంబినేషన్‌లో రూపొందిన తెలుగు ఒరిజినల్ ఫిల్మ్ ఇంటింటి రామాయణం.. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఆహాలో డిసెంబర్ 16 నుంచి స్ట్రీమింగ్‌కానుంది.. ఈ మూవీ టీజర్‌ను తాజాగా విడుదల చేశారు.. ప్రముఖ దర్శకుడు మారుతి ఈసినిమాకు షో రన్నర్‌గా వ్యవహరించారు. టీజర్ లాంచ్ సందర్భంగా మారుతి మాట్లాడారు.. ఆహాలో ఇంతకు ముందు త్రీ రోజెస్‌ను రూపొందించిన సంగతి తెలిసిందే అన్నారు. ఆ అనుభవంతో చక్కటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఇంటింటి రామాయణంను రూపొందించినట్టు తెలిపారు. ఈ కథ మీ హృదయానికి హత్తుకోవటమే కాకుండా, మీరు ప్రేమించిన వ్యక్తుల్లో గడిపిన మధుర క్షణాలను గుర్తుకుతెస్తుందన్నారు.. నేటి రోజుల్లో మన వ్యక్తిగత జీవితాల్లోని భావోద్వేగాలను ఎమోజీల రూపంలో వ్యక్తంచేస్తున్నామని, కానీ ఆహాలో రాబోతున్న ఈ ఇంటింటి రామాయణం సినిమాను వీక్షించేటపుడు మీ ఇంటి సభ్యులకు ఫోన్‌చేసి మాట్లాడతారన్నారు.. ఒకవేళ వారు ఇతర ప్రాంతాల్లో ఉంటే వెంటనే టికెట్ బుక్ చేసుకని వెళ్లి వారిని కలుసుకుకోవాలనే కోరిక కలుగుతుందన్నారు. అంత సరళంగా అందరికీ అర్ధమయ్యేలా ఉండటమే ఈసినిమాకు ప్రధాన బలం అన్నారు.. మనం ఇది వరకు చూసిన గ్రామీణ మధ్యతరగతి జీవిత కథలను ప్రతిబింభించే సినిమాయే ఇంటింటి రామాయణం అన్నారు.. కరీంనగర్ నేపథ్యంలో సినిమా తెరకెక్కిందన్నారు. ఇప్పటికే ఆహా క్యాటలాగ్‌లో ఎన్నో విలువైన చిత్రాలున్నాయని, వాటి సరసన ఇంటింటి రామాయణం కూడ చేరనుందని అన్నారు. డిసెంబర్ 16నుంచి అందరూ వీక్షించవచ్చని అన్నారు.



# ఆస్ట్రేలియా యువతి హత్యవెనుక మిస్టరీ!

**ఆస్ట్రేలియా, నవంబరు 26:** ఆస్ట్రేలియాలో ఓ యువతిని హత్య చేసి భారత్‌కు పారిపోయిన వ్యక్తిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే. ఆ యువతిని అతడు ఎందుకు చంపాడో నాలుగేళ్ల తర్వాత కారణం వెల్లడైంది. 2018లో క్వీన్స్ లాండ్‌లో రజ్వీందర్ సింగ్ అనే భారతీయ వ్యక్తి, బీచ్‌లో టోయా కార్డింగ్లే అనే అమ్మాయిని



కడతేర్చాడు. హత్య చేసిన రెండ్రోజుల తర్వాత రజ్వీందర్ ఆస్ట్రేలియా నుంచి పరారయ్యాడు. ఆస్ట్రేలియా ప్రభుత్వం అతడిపై రూ.5.50 కోట్ల నజరానా ప్రకటించింది. అతడిని పట్టించడంలో సాయపడాలంటూ భారత కేంద్ర ప్రభుత్వాన్ని సాయం కోరింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని జిటి కర్నాల్ రోడ్డు వద్ద రజ్వీందర్ సింగ్‌ను స్పెషల్ సెల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని కోర్టులో హాజరుపర్చగా, ఐదు రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించారు. కాగా ఈ కేసు దర్యాప్తు చేస్తున్న అధికారి ఆసక్తికర సంగతులు వెల్లడించారు. రజ్వీందర్ సింగ్ ఇన్నిస్ ఫాయిల్‌లోని ఓ ఆసుపత్రిలో నర్సుగా పనిచేసేవాడు. హత్య జరిగిన రోజున రజ్వీందర్ సింగ్ భార్యతో గొడవపడి బీచ్‌కు వెళ్లాడు. ఓ ఫార్మసీ వర్కర్ అయిన టోయా అదేసమయంలో తన కుక్కతో షికారుగా బీచ్‌కు వచ్చింది. అక్కడే ఉన్న రజ్వీందర్‌ను చూసి కుక్క అరవడం మొదలుపెట్టింది. దాంతో ఆగ్రహానికి గురైన రజ్వీందర్ సింగ్, కుక్క యజమాని టోయాతో వాగ్వాదానికి దిగాడు. అనంతరం ఆవేశంతో తన వద్ద ఉన్న కత్తితో టోయాను పొడిచి చంపాడు. ఆమె మృతదేహాన్ని ఇసుకలో పూడ్చివేసి, కుక్కను అక్కడే ఓ చెట్టుకు కట్టేసి పరారయ్యాడు. అరెస్టు భయంతో ఉద్యోగం వదిలేసి, భార్య, ముగ్గురు పిల్లలను కూడా వదిలేసి భారత్‌కు పారిపోయి వచ్చాడు. అతడి అరెస్ట్ కోసం ఆస్ట్రేలియా ప్రభుత్వం ఇంటర్ పోల్‌ను అప్రమత్తం చేసింది. రజ్వీందర్ సింగ్‌ను అరెస్ట్ చేయడం కోసం ఇంటర్ పోల్ రెడ్ కార్నర్ నోటీసులు జారీచేసింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు ఈ నెల 21న అతడిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీచేసింది. రజ్వీందర్‌ను అరెస్టు చేసిన నేపథ్యంలో త్వరలోనే అతడిని క్వీన్స్ లాండ్ పోలీసులకు అప్పగించనున్నారు.

# గుజరాత్ ఎన్నికల బిజెపి మేనిఫెస్టో విడుదల

## ఆస్తుల విధ్వంసం రికవరీకి ప్రత్యేక చట్టం

## ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం



**గాంధీనగర్, నవంబరు 26:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకట్టుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. కాసేపటి క్రితం బిజెపి మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇందులో ప్రజలకు భారీ హామీలను బిజెపి గుప్పించింది. అయితే ఉచితాలకు పెద్ద పీట వేయకపోవడం గమనార్హం. అభివృద్ధే లక్ష్యంగా మేనిఫెస్టోను రూపొందించినట్లు తెలిపింది. గాంధీనగర్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, గుజరాత్ బిజెపి అధ్యక్షుడు సిఆర్ పాటిల్ మేనిఫెస్టోను విడుదల చేశారు. మేనిఫెస్టోలో : 2036లో ఒలింపిక్ గేమ్స్ నిర్వహణకు గాను గుజరాత్ ఒలింపిక్ మిషన్ ప్రారంభిస్తాం. ఉగ్రముప్పు నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు యాంటి రాడికలైజేషన్ యూనిట్ ఏర్పాటు. ఉమ్మడి పౌరస్మృతి అమలు. వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన. మహిళలకు లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు. వ్యవసాయ మార్కెటింగ్ మౌలిక వసతులకు రూ.10 వేల కోట్ల కేటాయింపు. విద్యార్థినులకు కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య. రూ.10వేల కోట్లతో రాష్ట్రంలోని 20 వేల స్కూళ్ల అభివృద్ధి. ఆయుష్మాన్ భారత్ కింద వార్షిక బీమా మొత్తం రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు. మహిళలు, వృద్ధులకు ఉచిత బస్సు ప్రయాణాలు. ఒబిసి, ఇడబ్ల్యుఎస్ విద్యార్థులకు ఆర్థిక సాయం. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసంచేసే వారిపై కఠిన చర్యలు. బాగా చదివే కాలేజి విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు. డిసెంబర్ 1,5 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 8న ఫలితాలు వెలువడనున్నాయి. గత ఎన్నికల్లో బిజెపి 99 సీట్లను గెలుచుకోగా, కాంగ్రెస్ 77 స్థానాల్లో జయకేతనం ఎగురవేసింది. అయితే ఎన్నికల అనంతరం 14 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిజెపిలో చేరారు. అలాగే సంఘ వ్యతిరేకశక్తులు చేపట్టే ప్రభుత్వ, ప్రైవేటు ఆస్థుల విధ్వంసం జరిగితే వారినుంచే నష్టం రికవరీకి ప్రత్యేక చట్టం అమలుకు తెస్తామని ప్రకటించింది.

# ప్రపంచ దేశాల్లో 64.58 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

## 66.35 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, నవంబరు 26:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు స్వల్పంగాపెరుగుతూ వస్తున్నాయి. రోజురోజుకూ చిన్న దేశాల్లో ఈ వైరస్‌పట్ల కలవరం పెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 64.57 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.35 లక్షలమందిచనిపోయారు. మరో 36,427 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.43కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 23.77 కోట్లమందికి వైరస్‌సోకి19.59 లక్షలమందిచనిపోయారు. మరో 7617 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.28 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 11.90 కోట్లకుపైగా నమోదుకాగా 15.63 లక్షలమందిచనిపోయారు. మరో 8120 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.44 కోట్లకుపైగా ఉంటే మరో 29.84 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.84 కోట్లమందికికరోనాసోకి వారిలో 14.96 లక్షలమంది చనిపోయారు. మరో 9546 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19. కోట్లకుపైబడితే మరో 69.16 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.49 కోట్లకుపైగా నమోదుకాగా 13.35 లక్షలమందిచనిపోయారు. మరో 10,160 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.31కోట్లకుపైగా ఉంటే మరో 5,36,994 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా నమోదుకాగా 2,58,073 మంది చనిపోయారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనాకేసులుంటే వారిలో 2,58,073 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,30,736 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.29 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయ్యాయి. వారిలో 22.157 మందిచనిపోయారు. రికవరీలు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,95,758 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.

## బాలివుడ్ సీనియర్ నటుడు

# విక్రమ్‌గోఖలే కన్నుమూత



**ముంబయి,నవంబరు 26:** వృద్ధతరం బాలివుడ్ నటుడు విక్రమ్‌గోఖలే కన్నుమూసారు. చలనచిత్రాలతోపాటు పలు టివిసీరియళ్లలోకూడా గోఖలే నటించారు. పూణెలో శనివారం ఆయన తుదిశ్వాస విడిచారని కుటుంబసభ్యులు తెలిపారు. 80 ఏళ్ల గోఖలే హమ్‌దిల్‌దే చుకే, సనమ్, భూభలైయా వంటి సినిమాల్లో నటనకు మంచి గుర్తింపు పొందారు. అనారోగ్యంతో ఆయన్ను పూణెలోని ప్రైవేటు ఆసుపత్రిలో కుటుంబసభ్యులు చేర్పించారు. దీనానాథ్‌మంగేష్కర్ ఆసుపత్రిలోచేరిన గోఖలే చికిత్స పొందుతూనే మృతిచెందినట్లు తేలింది. సకాలంలో చికిత్సలద్వారా ఆయన ఎంతో కోలుకున్నారు. తిరిగి మళ్లీ ఆయన ఆరోగ్యం క్షీణించి విషమపరిస్థితిలోకి వెళ్లింది. ఆసుపత్రిలోనే ఆయన తుదిశ్వాస విడిచినట్లు అటు వైద్యులు, కుటుంబసభ్యులు కూడా తెలిపారు. ఆయన అంతిమ సంస్కార క్రియలు శనివారమే వైకుంఠ్ శ్మశానవాటికలో పూర్తిచేసారు. గోఖలే అగ్నిపీత్; ఖుదాగవా చిత్రాల్లోకూడా మంచి పాత్రలు పోషించారు. 2010లో ఉత్తమ నటుడి అవార్డుకూడా సాధించారు. ఘర్ ఆజా పర్దేశి, అల్పివిరామ్, జానా నదిలసే దూర్,సంజీవిని, ఇంద్రధనుష్ వంటి సీరియళ్లలో మంచి పాత్రలుపోషించారు. చంద్రకాంత్‌గోఖలే కుమారుడయిన గోఖలే ముందు మరాఠి సినిమాలతోనే కెరీర్‌ప్రారంభించారు. అఘాత్ సినిమా ఆయన దర్శకత్వంలోనే వచ్చింది. ఆయన చివరిగా అభిమన్యుదాసాని, శిల్పాశెట్టిలు నటించిన నికమ్మ చిత్రం.

# మహిళలపై రామ్‌దేవ్‌బాబా వివాదాస్పద వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,నవంబరు 26:** యోగా గువురురామ్‌దేవ్‌బాబా చేస్తున్న వ్యాఖ్యలు అనేకసార్లు వివాదాస్పదం అవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన మహిళల దుస్తులపై వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. దాంతో ఆయన మరోసారి వివాదాలు కొనితెచ్చుకున్నట్లయింది మహిళలు ఎటువంటి దుస్తులుధరించకపోయినా బాగుంటారని బాబా అన్నారు. పతంజలి యోగపీఠ్ ఆధ్వర్యంలో థానేలో నిర్వహించిన యోగా సైన్స్ శిబిరం, మహిళల సమావేశంలో బాబా ప్రసంగించారు. మహిళలు చీరెల్లో అందంగా కనిపిస్తారు. సల్వార్‌సూట్‌లలోకూడా అందంగా కనిపిస్తారు. నాకళ్లకు అయితే వాళ్లు దుస్తులు ధరించకున్నా బాగుంటారని అన్నారు. యోగా క్లాసుకు వస్తున్న మహిళలనుద్దేశిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలుచేసారు. కొద్దిరోజులుగా మహారాష్ట్రలో మహిళలపై వివాదాస్పద వ్యాఖ్యలపై దుమారం చెలరేగేఉతోంది. ఇదేసందర్భంలో యోగా గురు చేసిన వ్యాఖ్యలు మరోసారి కలకలం సృష్టించాయి. పైగా రామ్‌దేవ్ వ్యాఖ్యల సమయంలో మహారాష్ట్ర డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ భార్య అమృతా ఫడ్నవిస్; సిఎం ఏక్‌నాథ్‌షిండే కుమారుడు శ్రీకాంత్ షిండేకూడా ఉన్నారు. వీరి సమక్షంలోనే ఆయన ఈ ప్రకటనచేసారు. రామ్‌దేవ్ వ్యాఖ్యలను మహారాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సచిన్ సావంత్ తీవ్రంగా వ్యతిరేకించారు. రామ్‌దేవ్ అసలు రంగు బయటపడిందన్నారు. మహిళలకు ఆయన ఇచ్చే గౌరవం ఎలాంటిదో అర్థమయిందని ఆయన విమర్శించారు.

# బెంగాల్ సిఎం మమతకు గ్జేవియర్స్ వర్సిటీ గౌరవ డాక్టరేట్

**కోల్‌కత్తా, నవంబరు 26:** పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రికి కోల్‌కత్తాలోని సెయింట్ గ్జేవియర్స్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ప్రధానంచేస్తోంది. రాష్ట్రంలో ఉన్నత విద్యకు ఆమె అందించిన సేవలు, కృషికి నిదర్శనంగా



ఆమెకు గౌరవ డాక్టరేట్ ఇస్తున్నట్లు ప్రకటించింది. వైస్‌ఛాన్సలర్ ఫాదర్ ఫెలిక్స్‌రాజ్ మాట్లాడుతూ తమ యూనివర్సిటీ పంపించిన ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి కార్యాలయం ఆమోదం తెలిపిందని వచ్చే ఏడాది ఫిబ్రవరి ఆరవ తేదీ జరిగే సంస్థ స్నాతకోత్సవంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి గౌరవ డాక్టరేట్ ప్రధానంచేయనున్నట్లు తెలిపారు. ఆమెనుంచి అధికారికంగా ఆమోదం లభించిందని ఆమె స్వయంగా అసెంబ్లీలోనే వెల్లడించారని, ఉన్నత విద్యారంగం మరింత విస్తృత వ్యాప్తికి ఆమెచేసిన కృషికి నిదర్శనంగా ఈ డాక్టరేట్‌ప్రధానం చేయాలని నిర్ణయించినట్లు ఫెలిక్స్‌రాజ్ తెలిపారు. అలాగే 2017లో సంస్థ స్థాపనకు ఆమె ఇతోధిక సహకారం అందించా రన్నారు. కోల్‌కత్తాలోని కొత్తనగరంలో ఈ యూనివర్సిటీని ప్రైవేటు రంగంలో స్థాపించారు. తృణమూల్‌కాంగ్రెస్ హయాంలోనే ఈ యూని వర్సిటీకి స్థలం కేటాయించారు. 2018 జనవరిలోనే ప్రభుత్వరంగంలోని కల్‌కత్తా యూనివర్సిటీ ముఖ్యమంత్రికి గౌరవ డాక్టరేట్‌ప్రధానంచేసింది.

# సైనికుల కుటుంబ సభ్యులతో రష్యా అధ్యక్షుడు పుతిన్ మాటా మంతి



**మాస్కో, నవంబరు 26:** రష్యా సైన్యం ఉక్రెయిన్ ప్రధాన నగరాలపై క్షిపణి దాడులు తీవ్రతరం చేసిన వేళ ఎట్టి పరిస్థితుల్లోనే వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ఉక్రెయిన్ నాయకత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ తమ దేశ సైనికుల కుటుంబసభ్యులను కలిశారు. యుద్ధంలో మరణించిన సైనికుల మాతృమూర్తులకు ఆయన ధైర్యం చెప్పారు. మీ బాధను అర్థం చేసుకోగలను. కుటుంబసభ్యులు లేని లోటును ఎవరూ తీర్చలేరు. నాతో సహా, రష్యా ప్రభుత్వ నాయకత్వం, ఉన్నతాధికారులు మీ బాధను పంచుకుంటున్నాం. మీ ఆప్తుల మరణాలకు సాధారణంగా సంతాపం తెలిపి దానిని చిన్న విషయంగా చూపించే ధైర్యం చేయను. కొడుకులను కోల్పోయి దుఃఖంలో ఉన్న మాతృమూర్తులకు రష్యా ఎప్పటికీ రుణపడి ఉంటుంది. వయసులో చిన్నా, పెద్ద అనే వ్యత్యాసం లేదు. ఏ వయసువారైనా తల్లికి కుమారుడే. మీ కుమారులు దేశం కోసం క్లిష్ట పరిస్థితుల్లో పోరాటం చేస్తున్నారు అని పుతిన్ వారితో చెప్పారు. ఆదివారం రష్యాలో మదర్స్‌డే నిర్వహిస్తున్న నేపథ్యంలో పుతిన్ సైనికులు మాతృమూర్తులకు అభినందనలు తెలిపారు. సైనిక కుటుంబాలకు ఆయన కీలక సూచన చేశారు. యుద్ధం గురించి టివి, ఇంటర్నెట్‌లో నకిలీ సమాచారం వ్యాప్తి చెందుతోందని అన్నారు.

కాబట్టి మీరు చదివే, చూసే ప్రతి విషయాన్ని నమ్మవద్దని సైనికుల కుటుంబసభ్యులను ఆయన కోరారు. వాటిలో చూపించే చెప్పే దానికంటే పరిస్థితులు మరింత క్లిష్టంగా ఉన్నాయని పుతిన్ వారితో చెప్పినట్లు స్థానిక వార్తా సంస్థలు పేర్కొన్నాయి.

ఉక్రెయిన్‌పై యుద్ధానికి ఫిబ్రవరి 27న రష్యా సేనలను పంపిన తర్వాత వారి కుటుంబసభ్యులతో పుతిన్ భేటీ కావడం ఇదే తొలిసారి. యుద్ధం కోసం రష్యా అనుసరిస్తున్న విధానాలపై సైనిక కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తూ సామాజిక మాధ్యమాల్లో వీడియోలు పోస్ట్ చేసిన నేపథ్యంలో వారితో పుతిన్ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.

# భారత్‌లో కరోనా కేసులు 388, మృతులు 3

## మొత్తం కరోనా బాధితులు 4,46,71,219

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 388 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,71,219కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,35,216 మంది కోలుకోగా 5395 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,608కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,522కి చేరగా,79,86,586 మంది వరకు కోలుకున్నారు.1,48,405మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,25,819కి చేరింది.అందులో 67,52,512 మంది కోలుకున్నారు.71,487మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,054కి చేరింది.అందులో 40,29,168మంది కోలుకున్నారు.40,303మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,035కి చేరింది.అందులో 35,55,666 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# రైల్వే ఇంజన్లనూ ఎత్తుకుపోతున్న దొంగలు

## బీహార్‌లో పెచ్చుమీరుతున్న చేతివాటం

**పాట్నా, నవంబరు 26:** బీహార్‌లో దొంగలు పేట్రేగిపోతున్నారు. ఇప్పటివరకూ నగదు, నగలు, ఇతరత్రా విలువైన ఆభరణాలను దోచుకుని వెళ్లేదొంగలు బీహార్‌లో అయితే ఏకంగా రైలు ఇంజన్‌నే ఎత్తుకెళ్లిపోయారు. బరౌనీలోని గడారా యార్డుకు రిపేర్లకోసం తరలించిన రైలు డీజిల్ ఇంజన్‌భాగాలను దొంగలు ఎత్తుకుపోయారు. దానికోసం ఆ దొంగలు ఒక సొరంగం కూడా తవ్వారు. ఆ సొరంగం గుండా దొంగలు యార్డులోకి ప్రవేశించి ఇంజన్లను విప్పి విడిభాగాలను బస్తాల్లో వేసుకుని ఎత్తుకుపోయారు. ముజఫరాపూర్‌లోని ఓ ఇనుప తుక్కు గోడౌన్‌పై పోలీసులు దాడిచేసారు. ఈ సందర్భంగా 13 బస్తాల రైలు ఇంజన్ విడిభాగాలుకనిపించాయి. దాంతో దొంగలు దేన్నీ వదిలిపెట్టడంలేదని తేలిపోయింది. చివరకు పాతకాలంనాటి వారసత్వ సంపదలో భాగమైన ఇంజన్లను ఎత్తుకుపోయి ముక్కలుగాచేసి విక్రయిస్తున్నారు. ముజఫరాపూర్ ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ పిఎస్ దూబే మాట్లాడుతూ గర్హ్వారా యార్డుకు మరమ్మతులకోసం తీసుకువచ్చిన డీజిల్ ఇంజన్ దొంగిలించినందుకు బరౌని పోలీస్‌స్టేషన్‌లో గత వారం కేసునమోదుచేసి ముగ్గురిని అరెస్టుచేసినట్లు తెలిపారు. రైల్వే యార్డుకు సొరందం తవ్వారని దాని ద్వారా ఇంజన్‌కు సంబంధించి లోకోమోటివ్‌భాగాలు ఇతర వస్తువులను బస్తాల్లోకి తీసుకువెళ్లినట్లు తెలిపారు. అయితే దొంగలేకాకుండా అధికారులు కూడా తమ చేతివాటంచూపిస్తున్నారు. గత ఏడాది సమస్తిపూర్ లోకో డివిజన్‌కు చెందిన ఓరైల్వే ఇంజనీర్ పూర్ణియా కోర్టు ఆవరణలో ఉంచిన పాత ఆవిరి ఇంజన్‌ను విక్రయించుకోవడం సంచలనం కలిగించింది.

# అఫ్తాబ్‌పూనావాలాకు 13రోజుల జ్యుడిషియల్‌కస్టడీ

## శ్రద్ధ హత్యతర్వాత డాక్టర్‌తో అఫ్తాబ్ డేటింగ్

**న్యూఢిల్లీ, నవంబరు 26:** దక్షిణ ఢిల్లీలో తన ప్రియురాలిని 36 ముక్కలుచేసిన దుం హంతకుడు అఫ్తాబ్ పూనావాలాను 13 రోజుల జ్యుడిషియల్‌కస్టడీకి కోర్టు ఆదేశించింది. తన ప్రియరాలు శ్రద్ధావాకర్‌ను 35 ముక్కలుచేసి హత్యచేసిన ఈ దుండగుడికి కోర్టు శనివారం జ్యుడిషియల్‌కస్టడీకి పంపిస్తున్నట్లు ప్రకటించింది. పోలిగ్రాఫ్ పరీక్షలునిర్వహించిన తర్వాత నార్కో విశ్లేషణాపరీక్షలు కూడా నిర్వహించాల్సి ఉంది. సోమవారం నిందితుడికి నార్కో ఆనాలిసిక్ పరీక్షలు కూడా నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. పాలిగ్రాఫ్‌పరీక్షలపరంగా అన్ని దశల్లోను పూర్తిచేసామన్నారు. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు అఫ్తాబ్‌ను తీసుకువచ్చారు. ఢిల్లీలోని రోహిణిలో ఉన్న ల్యాబ్‌కు పాలిగ్రాఫ్ మూడోదశ పరీక్షకోసం తీసుకువచ్చారు. సుమారు ఎనిమిది గంటలపాటు అఫ్తాబ్‌కు పరీక్ష నిర్వహించారు. అఫ్తాబ్ వైఖరి సక్రమంగా ఉండక పోవడంతో అధికారులు ఆతని వాంగ్మూలాలను నమోదుచేయడం కూడా కష్టంగానే భావించారు. శ్రద్ధా వాకర్ హత్యతర్వాత అఫ్తాబ్ డేటింగ్‌ట్రాప్‌లో పడిన మహిళను కూడా సంప్రదించారు. వృత్తిరీత్యా డాక్టర్ అయిన మహిళ డేటింగ్ యాప్ బంబుల్‌లో పరిచయం అయింది. అదే ప్లాట్‌ఫామ్‌పై రెండేళ్లక్రితం శ్రద్ధాతో పరిచయం పెంచుకున్నాడు. ఆమహిల ఒక సైకాలిస్టు అని పోలీసులు తెలిపారు. కాగా శ్రద్ధా వాకర్ మృతదేహం విడిభాగాలను వివిధ ప్రాంతాల్లో విసిరేసిన అఫ్తాబ్ ఇప్పటికీ ఆమె తలభాగాన్ని సాధించలేకపోతున్నారు.దొరికిన విడిభాగాలు కూడా శ్రద్ధ శరీరానివేనని చెప్పలేకపోతున్నట్లు తేలింది.

# వచ్చే బడ్జెట్‌లోనే 400కుపైగా వందే భారత్ రైళ్లు

## రైల్వేశాఖ ప్రతిపాదనలు



**న్యూఢిల్లీ, నవంబరు 26:** దేశప్రజలందరికీ వందేభారత్‌రైళ్లలోప్రయాణించే వెసులుబాటు కలుగుతోంది. వచ్చే బడ్జెట్‌లో 300నుంచి 400వరకూ వందేభారత్ రైళ్లనుప్రవేశపెట్టేప్రకటన చేయవచ్చని రైల్వేశాఖ చెపుతోంది. మూడునాలుగేళ్లలో 475 వందేభారత్‌రైళ్లను పట్టాలెక్కించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం గతంలోనే ప్రకటించింది. వీటికి అదనంగా మరిన్ని వందేభారత్‌రైళ్లనుప్రవేశపెట్టేప్రకటన చేస్తుందని రైల్వేలనుంచే సమాచారం లీక్ అయింది. ప్రస్తుత రైళ్లతోపోలిస్తే వేగంగా ప్రయాణిస్తున్న వందేభారత్‌రైళ్లు సెమీ హైస్పీడ్ రైళ్లుగా భావిస్తున్నారు. గంటకు 180 కిలోమీటర్ల వేగంతో వెళ్లే సామర్థ్యం వీటి సొంతం. ప్రస్తుతం 130 కిలోమీటర్లకే వేగాన్ని పరిమితంచేస్తున్నారు. ప్రస్తుత రైల్వేట్రాక్‌లపై వీటిని వేగంగా నడిపించేలా డిజైన్‌లోనూ మార్పులుచేయనున్నారు. మొదటి స్లీపర్‌కోచ్ వందేభారత్‌రైలు 2024 మొదటి మూడునెలల్లోప్రారంభం అవుతుందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రస్తుతం వందేభారత్ రైళ్లను బ్రాడ్‌గేజ్‌నెట్‌వర్క్‌కు అనుగుణంగా తయారుచేస్తుండగా వచ్చే ఏడాదిలో స్టాండర్డ్‌గేజ్‌కు అనుగుణంగా తయారుచేస్తారనితెలిపారు. స్టాండర్డ్‌గేజ్ అయితే అధికవేగంతో రైళ్లుప్రయాణించేందుకు అనుకూలంగా ఉంటుంది. 220 కిలోమీటర్ల వేగంతో వెళ్లేందుకు అనుకూలంగా రాజస్థాన్‌లో ఒకటెస్ట్‌ట్రాక్‌ను నిర్వహిస్తున్నట్లు రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడించారు.

# ఓటు హక్కు ఉంటేనే మహారాష్ట్రలో కాలేజీ సీటు

**ముంబై, నవంబరు 26:** ఓటరుగా నమోదుపై యువతలో పేరుకుపోయిన నిర్లక్ష్యాన్ని తొలగించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కాలేజీల్లో ప్రవేశాలను ఓటు హక్కుతో ముడిపెట్టాలని నిర్ణయించింది. అడ్మిషన్ కావాలంటే ఓటు హక్కు తప్పనిసరిగా ఉండాలని రూల్ తీసుకురానున్నట్లు తెలిపింది. పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ కొత్త నిబంధన అమలు చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మరోవైపు వచ్చే యేడాది జూన్ నుంచి జాతీయ విద్యావిధానం ద్వారా రాష్ట్రంలో నాలుగేళ్ల డిగ్రీ కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. రాష్ట్ర ఉన్నత విద్యావ్యవస్థలో చదువుతున్న 50 లక్షల మంది విద్యార్థులను ఓటర్లుగా నమోదు చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే కేవలం 32 లక్షల మంది మాత్రమే ఓటు హక్కు కోసం ముందుకొచ్చారు. దీంతో యూనివర్సిటీలు, కాలేజీలలో అడ్మిషన్ కావాలంటే ఓటు హక్కు ఉండాల్సిందేనని రూల్ తెచ్చారు. యూనివర్సిటీలలో నాలుగేళ్ల డిగ్రీ కోర్సును వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# విదేశీ విద్యార్థులపై రిషి సునాక్ ఆంక్షలు

**లండన్, నవంబరు 26:** బ్రిటన్‌లో రిషి సునాక్ ప్రభుత్వాన్ని వలసలు కలవరపెడుతున్నాయి. దేశంలో వలసదారుల సంఖ్య నానాటికీ పెరుగుతుండడంతో దీన్ని నియంత్రించేందుకు కొత్త విధానాన్ని తీసుకురావాలని ప్రధాని సునాక్ యోచిస్తున్నారు. ఇందుకోసం విదేశీ విద్యార్థుల సంఖ్యను తగ్గించడంతో పాటు ఇతర మార్గాలను అన్వేషిస్తున్నట్లు తెలిసింది. వలస వ్యవస్థలను పటిష్టం చేసేందుకు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నాం. వలస దారుల సంఖ్యను తగ్గించేందుకు ప్రధాని సునాక్ పూర్తిగా కట్టుబడి ఉన్నారు అని డౌనింగ్ స్ట్రీట్ అధికార ప్రతినిధి మీడియాకు తెలిపారు. ఇందులో భాగంగానే యుకేకు వచ్చే విదేశీ విద్యార్థులపై కొన్ని ఆంక్షలు విధించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. పెద్దగా ప్రాధాన్యం లేని డిగ్రీల కోసం వచ్చే విద్యార్థులు, డిపెండెంట్ వీసాలతో వచ్చే విద్యార్థులపై ఈ ఆంటలు ఉండే అవకాశముంది. అయితే ఈ ఆంక్షలు ఏంటీ, ప్రాధాన్యం లేని డిగ్రీలు అని వేటిని నిర్ణయిస్తారనే దానిపై ఆ అధికార ప్రతినిధి స్పష్టతనివ్వలేదు. బ్రిటన్‌లో ఇటీవల వలసల సంఖ్య భారీగా పెరిగింది. 2021లో 1.73 లక్షల మంది వలసదారులు ఉండగా, ఈ యేడాదికి ఆ సంఖ్య 5 లక్షలు



దాటడం విశేషం. అయితే అంతర్జాతీయ విద్యార్థుల్లో ఎక్కువ మంది భారతీయులే ఉన్నారు. దీంతో సునాక్ ప్రభుత్వం ఆంక్షలు విధిస్తే, భారతీయులపైనే అధిక ప్రభావం ఉండే అవకాశముందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అయితే విదేశీ విద్యార్థుల సంఖ్యను తగ్గించడం ద్వారా వలసలను నియంత్రించడం అనేది చాలా క్లిష్టమైన ప్రక్రియ అని నిపుణులు చెబుతున్నారు. బ్రిటన్‌లో కొన్ని విశ్వవిద్యాలయాలు పూర్తిగా విదేశీ విద్యార్థులపైనే ఆధారపడి నడుస్తున్నాయి. ఒకవేళ ఆంక్షలు విధిస్తే, ఆ యూనివర్సిటీలు దివాలా తీసే ప్రమాదం ఉంది.

# టిడిపి గెలుపులో మాదిగలు ప్రధాన భూమిక వహించాలి

## పోలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య




**మంగళగిరి, నవంబర్ 26, ప్రభాతవార్త :** మాదిగ జాతి అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ కృషిచేస్తుందని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు వర్లరామయ్య అన్నారు. శనివారం తాడేపల్లి మండలం వడ్డేశ్వరం నాయుడు తోటలో మంగళగిరి నియోజకవర్గ టిడిపి మాదిగ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సభకు ముఖ్యఅతిధిగా హాజరైన వర్లరామయ్య మాట్లాడుతూ జగన్ సీఎం అయ్యాక మూడున్నరేళ్ళ కాలంలో మందకృష్ణ మాదిగకు జగన్ అపాయింట్‌మెంట్ కూడా దొరకని పరిస్థితి నెలకొందన్నారు. మాదిగలను ఇష్టపడని వ్యక్తి సీఎం జగన్ అన్నారు. మాదిగలు వెనుకబాటు తనం నుండి బయట పడాలంటే యువత చదువుపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. మాదిగలకు ఒక రాజకీయ పార్టీ అవసరం అన్నారు. దానికి తెలుగుదేశం పార్టీయే వేదిక అన్నారు. ఓ పోలీసు ఉన్నతాధికారి తనతో మాట్లాడుతూ రాష్ట్రంలో 82శాతం దళితులపై కేసులు నమోదు అయితే దానిలో 73శాతం మాదిగలన్నారు. ఇప్పటికైనా మాదిగలు విద్య, ఉద్యోగ, ఉపాధి రాజకీయంగా ముందడుగు వేయాలన్నారు. మాదిగల సీట్ల పెంపుకై టిడిపి అధిష్టానంతో పోరే : న్యాయవాది చందోలు శోభారాణి.. టిడిపికి అండగా ఉన్న మాదిగల సీట్ల పెంపుకై అధిష్టానంతో పోరాడి సీట్లు సాదించుకుతిరుతామని హైకోర్టు న్యాయవాది చందోలు శోభారాణి అన్నారు. మాదిగలకు న్యాయం చేయాల్సిన బాద్యత టిడిపి అధిష్టానంపై ఉందన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మంగళగిరి ఎమ్మెల్యే గా మంగళగిరి నియోజకవర్గంలోని మాదిగలు గెలిపించుకోవాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు అన్నారు. కార్యక్రమంలో అమరావతి దళిత జేఏసి నాయకులు గడ్డం మార్టిన్, నల్లకట్ల సుధారాణి, కంభంపాటి శీరిషా ,కోడూరి అనిల్ తదితరులు ప్రసంగించారు. కార్య క్రమంలో కుక్కమళ్ళ సాంబశివరావు, ఈపూరి కోటయ్య, మల్లవరపు వెంకట్రావు, కట్టెపోగు వెంకయ్య, కొదమల సైమన్, చొప్పర బుల్లిబాబు, మోరంపూడి నాగేశ్వరరావు, మోరంపూడి ప్రభాకర్, ఈపూరి పెద్దబ్బాయి, కుక క్కమళ్ళ దానియేలు, యర్రగుంట్ల భాగ్యరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలు చేయాలి

**- విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి**

**- ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ఎఐఎస్‌ఎఫ్ నాయకుల ధర్నా**



**అనంతపురం, నవంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రకటించాలని, విభజన హామీలు వెంటనే అమలు చేయాలని జిల్లాకు చెందిన ఎఐఎస్‌ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు, కుల్లాయ్ స్వామి, చిరంజీవి నేతృత్వంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద శనివారం ఎఐఎస్‌ఎఫ్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చ లేక పోయాడని దుయ్యబట్టారు. ఏపికి ప్రత్యేక హోదా కల్పిస్తామని నమ్మబలికి ఓట్లు దండుకుని గద్దెనెక్కిన ప్రధాని మోదీ నేడు ఏపిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రంపై ఒత్తిడి పెంచి ప్రత్యేక హోదా విభజన హామీలను సాధించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఎఐఎస్‌ఎఫ్ నాయకులు హనుమంతు, రమణయ్య, ఉమామహేష్, వెంకట్‌నాయక్, వినోద్, చంద్ర, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేట పట్టణంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ యువనేత, కౌన్సిలర్ వెంకటకృష్ణప్రసాదు, చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్ కాశీ అనురాధ తదితర పార్టీ నాయకులు.

## రాష్ట్రంలో సచివాలయ వలంటీర్ వ్యవస్థ విజయవంతం

**జగ్గయ్యపేట, నవంబర్ 26, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని, ఎలాంటి విషమ పరిస్థితులు ఉన్నా సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని, సచివాలయ వాలంటీర్ వ్యవస్థ విజయవంతంగా కొనసాగుతుందని వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ యువనేత, కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాదు, చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. శనివారం పట్టణంలోని మూడవ వార్డులో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు వార్డు కౌన్సిలర్ కాశీ అనురాధ కిషోర్ తదితర పార్టీ నాయకులతో గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ ఫలాల వివరాలు వెల్లడిస్తూ కరపత్రాలు పంపిణీచేశారు. గడచిన మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తున్నందునే ప్రజలు అడుగడుగునా ఘనంగా స్వాగతం పలుకుతున్నారన్నారు.

## వైభవంగా ఆంజనేయస్వామి రథోత్సవం..

## అలరించిన నందికోల సేవ

**పెద్దభూంపల్లి(కోసిగి), నవంబరు 26, ప్రభాతవార్త** కార్తీక పూజల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో శనివారం సాయంత్రం కర్నూలు జిల్లా పెద్ద భూంపల్లి గ్రామంలో జరిగిన రథోత్సవంలో అంజినేయ స్వామి నామ స్మరణ మారు మ్రోగింది. గ్రామంలోని అంజినేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. అంజనీ పుత్ర నమోనం: అంటూ భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.. ఈ రథోత్సవ కార్యక్రమానికి మండల ఇంచార్జ్ మురళీమోహన్‌రెడ్డి, ఎంపీపీ లవకుశ ఈరన్నలు ముఖ్య అతిధులుగా హాజర య్యారు.. ప్రతి సంవత్సరం మార్గ శిర పాద్యమి రోజు నిర్వహిస్తున్న ఈ రథోత్స వంకు కోసిగి మండల ప్రజలే కాక మంత్రాలయం, ఎమ్మిగ నూరు, ఆదోని ప్రాంతాల నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ము ఖ్యంగా దేవాలయం నుండి బయలుదేరిన రథోత్సవం గ్రామవీధుల గుండా వెళ్లింది. ఈ రథోత్సవంకు ముందుగా భక్తులు చేసిన జయజయ ధ్వనులు పలువురిని అలరించింది.

## నూతన రైలు మార్గానికి సిఆర్ఎస్ గ్రీన్ సిగ్నల్

## అందుబాటులోకి వచ్చిన కొత్త రైలు మార్గం

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 26 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో కొత్తగా నిర్మించిన బైపాస్ రైలు మార్గంపై రైళ్ల రాకపోకలను నిర్వహించేందుకై, రైల్వే భద్రత కమిషనర్ అభయ్‌కుమార్ రాయ్ పచ్చ జెండా ఊపారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రేణిగుంట-ధర్మవరం రైల్వే స్టేషన్లను కలుపుతూ గుత్తి సమీపంలో రైల్వే శాఖ 3.172 కిలోమీటర్లతో జక్కల చెరువు-తురకపల్లిల మధ్య నిర్మించిన నూతన రైలుమార్గం పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేశారు. దీంతో ఈ మార్గంలో రైళ్లను నిర్వహించేందుకై, కేంద్ర పౌర విమానయాన శాఖకు చెందిన రైల్వే భద్రత కమిషనర్ అభయ్‌కుమార్ రాయ్ బృందం శనివారం విస్తృత తనిఖీలు నిర్వహించింది. ప్రారంభంలో 40 కిలోమీటర్లతోను, క్రమేనా 50కిలోమీటర్లతోరైళ్లను నడిపేందుకు అనుమతులు మంజూరు చేసింది. ఈ తనిఖీల్లో గుంతకల్లు డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి, జోనల్ ఉన్నతాధికారులు అమిత్‌గోయెల్, రవీంద్రనాథ్‌రెడ్డి, మల్లికార్జునరావు, సిహెచ్ఎస్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ఎంకె గుప్తా, నిరజ్ అగర్వాల్, లక్ష్మణ్, వరుణ్‌బాబు, ఆర్.మల్లికార్జున, సుదర్శనరెడ్డి, గంగరాజు, సాయిప్రసాద్, మురళీదర్, ఇంజినీరింగ్, విద్యుత్, సిగ్నల్, టెలికాం, ఆపరేటింగ్ ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు సీనియర్ సబార్డినేటర్లు రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.



గుత్తిలో నూతనంగా నిర్మించిన రైల్వే బైపాస్ లైన్ మార్గాన్ని తనిఖీలు నిర్వహిస్తున్న రైల్వే భద్రత కమిషనర్ అభయ్ కుమార్ రాయ్ బృందం

## కోనసీమ జిల్లా అంబేద్కర్ పుట్టినిల్లు!

## అంబేద్కర్ మునువడు రాజారత్నం ప్రకాష్ అంబేద్కర్

**అమలాపురం, నవంబర్ 26 (ప్రభాతవార్త);** కోనసీమ జిల్లా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పుట్టినిల్లని అంబేద్కర్ మనువడు రాజారత్న ప్రకాష్ అంబేద్కర్ అన్నారు. దేశంలో అంబేద్కర్‌ను అభిమానించే అత్యధిక జనాభా కోనసీమలో ఉన్నారని ప్రాణం కన్నా మిన్నగా అంబేద్కర్‌ను అభిమానించే గొప్ప మనసు కోనసీమ ప్రజలకు ఉందని రాజారాత్న అంబేద్కర్ కొనియాడారు. 73వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో శనివారం జరిగిన భారత్న రాజ్యంగ దినోత్సవం మాలల సమైఖ్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దినోత్సవాన్ని లక్షలకు పైగా మాలలు హాజరై ఘనంగా నిర్వహించుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. భారత దేశానికి దిక్సూచి రాజ్యాంగం అన్నారు. ఈ ఆత్మీయ కలయిక ద్వారా సత్తా చాటారని మంత్రి కొనియాడారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాగా చేసిన సీఎం జగన్‌కు మంత్రి కృతజ్ఞతలు అని, ఇది అందరి స్వప్నాన్ని నిజం చేశారన్నారు. ఈ సభ ఎవ్వరికీ వ్యతిరేకంగా పెట్టింది కాదని, ప్రతీ ఏటా ఇలా జరుపుకోవాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ మాలలంతా సమైఖ్యంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం లక్షలాదిగా తరలివచ్చి సమైఖ్యతను చాటారన్నారు. ఇది ఎంతో అరుదైనదని..ప్రతీ ఏటా ఇలా జరుపుకోవాలన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఇది మాలల ఐక్యతకు నిదర్శనమని, ఇదే స్ఫూర్తితో ఉండాలని, ఇది ఎవ్వరికీ వ్యతిరేకంగా ఏర్పాటు చేసినది కాదని అన్నారు. విర్రవీగిన వారికి ఇదో హెచ్చరికని, అందరితో కలసి పార్టీలకతీతంగా అందరూ కలవడం ఇది మొదటిసారన్నారు. జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన జనంతో అ ప్రాంతం అంతా కిక్కిరిసిపోయింది. ఇందులో మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్, ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు, ఎమ్మెల్యేలు కొండేటి చిట్టిబాబు, రాపాక వరప్రసాద్, పొన్నాడ సతీష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు గొల్లపల్లి సూర్యారావు, చిల్లా జగదీశ్వరి, అయితాబత్తుల అనందరావు, పాముల రాజేశ్వరిదేవి, చెల్లి వివేకానంద, పీవీ రాఘవులు, అయితాబత్తుల బుచ్చిమహేశ్వరరావు, హితకారిణీ ట్రస్టు ఛైర్మన్ కాశీ బాలముణికుమారి తదితరులు పాల్గొన్నారు. కాపు ఉద్యమ నాయకుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నల్లా విష్ణుమూర్తి, టీడీపీ నాయకుడు మెట్ల రమణబాబులను సన్మానించారు. నాయకులు డీబీ లోక్, జంగా బాబూరావు, గెడ్డం సురేష్‌బాబు, నక్కా చంద్రశేఖర్, ఇసుకపట్ల రఘుబాబు, డీఎమ్మార్ శేఖర్, గంటి హరీష్‌మాధుర్ బాలయోగి, ఎంఏకే భీమారావు, పోతుల సుభాష్ చంద్రబోస్, చెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

**- ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ ప్రతినిధుల వెల్లడి**



సమావేశంలో గోల్డెన్ జూబ్లీ పత్రికను చూపుతున్నో ఎఐఎల్ఆర్ఎస్ఎ' ప్రతినిధులు

**విజయవాడ, నవంబరు 26, ప్రభాతవార్త :** ఈ నెల 28 నుండి 1970లో స్థాపించబడిన ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ గోల్డెన్ జూబ్లి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ సెక్రటరీ ఎస్.గురుమూర్తి, కన్వీనర్ టి.హనుమయ్య, ట్రెజరర్ కె.రామకృష్ణ శనివారం వెల్లడించారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలను పెద్ద ఎత్తున్న నిర్వహిస్తామన్నారు. 3రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలను 28న విజయవాడ ఎంబివికె భవన్‌లో మాజీ ఎంపి, సిఐటియు జనరల్ సెక్రటరీ తపన్‌సేన్ ప్రారంభిస్తారన్నారు. ముఖ్య అతిధిగా మాజీ ఎంపి బసుదేబ్ ఆచార్య, ముఖ్య ఉపన్యాసకులుగా ీ ఎఐఎల్ఆర్ఎస్ఎ' సెక్రటరీ జనరల్ ఎం.ఎన్ ప్రసాద్, ప్రారంభ ఉపాన్యాసకులుగా ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఎంబివికె భవన్ నుండి భారీ ఎత్తున ర్యాలీ ప్రారంభమై జింఖానా గ్రౌండ్స్‌కు చేరుకొని పబ్లిక్ మీటింగ్ జరుగుతుందన్నారు. ప్రభుత్వ కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా రైల్వే ప్రయివేటైజేషన్‌కు వ్యతిరేకంగా, రైల్వే ఆస్తులను ప్రయివేటు యాజమాన్యాలకు కట్టబెట్టడం వంటి విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలియచేస్తూ ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా రైల్వే ఉద్యోగస్తులకు సంబంధించిన పలు డిమాండ్లను వారు వెల్లడిస్తారన్నారు.



## మోడల్ యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్‌లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్తః** కొంగరకలాన్‌లోని నారాయణ సీఓ ఒలింపియాడ్ బాలికల హాస్టల్ వేదికగా మోడల్ యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. రాష్ట్రా స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. గురువారం జరిగిన గ్రాండ్ ఫినాలే కార్యక్రమం ఆసక్తిని రేకెత్తించింది. ఫైనల్‌కి చేరిన 55 మంది విద్యార్థులు గెలిగేట్స్‌గా వ్యవహారించి తమ ప్రతిభను కనబరిచారు. ప్రపంచంలో శాంతిస్థాపన, ఉన్నతవిద్య, మెరుగైన ఆరోగ్యం, మరియు ఆర్థిక సమస్యలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు, సూచనలు పంచుకున్నారు. విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని రేకెత్తించి ప్రపంచ దేశాల పట్ల పరిజ్ఞానాన్ని పెంపొందించటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని నారాయణ గ్రూప్ స్కూల్స్ డీజీఎం గోపాల్‌రెడ్డి తెలిపారు.

కార్యక్రమం అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏజీఎంలు, ఆర్ అండ్ డి హెడ్స్, హైస్కూల్ కో ఆర్డినేటర్స్, ప్రిన్సిపాల్స్, సాఫ్ట్‌స్కిల్స డిపార్ట్‌మెంట్ హెడ్స్ మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.34వేల కోట్ల బిసి సబ్‌ప్లాన్‌నిధులు దారి మళ్లించారు: అచ్చెన్నాయుడు

**మంగళగిరి, నవంబర్ 26, ప్రభాతవార్త :** టిడిపి ప్రభుత్వంలో అమలు చేసిన వంద సంక్షేమపథకాలను రద్దుచేసి, రూ.34వేల కోట్ల బీసీ నిధులను దారిమళ్ళించిన జగన్‌రెడ్డి బిసి ద్రోహి అని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు మండి పడ్డారు. బీసీలను మరోసారి మోసం చేసేందుకు జగన్‌రెడ్డి శనివారం వైసీపి బిసి మంత్రులు, నేతల సమావేశం జరిపి వారితో అబద్దపు ప్రకటనలు చేయించారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. మూడున్నరేళ్లలో రూ.34వేల కోట్లు బిసి సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్ళించి బిసి సాధికారితను మంటగలిపారు. స్థానిక సంస్థల్లో 10శాతం రిజర్వేషన్లు కోతకోసి సుమారు 16,800రాజ్యాంగ బద్ద పదవులను బీసీలకు దూరం చేశారు. 26మంది బీసి నేతల్ని హత్యచేశారు. 650మంది బిసీ నేతలపై తప్పుడు కేసులు పెట్టారు. బిసి శవాలపైనే జగన్‌రెడ్డి కుటుంబ వైభవం ప్రారంభమైంది. జీవో నెంబర్ 217తో మత్స్యకారుల వృత్తికి ఉరితాడు బిగించారు. ఎన్‌హెచ్‌డిపి పథకాలను రద్దుచేసి చేనేత వర్గాల వారికి కేంద్ర సబ్సిడీలు దూరం చేశారు. వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్లుగా ఇద్దరు బీసీలను పెట్టివారిని సెట్ చేయడానికి రిమోట్ కంట్రోల్‌గా తన సొంతవర్గం నేతలను నియమించారు. 56కార్పొరేషన్లు పెట్టి వాటికి నిధులు ఇవ్వలేదు,.బిసి మంత్రులను డమ్మీలను చేసి మొత్తం జగన్‌రెడ్డి అధికారం చెలాయిస్తున్నారు. సామాజిక న్యాయాన్ని ఇలా గొంతుకోస్తుంటే బీసీ మంత్రులు నిలదీయలేని దుస్థితిలో ఉన్నారు. దారి మళ్ళించిన రూ.34వేల కోట్లు వెంటనే విడుదల చేయాలి రద్దుచేసిన బీసీ రిజర్వేషన్లు, ఆధరణ పథకాన్ని వెంటనే పునరుద్దరించాలని తెలుగుదేశం డిమాండ్ చేస్తుంది.



ఎపి ఎన్‌జిఓస్ జగ్గయ్యపేట నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న సంఘ నాయకులు.

## రాష్ట్ర ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి: ఎన్‌జిఓ నేత విద్యాసాగర్

**జగ్గయ్యపేట, నవంబర్ 26, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయని, పెండింగ్‌లోని ఫైళ్ళను తక్షణమే పరిష్కరించాలని ఏపి ఎన్‌జిఓస్ పశ్చిమకృష్ణ అధ్యక్షులు ఏ విద్యాసాగర్ కోరారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఎన్‌జిఓల కార్యాలయంలో శనివారం నిర్వహించిన జగ్గయ్యపేట మండల నూతన కార్యవర్గం ఎన్నిక కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం నాయకత్వంపై గురుతర బాధ్యత ఉన్నదని, నూతనంగా ఎన్నికైన నాయకత్వం స్ఫూర్తిదాయక సేవలు అందించాలని ఆకాంక్షించారు. జగ్గయ్యపేట ఏపి ఎన్‌జిఓస్ నూతన కార్యవర్గ అధ్యక్షునిగా బి వెంకట్రావు, కార్యదర్శిగా టి బాబూరావు, కోశాధికారిగా కె సంక్రాంతి, సహాధ్యక్షునిగా ఎం విజయ వర్ధన్, ఉపాధ్యక్షులుగా వి శివ కోటేశ్వర రావు, ఏ కుమార్, వై వ్యవహరించారు.

## కనుమరుగు కానున్న గొర్రెల పెంపక క్షేత్రం

**మెడికల్ కళాశాలకు 49 ఎకరాలు, జగనన్న టౌన్‌షిప్‌కు మరో 51 ఎకరాల కేటాయింపు**

**- లక్ష్యం నిర్వీర్యం చేస్తున్న సర్కారు - వేసవిలో గొర్రెలకు గడ్డి కొరత**

**పెనుకొండ, నవంబర్ 26 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైశాల్యం పరంగా అతి పెద్ద జిల్లా ఉమ్మడి అనంతపురం కరువుకు కూడా జిల్లా పెట్టింది పేరు. వ్యవసాయం ఇక్కడ అంత లాభసాటిగా ఉండదు. ఈ ఉద్దేశ్యంతో వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మేలు జాతి గొర్రెలను ఉత్పత్తి చేసి వాటిని రైతులకు అమ్మి వాటి పోషణతో రైతులు అభివృద్ధి చెందేందుకు 1959లో అనంతపురంజిల్లా పెనుకొండకు 3కి.మీ సమీపంలో గొర్రెల పెంపకం క్షేత్రం ప్రారంభించారు. గొర్రెల పెంపకానికి ఆస్ట్రేలియా తరహాలో ఇక్కడ వాతావరణం అనువుగా ఉండడంతో 578 ఎకరాల విస్తీర్ణంలో గొర్రెల పెంపక క్షేత్రం ఏర్పాటు చేశారు. ఈ క్షేత్రంలో ఫ్రెంచ్, మెరినో, కరిడేల్, బళ్లారి (డక్కన్ ) జాతికి చెందిన గొర్రెలను పెంచాలని సంకల్పించారు. వీటితో సంతానోత్పత్తి జరిపి ఆ పిల్లలను రైతులకు అమ్మడానికి ఈ క్షేత్రం ఏర్పాటు చేశారు. ఈ గొర్రెల ద్వారా లభించే ఉన్నితో నాణ్యమైన ఉన్ని వస్త్రాలు తయారు చేయాలని కూడా భావించారు. ఇక్కడ పనిచేసే సిబ్బంది కోసం నివాస గృహాలు, గొర్రెల కోసం షెడ్లను నిర్మించారు. ఈ నేపథ్యంలో వాతావరణంలో అనూహ్య మార్పులు రావడంతో ఉష్ణోగ్రతలు భాగా పెరిగాయి. దీనికి తోడు కాలుష్యం తోడవడంతో ఈ జాతి గొర్రెలు అభివృద్ధి చెందలేదు. దీంతో నెల్లూరుకు చెందిన ఎర్రబల్లి జాతి (బ్రౌన్) గొర్రెల పెంపకం చేపట్టారు. ఈ గొర్రెల పెంపకం ద్వారా ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో ఆదాయం లభజంచేది. ఒక్కడు ఈ క్షేత్రం గొర్రెలు, సిబ్బందితో కళకళలాడింది. కాలక్రమంగా ఈ గొర్రెల పెంపక క్షేత్ర ఆదరణ కొరవడటంతో నేడు శిథిలావస్తకు చేరుకుంది. 758 మేలు జాతి గొర్రెలు.. ప్రస్తుతం ఈ గొర్రెల పెంపక చిత్రంలో 758 మేలు జాతి గొర్రెలు ఉన్నాయి. ప్రతి ఏడాది ఈ గొర్రెల ద్వారా 150 గొర్రెలను ఉత్పత్తి కోసం పెంపక దారులకు ఈ క్షేత్రం నుంచి అందిస్తారు. ఈ క్షేత్రంలో గొర్రెల పెంపకంపై ప్రతి ఏడాది 200 మందికి శిక్షణను కూడా ఇస్తున్నారు. ఈ గొర్రెల పెంపకం క్షేతంకు సంబంధించి భూముల్లో గొర్రెలకు గడ్డిని పెంచి వాటి పోషణకు ఉపయోగిస్తున్నారు. వేసవి కాలంలో తీవ్ర గడ్డి కొంత ఏర్పడే నేపథ్యంలో ఈ క్షేత్రం భూముల్లో విరివిగా గడ్డి పెంపకాన్ని చేపట్టి గొర్రెలను పోషిస్తున్నారు. ప్రభుత్వం భూములను స్వాధీనం చేసుకుంటే గొర్రెల పోషణ భారం అవుతుందని తీవ్ర గడ్డి కొంత ఏర్పడుతుందని ఆ శాఖకు సంబంధించిన అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంకు గొర్రెల పెంపక క్షేత్రం.. గొర్రెల పెంపక క్షేత్రం భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు జగన్ ప్రభుత్వం పూనుకుంది. ప్రస్తుతం ఆ భూములపై ప్రభుత్వ కన్ను పడింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం లాగా జగనన్న టౌన్‌షిప్ కోసం 51.2 ఎకరాలను అహుడా భూమిని స్వాధీనం చేసుకుంది. ఇప్పటికే మెడికల్ కళాశాల కోసం 60 ఎకరాల భూమిని ప్రభుత్వ స్వాధీనంచేసుకుంది. ప్రభుత్వ అవసరాల కోసం గొర్రెల పెంపక క్షేత్రం భూములను స్వాధీనం చేసుకుంటూ పోటే ఈ గొర్రెల పెంపక క్షేత్రంకు ఉన్న 578 ఎకరాల్లో వాణిజ్య అవసరాల కోసం ప్రభుత్వం కొంత భూమిని సేకరించి మొదలు పెట్టింది. మెడికల్ కాలేజ్ నిర్మాణం కోసం అప్పట్లో 60 ఎకరాలను కేటాయించింది. ఇప్పుడు ప్రభుత్వం మరో 50 ఎకరాలను అహుడా ప్లాట్లు వేసి అమ్మకం కోసం సిద్ధమవుతోంది. పశు సంవర్ధక శాఖ భూమి ఇవ్వడానికి మొదట్లో వీలు పడదని చెప్పిన పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ జిల్లా కలెక్టర్లకు భూమిని అహుడా ప్లాట్లకు ఇవ్వడానికి ఎటువంటి అభ్యంతరం లేదని పేర్కొనడం విడ్డూరంగా ఉంది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అత్యధిక పశు సంపద కలిగి ఉంది. అనంతపురం, సత్యసాయి జిల్లాలో దాదాపు 48 లక్షల గొర్రెలె, 9 లక్షల వరకు మేకలను పెంచుతూ రైతులు ఉపాధి పొందుతున్నారని లెక్కలు చెబుతున్నాయి. ఇంత భారీగా పశు సంపదను కలిగి ఉన్న ఈ జిల్లాలో వాటి పెంపకానికి ఊతం ఇచ్చేలా మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేయవలసిందిపోయి, ప్రభుత్వ లే ఔట్ల కోసం ఈ భూమిని కేటాయించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రియల్ ఎస్టేట్‌కు గొర్రెల పెంపక క్షేత్రం భూములు తీసుకోవడం విడ్డూరం : బికె.పార్థసారధి రైతుల అభివృద్ధి కోసం ముందు చూపుతో కేటాయించిన భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం జగన్ ప్రభుత్వానికి తగదని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశ పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారధి పేర్కొన్నారు. భవిష్యత్ తరాల కోసం ఈ భూములను ఉపయోగించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని రియల్ ఎస్టేట్ వ్యాపారం మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భూ సేకరణ చేసి టౌన్ షిప్ ఏర్పాటు చేయాలి : జిఎం శేఖర్ ప్రైవేట్ భూములను భూ సేకరణ చేసి జగనన్న టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేయాలన్నారు.

# 'నాడు - నేడు' పనుల పరిశీలన

**అమరావతి, నవంబర్ 26 ప్రభాతవార్త :** నాడు - నేడు పనుల పరిశీలనలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (బిసి) జూపూడిని శనివారం ఏఈ శ్రీనివాసరెడ్డి సందర్శించారు. పాఠశాల పరిధిలో ప్రారంభించిన 10 కాంపోనెంట్స్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణాలకు సంబంధించి ఇంజనీర్ అసిస్టెంట్ రాజశేఖర్ పలు సూచనలు చేశారు. నిర్మాణంలో ఉన్న కాంపోనెంట్లను పూర్తి చేసి చేపట్టవలసిన పనులపై దృష్టి సారించి పూర్తి చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్త సందేహాలను ఎ.ఇ.నివృత్తి చేశారు. అనంతరం నిధులు, విధులపై ప్రధానోపాధ్యాయులు, ఇంజనీర్ అసిస్టెంట్, అంగన్‌వాడీ కార్యకర్తతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బలుసుపాటి సత్యనారాయణ, అసిస్టెంట్ ఇంజనీర్ రాజశేఖర్, అంగన్‌వాడీ కార్యకర్త సి.హెచ్.గౌరీ, పి.సి.కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# 'కుల,మత,జాతి వర్గభేదాలు లేని రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ అంబేద్కర్'

**పెదకూరపాడు, నవంబర్ 26 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యాన్ని ఒకే బాటలో నడిపే రాజ్యాంగాన్ని కుల మత జాతి వర్గ భేదాలు లేని రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించి 72 సంవత్సరాలు పూర్తి చేసుకొని 73లో అడుగు పెట్టిన సందర్భంగా సెయింట్‌ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రధానోపాధ్యా యురాలు కాసు వెళాంగిణి జ్యోతి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా రాజ్యాంగం గురించి ఎనిమిదవ తరగతి విద్యార్థులు ఉపన్యాసాలు, జాతీయ గీతాలు ఆలపించారు. చిన్నచిన్న నాటికలు ప్రదర్శన చేశారు. అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి అంటరానితనం అమానుషం అంటూ వివరించారు. ఈ సందర్భంగా రాజ్యాంగం ద్వారా సమానత్వం పరిపాలన విధానం ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి పాత్ర ఏ విధంగా ఉంటుందో ప్రతి అక్షరం విలువతో కూడిన అంశాలను రచించారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వైకాపా ప్రభుత్వ పతనం ఖాయం

## - భాజపా నేత 'దివ్వెల' జోస్యం

**సత్తెనపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, హిందూ వ్యతిరేక విధానాలతో ప్రజలు విసుగుపోయారని, రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వ పతనం ఖాయమని బిజెపి పట్టణ అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. శనివారం విలేకర్లతో మాట్లాడుతూ మాజీమంత్రి అనీల్‌కుమార్‌యాదవ్ అయ్యప్ప మాలధారణ చేసి ఉండి కూడా ఇతర మాతాలకు సంబంధించిన వస్తువులు ధరించి హిందువుల మనోభావాలను దెబ్బ తీస్తున్నారన్నారు. విశాఖ ట్రాఫిక్ పోలీసులు అపరాధ రుసుం రాస్తున్న చలానా రశీదులపై అన్యమత సూక్తులు ఉండటం సరైన విధానం కాదన్నారు. ప్రభుత్వమే ఒక మతానికి ప్రచారకర్తగా మారడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సమావేశంలో కె.శంకరరావు, జి.శివశంకరరావు, సి.హెచ్.వెంకట మల్లికార్జునరావు, ఎం.కోటేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, వై.రమేష్, సి.హెచ్.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# సొంత నిధులతో అమరావతి మేజర్‌తో పాటు మైనర్ కాలువల పూడికతీత పనులు ప్రారంభం

**పెదకూరపాడు, నవంబర్ 26 ప్రభాతవార్త :** రైతుల కష్టాలు తెలుసుకోవడం వేరు..వాటిని తీర్చడం కోసం ఎంతవరకైనా వెళ్లడం వేరు. ఆ రెండో కోవకు చెందిన వ్యక్తే పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు. రైతులకు సాగునీటి విషయంలో పడుతున్న కష్టాలు తెలుసుకున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చలించిపోయారు. కాలువల పూడిక వల్ల చివరి భూములకు నీరు అందడం లేదని, పంట నష్టపోతున్నామని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. పెదకూరపాడు, అబ్బరాజుపాలెం, బుచ్చియ్యపాలెం, లగడపాడు, గారపాడు గ్రామాల రైతులు వ్యవసాయ భూములు, కాలువల చివరి భూములు కావడంతో సరిగా సాగునీరు అందడం లేదు. అమరావతి మేజర్‌తో పాటు కొన్ని మైనర్ కాలువలు కూడా పూడిక, తంగెడ ఆకు వంటి కారణాలతో నీటి సరఫరా సరిగా జరగడం లేదు. సుమారు 400 క్యూసెక్కుల నీరు వ్యవసాయ భూములకు పోకుండా వృథా అవుతోంది. సమస్య తెలుసుకున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తన సొంత నిధులతో 200 సిసి హిటాచీ ప్రొక్లెయిన్లు ఏర్పాటు చేశారు. వాటికి ఆయిల్ కూడా తన నిధులతోనే ఏర్పాటు చేసి కాలువల పూడిక తీయించేందుకు నడుం కట్టారు. సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలోని గుడిపూడి వద్ద అమరావతి మేజర్ కాలువ పూడికతీత పనులు ప్రారంభించారు. ఆ తర్వాత అమరావతి మేజర్‌లోని టీ మైనర్, ఎస్ మైనర్, జే మైనర్ కాలువలు బాగు చేయనున్నారు. చివరి భూములకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ పనులు జరగనున్నాయి. తమ సమస్యలపై వెంటనే స్పందించి సొంత నిధులతో కాలువలు బాగు చేయించడంపై అన్నదాతలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కంకణాల స్వర్ణకుమారి శివాజీ, మండల వైకాపా నాయకులు, మాజీ ఎంపిపి ఈదా సాంబిరెడ్డి,బత్తుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై చలించిన ఎమ్మెల్యే 'నంబూరు'

## -సొంత నిధులతో అమరావతి మేజర్‌తో పాటు - మైనర్ కాలువల పూడికతీత పనులు ప్రారంభం

**పెదకూరపాడు, నవంబర్ 26 ప్రభాతవార్త :** రైతుల కష్టాలు తెలుసుకోవడం వేరు..వాటిని తీర్చడం కోసం ఎంతవరకైనా వెళ్లడం వేరు. ఆ రెండో కోవకు చెందిన వ్యక్తే పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు. రైతులకు సాగునీటి విషయంలో పడుతున్న కష్టాలు తెలుసుకున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చలించిపోయారు. కాలువల పూడిక వల్ల చివరి భూములకు నీరు అందడం లేదని, పంట నష్టపోతున్నామని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.



పెదకూరపాడు, అబ్బరాజుపాలెం, బుచ్చియ్యపాలెం, లగడపాడు, గారపాడు గ్రామాల రైతులు వ్యవసాయ భూములు, కాలువల చివరి భూములు కావడంతో సరిగా సాగునీరు అందడం లేదు. అమరావతి మేజర్‌తో పాటు కొన్ని మైనర్ కాలువలు కూడా పూడిక, తంగెడ ఆకు వంటి కారణాలతో నీటి సరఫరా సరిగా జరగడం లేదు. సుమారు 400 క్యూసెక్కుల నీరు వ్యవసాయ భూములకు పోకుండా వృథా అవుతోంది. సమస్య తెలుసుకున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తన సొంత నిధులతో 200 సిసి హిటాచీ ప్రొక్లెయిన్లు ఏర్పాటు చేశారు. వాటికి ఆయిల్ కూడా తన నిధులతోనే ఏర్పాటు చేసి కాలువల పూడిక తీయించేందుకు నడుం కట్టారు. సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలోని గుడిపూడి వద్ద అమరావతి మేజర్ కాలువ పూడికతీత పనులు ప్రారంభించారు. ఆ తర్వాత అమరావతి మేజర్‌లోని టీ మైనర్, ఎస్ మైనర్, జే మైనర్ కాలువలు బాగు చేయనున్నారు. చివరి భూములకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ పనులు జరగనున్నాయి. తమ సమస్యలపై వెంటనే స్పందించి సొంత నిధులతో కాలువలు బాగు చేయించడంపై అన్నదాతలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కంకణాల స్వర్ణకుమారి శివాజీ, మండల వైకాపా నాయకులు, మాజీ ఎంపిపి ఈదా సాంబిరెడ్డి,బత్తుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నల్లతామర పురుగు, తెగుళ్లపై అవగాహన

**మాచర్ల, నవంబరు 26 ప్రభాతవార్త:**
మిరపలో నల్లతామర పురుగు, తెగుళ్ల నివారణపై శనివారం ఉద్యానవన శాఖాధికారి సురేష్ ఆధ్వర్యాన మండలంలోని కొత్తపల్లి, కొప్పునూరు గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. సురేష్ మాట్లాడుతూ నల్లతామర పురుగు, తెగుళ్ల నివారణకు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. మిరపలో బొబ్బర తెగులును గమనించి నివారణ చర్యలను సూచించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ శ్రావణి, శ్రీమల్లి రైతులు పాల్గొన్నారు.

# 'మాజీ న్యాయమూర్తి పై అనుచిత వ్యాఖ్యలు తగదు'

**సత్తెనపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త :** మాజీ న్యాయమూర్తి, జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షులు జడా శ్రావణ్‌కుమార్‌పై కొందరు చేసిన అణుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని నియోజకవర్గ కన్వీనర్ జొన్నలగడ్డ విజయ్ అన్నారు. హైకోర్టు న్యాయమూర్తుల బదిలీలను ప్రశ్నించినందుకు అధికారపార్టీకి చెందిన లీగల్ సెల్ న్యాయవాదులు శ్రావణ్‌కుమార్‌పై అణుచిత వ్యాఖ్యలు చేయడం గర్హనీయమన్నారు. కొలిజియం పేరుతో ప్రజలకు న్యాయం చేసే అతి కొద్దిమంది న్యాయమూర్తులలో ఒకరైన భట్టు దేవానంద్‌ను అక్రమంగా బదిలీ చేశారన్నారు. సోమవారం హైకోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల నిరసన కార్యక్రమం నిర్వహించి న్యాయమూర్తి భట్టు దేవానంద్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో న్యాయవాదులు ఎస్.వీరయ్య, సి.హెచ్.బాబురావు, ఎస్.నాగరాజు, సుధాకరరావు, కె.అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# కులాల మధ్య చిచ్చుపెడుతున్న ఎమ్మెల్యే

## -మాజీ ఎమ్మెల్యే 'కొమ్మాలపాటి' ధ్వజం

**పెదకూరపాడు, నవంబర్ 26 ప్రభాతవార్త :** విభజించు పాలించు అనే నినాదంతో కులాల మధ్య చిచ్చులు పెట్టి ప్రాంతాల విభేదాలు రేపుతూ ముందుకు సాగుతున్న ప్రభుత్వం నేడు మనం చూస్తున్నామని, నాడన్నావు నేడన్నావ్ రంగులేసావ్, కులాల మధ్య చిచ్చులు విభజించు పాలించు అనే నినాదాన్ని పాటిస్తున్నావని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. అనంతరం శ్రీదేవి మాట్లాడుతూ ఇదే ఖర్మరా మన రాష్ట్రానికి మన నియోజకవర్గానికి అనే నినాదంతో గ్రామాల్లోకి వెళ్ళి ప్రభుత్వం అమలువరుస్తున్న సంక్షేమం, అభివృద్ధి ఏమిటి అనేది కళ్ళకు కట్టినట్టు చూపించాలని రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి అన్నారు. శనివారం నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అంటే తెదేపా సమయంలో చేసామని, సి.సి.రోడ్లు ఏ గ్రామంలో చూసినా తెదేపా హయాంలో వేసిన మేము చేసిన అభివృద్ధికి మీరు రంగులు వేసుకొని మాయగారిని చేసి ప్రజలకు మాయ మాటలు చెబుతున్నారని, అందకే ఈ ప్రభుత్వాని, ఈ సిఎంని, పెదకూరపాడు ఎమ్మెల్యేని నమ్మొద్దని ఇదేం కర్మ రా ఈ నియోజకవర్గానికి అంటూ ధ్వజమెత్తారు. అనంతరం బూత్‌లెవల్ కమిటీలు ఏర్పాటు చేశారు. గ్రామస్థాయి, మండలస్థాయి, నియోజకవర్గస్థాయి నాయకులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెదేపా పార్టీ మహిళ ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి, పెదకూరపాడు నియోజకవర్గ పరిశీలకులు తాత జయప్రకాష్, పల్నాడు జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి షేక్.ముంతాజ్, పెదకూరపాడు మండల తెదేపా అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్, నియోజకవర్గస్థాయి తెదేపా నాయకులు, మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# వృద్ధులకు అన్నదానం

**సత్తెనపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త :** సిపిఐ నేత, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరిశేటి గురవయ్య 6వ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక మాతృశ్రీ మొల్లమాంబ వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. గురవయ్య కుమారుడు తాండవ కృష్ణ ఆర్థిక సహాయంతో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి.ఇర్మియా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు కంభాల శ్రీనివాస్, జన విజ్ఞాన వేదిక సహాయ కార్యదర్శి కొండ్రు హనుమంతరావు, యూత్ నాయకులు జాని, చిన్న, నగేష్, పద్మ, ఆశ్రమ నిర్వాహకులు కొండలు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్‌కు 75 తాళ్ళూరు జడ్పీ పాఠశాల విద్యార్థుల ఎంపిక

**పెదకూరపాడు, నవంబర్ 26 ప్రభాతవార్త :** స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెదకూరపాడు నియోజకవర్గస్థాయిలో జరిగిన ఆటల పోటీల్లో 75 తాళ్ళూరు జెడ్పీ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పి.డి.నూతలపాటి అరుణకుమారి తెలిపారు. అండర్-17 లో లాంగ్ జంప్, 200 మీటర్ల పరుగు పందెంలో సిహెచ్ లోకేష్, జావలిన్ త్రో లో జి.లూర్ధురాజు, బ్రిస్క్ వాక్ దీప్తి, తిరుమలేశ్వరి, శరణ్య, 1500 మీటర్ల పరుగులో ఎం.పూజిత ఎంపికయ్యారు. అండర్-14 లో 100 మీటర్ల పరుగు, షాట్‌పుట్, డిస్కస్ త్రో లో పి.రామచంద్రతేజ, బ్రిస్క్ వాక్‌లో టి.రాజు, పి.సూర్యనారాయణ ఎంపికయ్యారు. వీరంతా డిసెంబర్‌లో జరిగే జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని పి.డి.అరుణ తెలిపారు. వీరిని శనివారం పాటశాలలో హెచ్ఎం అంకాళ్ళ శాంత భూలక్ష్మి, పి.సి.ఛైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# 'ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించండి'

**బెల్లంకొండ, నవంబర్ 26 ప్రభాతవార్త :** బెల్లంకొండ మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిపి చిన్నపరెడ్డి పద్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఎంపిటిసిలు తమ పరిధిలోని వివిధ సమస్యలపై ఎంపిపి దృష్టికి తీసుకురాగా ఆమె కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం వివిధ స్థాయి అధికారులతో మాట్లాడుతూ వారి సమస్యలు వారి వద్దకే వచ్చే ప్రజా సమస్యలను పరిష్కరించాల్సి న బాధ్యత అధికారులపై ఉందని అందు కోసం అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఓ వెంకటరెడ్డి, ఇన్‌ఛార్జి తహశీల్దార్ నిర్మల, పంచాయితీ సెక్రటరీ, విఆర్‌ఓలతో పాటు వివిధశాఖల అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



# తెనాలి ఆర్టీసి బస్టాండ్‌లో స్టాల్స్‌కు టెండర్లు

**తెనాలి, నవంబర్ 26, ప్రభాత వార్త :** తెనాలి ఆర్టీసి బస్టాండ్‌లో ఖాళీగా ఉన్న 29 స్టాల్స్‌కు టెండర్లు ఆహ్వానిస్తున్నామని డిపో మేనేజర్ శనివారం తెలిపారు. చిరు వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు టెండర్ ఖరీదు రూ.885లు, డిసెంబర్ 12న చివరి తేది అని తెలిపారు. మరిన్ని వివరాలకు 7382937026నెంబరును సంప్రదించాలని కోరారు.

# మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన వైకాపా

## మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

**కొల్లిపర,నవంబరు 26 ప్రభాతవార్త:**
వైసీపీ ప్రభుత్వం అబద్దపు మాటలతో మోసపూరిత వాగ్దానాలతో అలవికాని హామీలతో రాష్ట్ర ప్రజలను వంచన చేసి అధికారంలోకి వచ్చినట్లు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.శనివారం మండల పరిధిలోని అన్నవరంలంకలో పార్టీ శ్రేణులతో కలసి ఆయన పర్యటించారు.ప్రతి ఇంటిలో పేద ప్రజల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ వైఎస్సార్ పార్టీకి ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే అన్ని రకాలుగా ప్రజలను మోసగించా రన్నారు.వైసీపీ పాలనలో అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందన్నారు.వైసీపీ మూడున్నర సంవత్సరాల పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు.నిత్యావసర వస్తువులు చూస్తే ఆకాశాన్ని అంటుతున్నాయని పేద ప్రజలు బ్రతకలేని బపరిస్థితి నెలకొందన్నారు.ఇసుక మాఫియా వలన లంక గ్రామాలు కొట్టుకు పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.కృష్ణానది ప్రక్కన ఉన్న ఇసుక కోసం గ్రామీణ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.టీడీపీ పాలనలోనే పేదవాడికి న్యాయం జరిగినట్లు రాజేంద్రప్రసాద్ చెప్పారు.కార్యక్రమంలో టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి వంగా సాంబిరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు,నాయకులు గుడిబండి గోవర్ధనరెడ్డి,ఆలపాటి వెంకటేశ్వరరావు,దొంతగాని శ్రీనివాసరావు,కోవల్లె శ్రీను,తోడేటి దాసు,జి.విజయసారధి,మేరకంపల్లి రవి,పందిపాటి నల్లయ్య,కౌసల్యరావు,కనపాల దాసు,ఎ.అప్పయ్య,దొప్పలపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయాలి

**వేమూరు, నవంబర్ 26, ప్రభాత వార్త :** ప్రభుత్వం పేద వర్గాల సంక్షేమం కోసం అందిస్తున్న పథకాలను ప్రపజలకు వివరిస్తూ వాటిని సద్వినియోగపరుచుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షులు ఎల్లమాటి మోహనరావు తెలియజేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మోహన్‌రావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఏపిఎం రాము మాట్లాడుతూ ప్రధాన మంత్రి గారంటీ ఎంప్లాయ్మెంట్ స్కీము మరియు జగనన్న బడుగు వికాసం కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం సబ్సిడీ లోన్లు అందిస్తుందని అన్నారు. వాటిని సద్వినియోగపరుచుకుని ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు. త్వరలో కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు శాఖల పనితీరును వివరించారు. చావలి ఎంపిటిసి గాజుల నగేష్ చావలి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ పాటించడం లేదని అధికారులకు ఫిర్యాదు చేశారు. వైఎస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వేమూరులో రాజ్యాంగ ఆమోద దినోత్సవం ర్యాలీ

**వేమూరు, నవంబర్ 26, ప్రభాత వార్త :** భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ ర్యాలీని శనివారం వేమూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి నాగార్జున తనయుడు మేరుగ చందన్‌నాగ్, పార్టీ నాయకులు దాసరి ముత్తయ్య, గుమ్మడి దానియేలు, కెప్టెన్ శీనులవకుమార్ జ్యోతిబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# కూలీలకు పని దినాలు కల్పించాలి

**వేమూరు, నవంబర్ 26, ప్రభాత వార్త :** ఉపాధి హామీ కూలీలకు పూర్తి స్థాయిలో పని దినాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డ్వామా పిడి శంకర్ నాయక్ తెలియజేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా మండల గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక బృందం పర్యవేక్షణ చేసి నివేదిక అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పదని హెచ్చరించారు. ఉపాధి పనుల విషయంలో సిబ్బంది అవగాహన కలిగి ఉండాలన్నారు. కూలీలకు పని పెంచే విషయంలో శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కూలీల హాజరు విషయంలో సాంకేతికతను ఉపయోగించుకోవాలని సూచించారు. కొన్ని పనులకు సంబంధించి తనిఖీ బృందానికి రికార్డులు అందించలేదని, తనిఖీ బృందం పిడికి ఫిర్యాదు చేశారు. దీనిపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం పిడి విలేఖర్లతో మాట్లాడుతూ 2020=21 రూ.10కోట్లతో ఉపాధి హామీ పనులు నిర్వహించామన్నారు. దానిలో కూలీలకు రూ.6.88కోట్లు మెటీరియల్ కాంటినెంట్ క్రింద రూ.3.13కోట్లు ఖర్చు చేసినట్లు తెలియజేశారు. దీనిలో పంచాయితీరాజ్ శాఖ ద్వారా బిల్డింగ్స్ సిసి రోడ్స్, డ్రైనేజ్స్ మరియు నాడు నేడు కార్యక్రమం ద్వారా కొన్ని పనులు నిర్వహించామని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకం క్రింద 950పనులు చేపట్టాలని గుర్తించిందని, కానీ మన ప్రాంతంలో ఐదు నుండి పది పనులు మాత్రమే చేస్తున్నారని వివరించారు. ప్రతి కూలీకి వంద రోజుల పని కల్పించాలని రోజుకు రూ.250లు తగ్గకుండా పని కల్పించాలన్నారు. అందుకు అనుగుణంగా ఉపాధి హామీ సిబ్బందికి శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం జరిగిన సామాజిక తనిఖీ సంతృప్తికరంగా ఉందని పిడి శంకర్ నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి కె.ఎస్ఎస్ శోభన్‌బాబు, ఇన్‌చార్జి ఎంపీడీవో సునీత, ఏపీఓ లక్ష్మి, ఎన్ఆర్‌జిఎస్ సిబ్బంది ఉన్నారు.



# క్రీస్తు బోధనలు అనుసరణీయం

**వేమూరు, నవంబర్ 26, ప్రభాత వార్త :**
ప్రపంచ మానవాళికి ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం అని, ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో క్రీస్తును ప్రార్థించాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. వేమూరు మండలం బలిజేపల్లి గ్రామంలో రాజా రవీంద్రయూత్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన స్టార్ ఫెస్టివల్, సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆనందబాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా రాజా రవీంద్రయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ స్టార్‌ను ఆయన ఆవిష్కరించి వెలిగించారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాస్టర్ దేవిడ్‌రాజా అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనా కూడికలో మాజీ మంత్రి ఆనందబాబు మాట్లాడుతూ క్రిస్మస్ ఏసుక్రీస్తు జనానికి గుర్తుగా, ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు జరుపుకునే మతపరమైన, సాంస్కృతిక పండుగ అని అన్నారు. క్రీస్తు చూపిన నీ వల్లే మీ పొరుగువారిని ప్రేమించుము అన్న క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాలని రానున్న రోజుల్లో ఆ దేవాతి దేవుడు ప్రపజల జీవితాల్లో సంతోషాన్ని నింపాలని, ఆనందపు కాంతులు వెదజల్లాలని మాజీ మంత్రి ఆనందబాబు ఆకాంక్షించారు. అనంతరం వృద్దులకు ఆయన చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్, టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, మాజీ సర్పంచ్‌లు మిరియాల జాన్ రాజేంద్ర, అల్లంశెట్టి భాగ్యలక్ష్మి, టిడిపి నాయకులు దొప్పలపూడి సుధాకర్, అమ్మిశెట్టి కిషోర్, బెల్లంకొండ బుల్లోడు, పరిసా సాంబయ్య, మొవ్వా శరత్‌చంద్ర, కేసాని శివకృష్ణ, బండారు సూరిబాబు, రాజా రవీంద్రయూత్, సంఘ పెద్దలు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.



# యువతి ఆత్మహత్య

**తెనాలి, నవంబర్ 26, ప్రభాత వార్త :** యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానిక పాండురంపేట మల్లాదివారి వీధిలో శనివారం చోటు చేసుకుంది. త్రీటౌన్ ఎస్ఐ విజయ్‌కుమార్ వివరాల ప్రకారం పాండురంగపేటకు చెందిన విశాలి (35)కుటుంబాల కలహాల నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# కుల..మత..పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

**కొల్లిపర,నవంబరు 25 ప్రభాతవార్త:** కుల..మత..పార్టీలకు అతీతంగా అర్హత గలిగిన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అత్తోటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పేద ప్రజలు అందరూ ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ధ్యేయంగా పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అవినీతిరహిత పరిపాలన సాగిస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి,సర్పంచ్ నాగపుణ్యేశ్వరరావు,ఎంపిడిఓ శ్రీనివాసులు,తహశీల్దార్ నాంచారయ్య,మండల ఉపాధ్యక్షుడు బొల్లిముంత పోతురాజు,సొసైటీ అధ్యక్షుడు కొఠారు వరప్రసాద్,వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,ఎంపీటీసీ సభ్యులు మర్రెడ్డి మాధవి,కేశన శ్రీలత,తూమూటి భీమారాణి,తుంగల వీరరాఘవులు,దండా చిన్నా,యర్రు వీరయ్య,గొల్లపూడి శ్రీనివాసరావు,యర్రు సూర్యనారాయణ,కటికి గోపీచంద్,యర్రు కిట్టు వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# రెండో వన్డేపైనే టీమిండియా ఫోకస్

## నేడు హామిల్టన్‌లో భారత్ వర్సెస్ కివీస్

**హామిల్టన్:** న్యూజిలాండ్‌తో భారత్ తలపడే రెండో వన్డే మ్యాచ్‌కు వర్షం గండం పొంచి ఉంది. ఆక్లాండ్ వేదికలో తొలిమ్యాచ్‌లో ఏడు వికెట్ల తేడాతో ఓడిన భారత్ రెండో వన్డేపై కన్నేసింది. సిరీస్‌లో నిలవాలంటే గబ్బర్‌సేన ఈమ్యాచ్ గెలవాలి. అలాగే కివీస్‌జట్టుకూడా తొలిమ్యాచ్ విజయంతో మంచి జోరుమీదుంది. రెండోమ్యాచ్‌గెలిచి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసంచేసుకోవాలని చూస్తోంది. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం గండం పొంచి ఉంది. ఇపుడు రెండో వన్డే ఆదివారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభం కానున్నది. దీనితో హామిల్టన్‌లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. మైదానంలో హైటెక్‌డ్రైనేజి వ్యవస్థ ఉంది. ఉష్ణోగ్రతలు 16 డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతుండగా గంటకు 17 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. హామిల్టన్ సెడెన్‌పార్క్ పిచ్ బ్యాటింగ్‌కు సానుకూలంగా ఉంటుంది. ఈ గ్రౌండ్ బ్యాటర్లకు మంచిదే. ఇక్కడ సగటు స్కోరు 240గానే ఉంది. ఇటీవలే నెదర్లాండ్స్‌తోజరిగిన మ్యాచ్‌లో కివీస్ 333 పరుగుల భారీస్కోరు చేసింది. మైదానం బౌండరీలు చిన్నగా ఉండటం బ్యాటర్లకు కలిసొస్తుంది. 2020 నుంచి మూడు వన్డేలుజరిగాయి. వీటిలో రెండుసార్లు 330కిపైగా స్కోరుచేసారు. ఒకసారి టీమిండియా 347 పరుగులుచేసింది.

భారత్‌పరంగా తుదిజట్టులో శిఖర్‌ధావన్, శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్‌యాదవ్, దీపక్‌హుడా, రిషబ్‌పంత్, సంజూశాంసన్, వాషింగ్టన్‌సుందర్, శార్దూల్‌ఠాకూర్, దీపక్‌చాహర్, ఉమ్రాన్ మాలిక్, అర్షదీప్‌సింగ్, యుజ్వేంద్రచాహల్‌లు ఉంటారు. న్యూజిలాండ్ జట్టులో ఫిన్ అలెన్ డేవాన్ కాన్వే, కేన్ విలియమ్సన్; టామ్ లాథమ్, డారిల్‌మిచెల్, గ్లెన్‌ఫిలిప్స్, జేమ్స్‌నీషమ్, మిచెల్ వాంట్నర్, టిమ్‌సౌథీ, మ్యాట్‌హెన్రీ, లాకీ ఫెర్గుసన్‌లు ఉన్నారు.



# భార్య గెలుపుకోసం రంగంలోకి జడేజా

**అహ్మదాబాద్:** గాయంతో భారత జట్టుకు దూరం అయినా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా తన భార్య గెలుపు బాధ్యతలు భుజానకెత్తుకున్నాడు. గుజరాత్ అసెంబ్లీకి జడేజా భార్య రివాబా జడేజా బిజెపి అభ్యర్థిగా జామ్‌నగర్ నార్త్ నియోజకవర్గంనుంచి పోటీలో ఉంది. ఆమెకు మద్దతుగా ఇపుడు జడేజా నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారంచేస్తున్నాడు. జామ్‌నగర్ నార్త్‌నియోజకవర్గంలో జడేజా శనివారం తన సతీమణితోకలిసి ప్రచారంలో పాల్గొన్నాడు. ఆరుర్యాలీల్లో బిజెపిని గెలిపించాలని ఓటర్లను కోరాడు. అయితే జడేజా సోదరి నైనా కాంగ్రెస్ తరపున పోటీచేస్తోంది.



వదినామరదళ్లపోటీ జామ్‌నగర్ నార్త్‌నియోజకవర్గంలో మరింత ఎన్నికల వేడిని పెంచింది. ఎన్నికల ప్రచారంలో చిన్నపిల్లలను వాడుతోందని వదిన రివాబాజడేజాపై నైనా విమర్శలు చేస్తోంది. కాంగ్రెస్‌తరపున నైనా పార్టీ టికెట్ ఆశించినా కాంగ్రెస్ హైకమాండ్‌మాత్రం బిపిందర్‌సింహ్ జడేజావైపే మొగ్గుచూపించారు. ఆయన గెలుపుకోసం నైనా తీవ్రంగా కృషిచేస్తోంది. రివాబా జడేజా రాజకీయ మూలాలున్న మహిళే. కాంగ్రెస్‌కు చెందిన హరిసింగ్ సోలంకి మేనకోడలు. 2016లో రవీంద్రజడేజాను పెళ్లాడింది. 2019 లోక్‌సభ ఎన్నికలకుముందు బిజెపిలోచేరింది. ఆమె ఆస్తుల విలువ రూ.97 కోట్లుగా వెల్లడించింది. ఇపుడు ఈమె గెలుపు జడేజాకు సైతం ప్రతిష్టాత్మకంగామారడంతో ఎన్నికల ప్రచారంలోముమ్మరంగా పాల్గొంటున్నాడు.




# ఆరెంజ్ ఆర్మీ కెప్టెన్సీ రేసులో ముగ్గురు!

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌కు కొత్త కెప్టెన్ ఎవరవుతారన్నది ఇప్పటినుంచే అంచనాలు జోరందుకున్నాయి. వచ్చేనెల 23వ తేదీ మినీవేలం జరగనున్న తరుణంలో ముందుగానే కెప్టెన్సీపై ఆలోచనలు అవివేకమే అయినా సోషల్‌మీడియాలో కెప్టెన్సీపై జోరుగా కథనాలు వెల్లడవుతున్నాయి. దక్షిణాఫ్రికా ప్లేయర్ ఎయిడెడ్‌మార్‌క్రమ్, భువనేశ్వర్‌కుమార్, రాహుల్ త్రిపాఠిల పేర్లు ఎక్కువ వినిపిస్తున్నాయి. వీరిలో మార్క్‌రమ్‌పేరుపైనే ఎక్కువ ప్రచారం జరుగుతోంది.

గడచిన కొంతకాలంగా నిలకడగా ఆడుతున్న మార్‌క్రమ్‌అయితే జట్టుకు విజయాలు తీసుకురాగలడన్న అంచనాలతో ఆరెంజ్ ఆర్మీ మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ఇంగ్లండ్‌ప్లేయర్ బెన్‌స్టోక్స్‌పేరుకూడా విస్తృతంగా వినవస్తోంది. ఆతడిని వేలంలో కొనుగోలుచేస్తే సన్‌రైజర్స్ కెప్టెన్సీ ఆతడికే మేనేజ్‌మెంట్ అప్పగిస్తుందని సమాచారం.

# ఫుట్‌బాల్ నయాహీరో రిచర్లిసన్!

**దోహా:** బ్రెజిల్ ఫార్వార్డ్‌ప్లేయర్ రిచర్లిసన్‌పేరు ఇపుడు ప్రపంచం మొత్తంమారుమోగుతోంది. ఇక్క ఖతర్నాక్ బైసికల్ కిక్‌తో ఆయువ ప్లేయర్ అందరి కళ్లలోపడ్డాడు. ఫుట్‌బాల్‌లో ఎబిసిడికూడా తెలియనివాళ్లుకూడా ఆతడిగురించే మాట్లాడుతున్నాడు. స్టార్‌ప్లేయర్ నెయ్‌మార్ గాయంతో జట్టుకు దూరం కావడంతో బ్రెజిల్ జట్టులోకి వచ్చిన రిచర్లిసన్ తొమ్మిదినిమిషాల వ్యవధిలోనే రెండు గోల్స్‌కొట్టి ఫుట్‌బాల్ నయాహీరోగా అవతరించాడు. ఈ రెండు గోల్స్‌లో ఆతడు కొట్టిన బౌసికల్ కిక్ అభిమానులను ఆకర్షిస్తోంది. ఈ ఒక్కగోల్‌తో రిచర్లిసన్ ఫుట్‌బాల్ దిగ్గజాలు క్రిస్టియానో రొనాల్డో లియోనల్‌మెస్సీ, నెయ్‌మార్ సరసన చేరిపోయాడు. రిచర్లిసన్ కుటుంబం గురించి ఆరాతీస్తున్నారు. బ్రెజిల్‌లోని నోవా వెనిసియా స్లమ్‌లో పుట్టిన ఆతడికి అన్నీ కష్టాలే. తండ్రి దినసరికూలీ, తల్లి చిన్న పనులుచేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉంటోంది. స్నేహితుల్లో ఎక్కువమంది స్మగ్లర్లు. రిచర్లిసన్‌మాత్రం తల్లికి సాయం చేసేందుకు ఐస్‌క్రీమ్‌లు చాక్లెట్లు అమ్మి, కార్లుకూడా కడిగేవాడు. తండ్రి ప్రోత్సాహంతో రిచర్లిసన్ ఫుట్‌బాల్‌వైపు వచ్చాడు. ఆతడి ఆటతీరుచూసిన ఓ వ్యాపారవేత్త మెనిరో క్లబ్‌లోచేర్పించాడు. ఆతడిని 60 మిలియన్‌పౌండ్లువెచ్చింది టొటోన్‌హామ్ దక్కించుకుంది. బ్రెజిల్ తరపున ఇప్పటివరకూ 39 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 19 గోల్స్ కొట్టాడు.





# ట్యునీషియాపై ఆస్ట్రేలియా గెలుపు

**దోహా:** ఫిఫా ఫుట్‌బాల్‌ప్రపంచకప్‌లో సంచలనప్రదర్శనలు రికార్డవుతున్నాయి. అర్జంటీనాపై సౌదీ అరేబియా గెలుపు, జర్మనీపై జపాన్‌జట్లు గెలిచి సంచలనం సృష్టించాయి. ఆస్ట్రేలియా ఫుట్‌బాల్‌జట్టుకూడా శనివారం తనకంటే బలమైన జట్టు ట్యునీషియాపై విజయం సాధించింది. గ్రూప్డఇలోభాగంగాజరిగిన ఈమ్యాచ్‌లో ఆస్ట్రేలియా 1:0గోల్ తేడాతో ట్యునీషియాపై నెగ్గింది. గ్రూప్‌డిలో జరిగిన తొలిపోరులో ఆస్ట్రేలియా ఫ్రాన్స్ చేతిలో ఓడింది. అయితే తాజా గెలుపుతోగ్రూప్‌డిలో ఆస్ట్రేలియా మూడు పాయింట్లతో రెండోస్థానానికి పెరిగింది. ఆట ఆరంభంలో ఆస్ట్రేలియా ప్లేయర్లు దూకుడు ప్రదర్శించారు. ఫ్రాన్స్‌పై ఆరంభంలోనే గోల్‌చేసినట్లే ఇక్కడ కూడా గోల్‌సాధించారు. 23వ నిమిషంలో లెఫ్ట్‌ఫ్లాంక్‌నుంచి గూడ్‌విన్ ఇచ్చినపాస్‌ను హెడర్‌తో గోల్‌పోస్టులోకి పంపిన మిచెల్‌డ్యూక్ ఆసీస్‌కు ఆధిక్యం తెచ్చాడు. తర్వాత ఇరుజట్లుకూడా గోల్‌కోసం పలుమార్లు ప్రయత్నించాయి. దాంతో తొలి అర్ధభాగం 1:0తో ముగిసింది. రెండో అర్ధభాగంలో ట్యునీషియా దూకుడు చూపించింది. పదేపదే ఆస్ట్రేలియా డీబాక్స్‌లోకి చొచ్చుకువచ్చి గోల్‌కోసం ప్రయత్నించింది. ఆసీస్ దుర్భేధ్యమైన డిఫెన్స్ ట్యునీషియా గోల్‌చేసే ఛాన్స్‌లన్నీ అడ్డుకుంది. చివరిపదినిమిషాల్లో అయితే ట్యునీషియా అటాకింగ్ ఆటతో కొనసాగింది. అదేసమయంలో ఆసీస్ పూర్తి డిఫెన్స్‌కేమొగ్గుచూపించింది. ట్యునీషియాకు కొన్నిసార్లు గోల్‌చేసే ఛాన్స్ వచ్చినా ఆసీస్ గోల్‌కీపర్ వాటిని అడ్డుకున్నాడు. రాత్రి మరో మూడు మ్యాచ్‌లున్నాయి. గ్రూప్‌సిలో పోలండ్‌తో సౌదీ అరేబియా, గ్రూప్‌డి మ్యాచ్‌లో డెన్మార్క్‌తో ఫ్రాన్స్, అర్ధరాత్రి మ్యాచ్‌లో అర్జంటీనాతో మెక్సికోజట్లు తలపడనున్నాయి.

# వాణిజ్యం

# పేటిఎం దరఖాస్తు తిరస్కరించిన ఆర్‌బిఐ

**ముంబై, నవంబరు 26:** చెల్లింపు అగ్రిగేటర్‌గా పనిచేయడానికి లైసెన్స్ కోసం పేటిఎం పేమెంట్స్ సర్వీసెస్ (పిపిఎస్ఎల్)దరఖాస్తును రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తిరస్కరించింది. పిపిఎస్ఎల్ తన పిఎ దరఖాస్తును 120 రోజులలోపు తిరిగి సమర్పించవలసి ఉంటుందని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. ఇన్వెస్ట్‌మెంట్ కోసం అవసరమైన ఆమోదం పొందడం అవసరం ఆర్‌బిఐ తన లేఖలో చేయలేదని కంపెనీ పేర్కొంది. దీనిపై పేటిఎం స్పందించింది. అవసరమైన అనుమతులను సకాలంలో స్వీకరించి, దరఖాస్తును మళ్లీ సమర్పించగలమని మేము ఆశిస్తున్నామని కంపెనీ తెలిపింది. పేటిఎం పేమెంట్స్ బ్యాంకు వెబ్‌సైట్ ప్రకారం, కంపెనీకి 100 మిలియన్ కెవైసి కస్టమర్లు ఉన్నారు. ఇది ప్రతి నెలా 0.4మిలియన్ల వినియోగదారులను యాడ్ చేసుకుంటుంది. మేము 8 మిలియన్‌లకు పైగా ఫాస్ట్‌ట్యాగ్ యూనిట్‌లను జారీచేసిన అతిపెద్ద ఫాస్ట్‌ట్యాగ్ జారీదారుగా కూడా ఉన్నామని వెబ్‌సైట్ పేర్కొంది. చెల్లింపు అగ్రిగేటర్ కస్టమర్ల నుంచి చెల్లింపు సాధనాలకు ఆమోదించడం ద్వారా వ్యాపారులు, ఇ-కామర్స్ సైట్‌లకు చెల్లింపు సేవలను అందిస్తుంది. ఇందులో భాగంగా కస్టమర్ల నుంచి వచ్చిన నిధులను పూల్ చేసి, నిర్ణీత సమయం తర్వాత వ్యాపారులకు బదలీ చేస్తారు. నగదు, చెక్కుల లావాదేవీలు, ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ టచ్ పాయింట్‌ల వంటి ఏకీకృత చెల్లింపు ఎంపికలను సులభతరం చేయడంతో పాటు, వ్యాపారులకు నేరుగా బ్యాంకుతో ఖాతాలను సెటప్ చేయాల్సిన అవసరం లేకుండా బ్యాంకు బదలీలను అనుమతించడం వంటి సేవలలో ఉన్నాయి.




# సెకనుకు వెయ్యి డాలర్లు ఈ కంపెనీల రాబడులు!

**వాషింగ్టన్, నవంబరు 26:** ప్రపంచ పెద్దన్నగా కొనసాగుతున్న అమెరికాలో కంపెనీల ఆదాయం కూడా అదే స్థాయిలో ఉంది. ధనికుల సంపాదన, సామాన్యుల ఆదాయాల మధ్య వ్యత్యాసం చూస్తే ఔరా అనిపిస్తుంది. పెద్ద కంపెనీలు సెకనుకు ఎంతో సంపాదిస్తాయో తెలిస్తే నోరెళ్ల పెడతాం. అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ ఆర్థిక సాంకేతిక సంస్థ టిపాల్టీ అమెరికా కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఆపిల్, గూగుల్ ప్రతి సెకనుకు దాదాపు వెయ్యి డాలర్లు సంపాదిస్తున్నాయి. అంటే రోజుకు సుమారు 100 మిలియన్ డాలర్లకుపైగా సంపాదిస్తున్నాయి. ఇదే సమయంలో సగటు అమెరికన్ కార్మికుడు తన జీవితకాలంలో 1.7 మిలియన్ డాలర్లు సంపాదిస్తున్నట్లు అధ్యయనం వెల్లడించింది. ఐఫోన్ మేకర్ ఆపిల్ ప్రతి సెకనుకు సుమారు 1,820 డాలర్లను ఆర్జిస్తోంది. భారత్ కరెన్సీ ప్రకారం దాదాపు రూ.1.58 లక్షలు. ఈ లెక్కన కంపెనీ రోజుకు 15.7 మిలియన్ డాలర్లు అంటే రూ.1,282 కోట్ల లాభాన్ని సాదిస్తూ మొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా మైక్రోసాఫ్ట్ రెండో స్థానంలో ఉంది. ఈ కంపెనీ సెకనుకు 1,404 డాలర్లు అంటే రూ.1.14 లక్షల రూపాయలు సంపాదింస్తుంది. ఇక మూడవ స్థానంలో భారతీయుడు సుందర్ పిచాయ్ నేతృత్వంలో నడుస్తున్న గూగుల్ 1చ277 డాలర్లను సంపాదిస్తోంది. దీని తర్వాత స్థానంలో ఉన్న ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా సెకనుకు 924 డాలర్లను సాధిస్తోంది. ఈ జాబితాలో టాప్-10 స్థానాల్లో ఒక్క భారతీయ కంపెనీ కూడా లేదు. అయితే ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ సెకనుకు 213. 60 డాలర్లను ఆర్జిస్తూ 40వ స్థానంలో నిలిచింది. 72వ స్థానంలో టాటాలకు చెందిన టిసిఎస్, 93వ స్థానంలో దేశీయ ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నిలవడం విశేషం.




# ట్విట్టర్ యాప్ తొలగిస్తే ఆలోచిస్తా: ఎలాన్‌మస్క్

**వాషింగ్టన్, నవంబరు 26:** ఈ మధ్యకాలంలో ఎలాన్ మస్క్ ఏదో ఒక విధంగా రోజూ వార్తల్లో నిలుస్తున్నారు. నా రూటే సెపరేటు అన్నట్లు ఆయన వ్యవహరిస్తున్నారు. ఒకరిని అనుకరించకుండా, తనదైన బాటలో ఆయన అడుగులు వేస్తుంటారు. అందుకే ప్రపంచ మేధావుల్లో ఒకడిగా ఆయనకు గుర్తింపు కూడా ఉంది. ఇటీవలే రూ.3.6 లక్షల కోట్లకు ట్విట్టర్‌ను కొనుగోలుచేసిన మస్క్ దాన్ని రైట్ ట్రాక్‌లో పెట్టే పనిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ట్విట్టర్‌లపై ఓ యూజర్ ఆసక్తికరమైన ప్రశ్న సంధించగా, మస్క్ అదే విధంగా బదులిచ్చారు. గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ స్టోర్ నుంచి ట్విట్టర్ యాప్‌ను తొలగిస్తే ఏం చేస్తారు అని ఒక కస్టమర్ నుంచి మస్క్‌కు ప్రశ్న ఎదురైంది. కొత్త ఫోన్‌ను మార్కెట్ పరిచయం చేస్తారా అని అడిగారు. అలా జరగదని నేను కచ్చితంగా అనుకుంటున్నాను. కానీ మరో ఇతరచాయిస్ లేనప్పుడు నేను ప్రత్యామ్నాయ ఫోన్‌ను తీసుకొస్తాను అని మస్క్ సమాధానమిచ్చారు. దీనికి నథింగ్ కంపెనీ వ్యవస్థాపకుడు కార్ల్ పీ స్పందించారు. మస్క్ తదుపరి ఏంచేస్తారో చూడాలన్న ఆసక్తితో ఉన్నట్లు పేర్కొన్నారు. గూగుల్, ఆపిల్ తమ యాప్ స్టోర్లలో లాంచ్ చేసే యాప్ డెవలపర్లనుంచి లోగడ 30శాతం కమీషన్ తీసుకునేవి, తర్వాత 15శాతానికి తగ్గించాయి. దీన్ని ఎలాన్‌మస్క్ గతంలో విమర్శించారు.

# స్థిరంగా బులియన్ మార్కెట్

**ముంబై, నవంబరు 26:** బులియన్ మార్కెట్లో శనివారం స్థిరత్వం కనిపించింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్లు, 24 క్యారెట్ల బంగారం ధరలో పెద్దగా మార్పులేవీ చోటు చేసుకోలేదు. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.48,850గా నమోదవగా, 24 క్యారెట్ల ధర రూ.53,290గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640, ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.48,400, 24 క్యారెట్ల ధర రూ.52,800గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.48,300, 24 క్యారెట్ల ధర రూ.52,700, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640గా నమోదైంది. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640ల మేర పలుకుతోంది. పుణెలో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640, వడోదరలో 22 క్యారెట్ల ధర రూ.48,300, 24 క్యారెట్ల ధర రూ.52,700, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,300, 24 క్యారెట్ల ధర రూ.52,700లుగా నమోదయ్యాయి. జైపూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,400, 24 క్యారెట్ల ధర రూ.52,800, విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640 మేర నమోదైంది. పాట్నాలో 22 క్యారెట్ల ధర రూ.48,280, 24 క్యారెట్ల ధర రూ.52,670, నాగ్‌పూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర 52,640 రూపాయలుగా, విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర 48,250 రూపాయలు, 24 క్యారెట్ల ధర 52,640రూపాయలుగా నమోదైంది. అమరావతిలో 22 క్యారెట్ల ధర 48,250 రూపాయల, 24 క్యారెట్ల ధర 52,640 రూపాయల మేర నమోదయ్యాయి.



# 'హెచ్‌డిఎఫ్‌సి'ల విలీనంలో పెరుగుతున్న జాప్యం




**ముంబై, నవంబరు 26:** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి దేశ కార్పొరేట్ చరిత్రలో విలీనం కానున్న విషయం విదితమే. అయితే ఈ విలీనానికి మరో 8 నుంచి 10 నెలల సమయం పట్టే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి హెచ్‌డిఎఫ్‌సి చైర్మన్ దీపక్ పరేఖ్ విలీనంపై ఓ ప్రకటన చేశారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన ఫ్లాగ్‌షిప్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌తో విలీనాన్ని వచ్చే యేడాది సెప్టెంబర్ నాటికి పూర్తి చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. నివేదికల ప్రకారం షేర్‌హోల్డర్ల ఆమోదం కోసం హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేశాయి. ఈ సమావేశంలో విలీనంపై చర్చించారు. 2022 ఏప్రిల్ 4న విలీనం ప్రకటన రాగా ఈ రెండు కంపెఈనల విలీనానికి 12 నుంచి 18 నెల సమయం పట్టొచ్చని తెలిపాయి. గత పద్ధతులు, గత ట్రెండ్‌లను పరిగణనలోకి తీసుకుంటే విలీన తేదీ ప్రకటించడానికి సుమారు 8 నుంచి 10 నెలల సమయం పడుతుందని మేము నమ్ముతున్నామని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ శశిధరన్‌జగదీశన్ చెప్పారు. హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ మెరుగైన మూలధన సమృద్ధి నిష్పత్తి ద్వారా ఈ విలీనం కొత్త సంస్థ మూలధన సమృద్ధి నిష్పత్తిని 0.20నుంచి 0.30 శాతం పెంచడంలో సహాయపడుతుందని ఆయన అన్నారు. హెచ్‌డిఎఫ్‌సికి చెందిన 1.61లక్షలమంది ఉద్యోగుల జాబితాలో 3,500మందికిపైగా ఉద్యోగులు చేరుతారని, కొద్దిమంది మినహా దాదాపు హెచ్‌డిఎఫ్‌సి లోని 508 శాఖలు కూడా విలీనం కానున్నాయని తెలిపారు.

# డిసెంబర్‌లో బ్యాంకు సెలవులు

**న్యూఢిల్లీ, నవంబరు 26:** ప్రతి నెలా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకుల సెలవులను ప్రకటిస్తుంటుంది. బ్యాంకు లావాదేవీలు జరిపే వినియోగదారులు ముందస్తుగా సెలవులను గమనించి ప్లాన్ చేసుకోవాల్సి ఉంటుంది. బ్యాంకు సెలవులను గమనించి ముందస్తు ప్లాన్ చేసుకోవడం ద్వారా మీ సమయం వృధా కాకుండా ఉంటుంది. వచ్చే నెల డిసెంబర్‌లో 13 రోజుల పాటు బ్యాంకులు మూసి ఉండనున్నాయి. బ్యాంకులు మూసి ఉన్నా ఆన్‌లైన్ సర్వీసు కొనసాగుతోంది. ఇంటర్నెట్ బ్యాంకింగ్, యుపిఐద్వారా చేసే పని సులభంగా చేయవచ్చు. 4 ఆదివారాలు కాకుండా, డిసెంబర్‌లో వచ్చే సెలవుల్లో రెండవ, నాలుగవ శనివారాలు కూడా ఉన్నాయి. రిజర్వ్ బ్యాంకు ప్రతి నెలా బ్యాంకుల సెలవులు జాబితాను విడుదల చేస్తుంటుంది. డిసెంబరు 3 శనివారం సెయింట్ జేవియర్స్ ఫీస్ట్, గోవాలో బ్యాంకు మూసివేత. డిసెంబర్ 4 ఆదివారం. డిసెంబరు 10 రెండో శనివారం దేశ వ్యాప్తంగా బ్యాంకులు మూసి ఉంటాయి. డిసెంబరు 12 సోమవారం పా-టాగన్ నెంగ్మింజ సంగం, మేఘాలయలో సెలవు. డిసెంబరు 18 ఆదివారం. డిసెంబర్ 19 సోమవారం గోవా విమోచన దినం, గోవాలో బ్యాంకులు బంద్. డిసెంబరు 24 నాలుగవ శనివారం దేశవ్యాప్తంగా బ్యాంకులు మూసి ఉంటాయి. డిసెంబర్ 25 ఆదివారం. డిసెంబరు 26 సోమవారం క్రిస్మస్, లాసంగ్, నమ్సంగ్ -మిజోరం, సిక్కిం, మేఘాలయలో సెలవు. డిసెంబరు 29 గురువారం గురు గోవింద్ సింగ్ జి పుట్టిన రోజు ఛండిగఢ్‌లో బ్యాంకు మూసివేత. డిసెంబరు 30 శుక్రవారం యు కియాంగ్ నంగ్వా మేఘాలయలో సెలవు. డిసెంబరు 31 శనివారం నూతన సంవత్సర వేడుకలు మిజోరంలో సెలవు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14